ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam


7-10-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 250 పేజీలు: 12 వెల: 6.50


గాజా మసీదుపై భారీగా ఇజ్రాయెల్ దాడులు 5లో

భోపాల్‌లో రూ.1800 కోట్ల డ్రగ్స్ పట్టివేత

# పకడ్బందీగా 'ఉచిత' ఇసుక అమలు

- ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉంటాం
- చెత్తనుంచి విద్యుదుత్పత్తి చేసే యూనిట్లు ఏర్పాటు
- ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం విషయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉంటామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఉచిత ఇసుకపై పాలసీని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇదే సందర్భంలో ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు.ప్రధాని స్వచ్ఛతే శుభ్రత కార్యక్రమాన్ని అత్యంత సమర్ధవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ మున్సిపాల్టీలోకూడా చెత్త కనపడటానికి వీల్లేదని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యం విషయంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పరిపాలనా వ్యవస్థలో అన్నిలోటుపాటులను సరిచేసుకుంటూ ప్రజాప్రయోజన దిశలో ముందుకు సాగాలన్నారు. ఆ దిశలో ఆయన ఆయా శాఖల అధికారులు కీలకాదేశాలు జారీ చేసారు.ఈ విషయాన్ని ప్రభుత్వం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. పురపాలనంశంపై సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశిస్తూ పట్టణాలతో పాటు గ్రామాలు పరిశుభ్రంగా ఉండే చర్యలు తీసుకోవాలన్నారు. అంటువ్యాధుల ప్రబలకుండా శ్రద్ధ కనబరచాలన్నారు. క్రమం తప్పకుండా నీటి పరీక్షలు నిర్వహించడంతో పాటు దోమల బెడద నివారించడానికి డ్రోన్ సహకారం తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛభారత్ నిర్వహణలో ఒకప్పుడు మనం ముందున్నామని గత ఐదేళ్లలో ఈ పథకం కింద రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులు ఏమయ్యాయో కూడా తెలీని పరిస్థితి నెలకొందన్నారు.

ఢిల్లీకివెళితే కేంద్రంచేసే ప్రధాన ఫిర్యాదు ఏంటంటే స్వచ్ఛ భారత్‌కు తాము ఇచ్చిన డబ్బులకు ఇప్పటి వరకు యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇవ్వలేదు అంటున్నారని, జిల్లా కలెక్టర్లు వెంటనే ఈ యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇచ్చేలా తమ తమ జిల్లాలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చని తాను ఏనాడో చెప్పానని, ఇప్పుడు ఎన్నో ప్రైవేటు సంస్థలు చెత్తను విద్యుత్తుగా మార్చి మనకు డబ్బులు చెల్లించడానికి ముందుకొస్తున్నాయని దాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అన్ని మున్సిపాల్టీల్లో చెత్త సేకరించి, దాని నుంచి విద్యుత్తు తయారీ దిశగా అడుగులు వేయాలన్నారు. దీనికోసం గతంలో తాము ప్రవేశపెట్టిన పద్ధతులను పునరుద్ధరించాలని సూచించారు.

రహదారుల నిర్వహణ పిపిపి విధానంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీనివల్ల ఆ రహదారిని వారు సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా రోడ్డుమీద గుంతలు పడినా ఎప్పటికప్పుడు ఆ గుంతలను పూడ్చి మరమ్మతులు చేస్తారన్నారు. పబ్లిక్,ప్రైవేట్ భాగస్వామ్యం ఆకాశమే హద్దుగా ఉండాలన్నారు. అమరావతిలో ప్రత్యేకించి ఒక పిపిపి విభాగం ఏర్పాటు చేస్తున్నామని, జిల్లాల్లో పిపిపి మోడల్‌లో ఏదైనా పని చేయాలంటే ఈ విభాగాన్ని సంప్రదించి వారి నుంచి సలహాలు సూచనలు కూడా పొందవచ్చని తెలిపారు. పేదలకు రూ.25 లక్షలు ఆరోగ్య బీమా కల్పిస్తామని ఎన్నికల్లో మాటిచ్చామనిఆదిశగా ఈ ఆరోగ్య >>2



డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు తమ సమస్యలు వివరిస్తున్న పిఆర్‌డబ్ల్యుఎస్ ల్యాబ్ ఉద్యోగులు

## ఉద్యోగాలు కల్పిస్తాం ఎవరినీ తొలగించం

కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ ప్రతినిధులతో భేటీలో డి.సిఎం పవన్

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ గ్రామీణా భివృద్ధి ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖల మంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేసారు. ఏ ఒక్కరి ఉద్యోగాన్ని తాము తీసేది >>2

# విద్యను వ్యాపారం చేయొద్దు

ప్రైవేటీకరణ నుంచి విద్యారంగాన్ని కాపాడాలి

ఉపాధ్యాయ సంఘాలే కీలక పాత్ర పోషించాలి

ఎపిటిఎఫ్ రాష్ట్ర మహాసభలలో ప్రొఫెసర్ జగ్‌మోహన్ సింగ్



ఎపిటిఎఫ్ రాష్ట్ర మహాసభల్లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జగ్‌మోహన్ సింగ్

**నెల్లిమర్ల,అక్టోబరు 6 ప్రభాతవార్త :** విద్యారంగ పటిష్టత కోసం ఉపాధ్యాయ సంఘాలు కీలక పాత్ర పోషించాలని అఖిల భారత విద్యా హక్కు వేదిక (ఎఐఎఫ్ఆర్‌టిఇ) జాతీయ చైర్మన్ ప్రొఫెసర్ జగమోహన్ సింగ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రం విజయనగరం పూల్‌బాగ్‌లోని జె కన్వెన్షన్ హాలు ఆవరణలో ఎపిటిఎఫ్ 80 వసంతాల వేడుకలు, 20వ విద్యావైజ్ఞానిక రాష్ట్ర మహాసభలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు జగ్‌మోహన్‌సింగ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అంతకు ముందు జాతీయ పతాకాన్ని విజయనగరం నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఎఐఎఫ్ఇఎ పతాకాన్ని ఆ సంఘం అధ్యక్షుడు సుధీర్‌కుమార్,ఎపిటిఎఫ్ పతాకాన్ని ఉపాధ్యాయ ప్రగతి ప్రధాన సంపాదకుడు జి.సత్యనారాయణ లాంఛనంగా ఆవిష్కరించారు.

ఈ సభలో ప్రొఫెసర్ జగ్‌మోహన్‌సింగ్ మాట్లాడుతూ దేశంలో విద్యా రంగం నానాటికి ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ వైపు మళ్లుతున్నదని, ఈ విపత్కర పరిస్థితులను తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని అన్నారు. ప్రధానంగా పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించేలా విద్యారంగాన్ని పటిష్ట పరిచేందుకు ఉపాధ్యాయ సంఘాలు ప్రతిన బూనాలని ఆయన సూచించారు. స్వర్గీయ భగత్‌సింగ్ విద్యారంగం కోసం ఎంతో కృషిచేశారని అన్నారు. విద్యారంగంలో లింగ సమానత్వం ఉండాలని అన్నారు. 80 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్న ఎపిటిఎఫ్‌ను అభినందిస్తున్నానన్నారు.

కార్యక్రమంలో విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితివిజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి, పేదలకు విద్యావకాశాలు కల్పించేందుకు తమ తాత పివిజి రాజు మాన్సాస్ సంస్థను నెలకొల్పి ఎన్నో విద్యాసంస్థలను ఏర్పాటు చేశారని అన్నారు. కుటుంబ వ్యవస్థ నానాటికి మారిపోతున్నదని, పిల్లల భవిష్య >>2



ఆదివారం సికింద్రాబాద్-గోవా రైలును ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రైల్వే జీఎం జైన్

## ప్రయాణికులకు మౌలిక సదుపాయాలే లక్ష్యం

సికింద్రాబాద్-గోవా బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవ సభలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 6 ప్రభాతవార్త:** రైలు ప్రయాణికుల మౌలిక సదుపాయాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఆదివారం సికింద్రాబాద్-వాస్కోడిగామాల మధ్య కొత్తగా వేసిన బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ హాజరయ్యారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, సికింద్రాబాద్ డిఆర్ఎం భరత్‌కుమార్ జైన్ సంబంధితవిభాగం ప్రధానాధికారులు పాల్గొన్నారు. కార్యక్ర >>2

## ఇసుక కుంభకోణం

ముగిసిన వెంకట్‌రెడ్డి కస్టడీ

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక కుంభకోణం కేసులో అరెస్టైన గనుల శాఖ పూర్వ డైరెక్టర్ విజి వెంకటరెడ్డిని మూడు రోజుల కస్టడీ ముగిసింది. ఆ వెంటనే ఆయనను ఎసిబి జ్యూడిషియల్ కస్టడీకి అప్పగించింది. మూడు రోజుల పాటు విచారించినప్పటికి ఆయన పూర్తిగా సహకరించలేదని ఎసిబి అధికారులు తెలిపారు. కస్టడీలో వెంకటరెడ్డిని దాదాపు 60ప్రశ్నలు సంధించారు. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా సంస్థలకు వేలకోట్ల రూపాయల మేర అనుచిత లబ్ది కలిగించడం వెనుకున్న అంతిమ లబ్దిదారు వివరాలు రాబట్టేందుకు అనేక అంశాలపై ఎసిబి అధికారులు ప్రశ్నలు అడిగారు. ఈ కుంభకోణంలో రూ.2600 >>2

## నక్సల్ సమస్యపై నేడు అమిత్‌షా భేటీ

హాజరుకానున్న తెలుగు సిఎంలు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం నాడు ఢిల్లీలో సమావేశం కానున్నారు. ఈ భేటీకి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడుతో పాటు ఏపి హోంమంత్రి అనిత, ఇరు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు శాంతి కుమారి, నీరబ్ కుమార్, డిజిపిలు ద్వారకా తిరుమల రావు, జితేందర్‌లతో పాటు నిఘా విభాగాల ఉన్నతాధికారులు కూడా హాజరు కానున్నారు. దీంతో పాటు ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఒడిషా, బెంగాల్,మధ్యప్రదేశ్, బీహార్, ఝార్కండ్ రాష్ట్రాలకుచెందిన మంత్రులు, ఉన్నతాధికారులు కూడా పాల్గొననున్నారని సమాచారం.



2026 నాటికి దేశంలో మావోయిస్టుల సమస్య వుండకుండా చూసేందుకు కేంద్రం చేబడుతున్న చర్యల గురించి ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మావోయిస్టు ప్రభా >>2



తిరుమలలో భారీగా కొత్త సంస్కరణలు

తగ్గనున్న విఐపిల సంస్కృతి

టిటిడిలో రివర్స్ టెండరింగ్ రద్దు

## పుణ్యక్షేత్రానికి పూర్వ వైభవం

**పి.పద్మనాభమ్/తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ఐదేళ్ల ప్రభుత్వ పాలన నుండి ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం పెద్దలు ప్రక్షాళన మొదలు పెట్టారు. ఇప్పటికే టిటిడిలో కీలకమైన సమర్థులైన ఉన్నతాధికారులను నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం రాత్రి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి శనివారం ఉదయం తిరుమలలో టిటిడి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇదివరకటిలాగా కాకుండా ఇప్పుడు తిరుమలలో పవిత్రతను కాపాడాలని, భక్తుల అభిప్రాయాలు సేకరించి తదనుగుణంగా సౌకర్యాలు కల్పన, పాలనఉండాలని నిర్ధేశించారు. లడ్డూప్రసాదంతో బాటు అన్నప్రసాదం నాణ్యత మెరుగు పరచడమేగాక ఈ ప్రసాదాల తయారీకి 75లక్షల రూపాయలు వ్యయంతో అధునాతన పరిశోధనశాల (ల్యాబటరేటరీ)ఏర్పాటు దిశగా అడుగులుపడుతున్నాయి. ఈ ల్యాబ్ రావడం వల్ల లడ్డూల తయారీకి వినియోగించే నెయ్యి గాక ఇతరత్రా ఆహార పదార్థాలు, అన్నప్రసాదాలు నాణ్యత పరీక్షించే అవకాశం కలుగుతుంది.

తిరుమలక్షేత్రం పవిత్రతకు పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా సిఎం చంద్రబాబు ఆదేశాలివ్వడం ఇప్పుడు అధికారుల్లో సంచలనంగా మారింది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి వీటిని దాతల >>2






# భూమివైపు దూసుకొస్తున్న సౌర తుఫాను

## ఉపగ్రహాలు, కమ్యూనికేషన్ల వ్యవస్థకు తీవ్ర అంతరాయం, భారత్‌పై ప్రభావం తక్కువే

**న్యూయార్క్, అక్టోబరు 6:** భారీ సౌరతుఫాను త్వరలోనే భూమిని తాకుతున్నదని నాసా హెచ్చరించింది. ఈ తుఫాను కమ్యూనికేషన్ వ్యవస్థపై తీవ్రప్రభావంచూపుతుందని నాసా తెలిపింది. సూర్యుడి ఉపరితలంపై పేలుళ్లు సంభవిస్తుంటాయి. దాని కారణంగా ఏర్పడే కణాలు అయస్కాంత క్షేత్రాలు ఇతర పదార్థాలతోకలిసి అధిభౌమ వాతావరణాన్ని తాకుతాయి. దీన్నే సౌరతుఫాను అని చెపుతారు. ఉపగ్రహాలతోపాటు టెలికమ్యూనికేషన్స్‌కు అంతరాయం కలిగించే ఛాన్స్ ఉంటుందని నాసా వెల్లడించింది. ఈ సౌర తుఫానును ఇస్రో శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు. ఈ తుఫానుపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని భారత ఉపగ్రహ ఆపరేటర్స్‌ని జాతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో అప్రమత్తంచేసింది. సౌరతుఫాను నేపథ్యంలో రాబోయే కొద్దిరోజులు కీలకమని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ సౌరతుఫాను భారత్‌పై ఎక్కువ ప్రమాదం ఉండదని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ డైరెక్టర్ డాక్టర్ అన్నపూర్ణి సుబ్రమణియన్ అన్నారు. అంతకుముందు వచ్చిన సౌర తుపాన్‌తో సమానంగా ఉంటుందనిచెప్పారు. తాజాగా వచ్చే తుపాను భూమిని తాకేందుకు మరికొద్దిరోజుల సమయం ఉందన్నారు. భారత్‌పై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చన్న ఆయన కొంతసమయం వేచి చూడాల్సి ఉంటుందన్నారు. ఈ ఏడాది మే నెలలో కూడా బలమైన సౌరతుఫాను భూమిని తాకినసంగతి తెలిసిందే.

# మౌలిక సదుపాయాలే లక్ష్యం

>> మంలో జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా రైల్వేలకు సంబంధించి అనేక మౌలిక సదుపాయాల కల్పనకు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధే నిదర్శనం అన్నారు. సికింద్రాబాద్ నుంచి గోవాకు ప్రత్యేక రైలు నడపాలన్న డిమాండ్ చాలాకాలంగా ఉందని చెబుతూ.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు సికింద్రాబాద్ నుంచి వాస్కోడిగామాకు వారానికి 2 రోజులపాటు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ఈ రైలు తెలంగాణాలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన ప్రాంతాలైన కర్నూలు, డోన్, గుంతకల్లు ప్రజలకు గోవా మార్గంలో సౌకర్యం కల్పిస్తుందన్నారు. అలాగే గోవాతోపాటు, బళ్లారి హోస్పేట్, హుబ్లీ, ధార్వాడ్, లోండా మొదలైన కర్ణాటకలోని పట్టణాలకు వెళ్లాలనుకునే వారికి ఈ రైలు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అందుకు ముందు, రైల్వే జీఎం.అరుణ్‌కుమార్ జైన్ స్వాగతోపన్యాసం చేస్తూ గోవాకు కొత్తగా బైవీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించడం చాలాఅవసరమని, ఈ రైలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంటూ సౌలభ్యంతో అదనపు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తుందని ఆయన అన్నారు. ఈ రైలు రెండు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవా నాలుగు రాష్ట్రాల ప్రజలకు ఉపయోగపకరంగా ఉంటుందన్నారు. సికింద్రాబాద్-వాస్కోడి గామా ప్రారంభోత్సవ రైలు ఆదివారం ప్రారంభించామని రెగ్యులర్ సర్వీసులు ఈ నెల 09 నుంచి ప్రారంభం నడుపుతున్నట్లు వెల్లడించారు. ఆదివారం ప్రారంభమైన ప్రారంబోత్సవ ప్రత్యేక రైలు సికింద్రాబాద్ నుంచి ఉ దయం 11:45 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి కాచిగూడ, షాద్‌నగర్ జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల, కర్నూలు, సిటీ డోన్, గుంతకల్లు, బళ్లారి, హోస్పేట్, కొప్పళ్, గదగ్, హుబ్లీ, ధార్వాడ్, లోండా, కాజిల్‌రాక్, కులేం, సాన్వోర్డెమ్ మడ్గావ్‌ల మీదుగా వాస్కోడి గామాకు సోమవారం ఉదయం 7:20 గంటలకు చేరుకుంటుందన్నారు.

# 'ఉచిత ఇసుక' అమలు

>> బీమా నిర్వహణ దేశంలోనే అత్యంత బెస్ట్ మోడల్‌గా ఉండాలన్నారు. నాడు తాము వైద్య రంగంలో పిపిపి మోడల్‌లో చేపట్టిన చర్యలో భాగంగా మెడ్ టెక్ ఏర్పాటు చేస్తే అది ఇప్పుడు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందన్నారు. అధికారులందరూ వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సంక్షోభం అనేది ఒక అవకాశమన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలి. వైద్య ఆరోగ్య శాఖ, ఆస్పత్రుల పనితీరును మెరుగుపర్చాల్సిన అవసరం ఉంది. ఓపెన్ మార్కెట్‌తో పోటీ పడేందుకు ప్రయత్నించాలి. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేయాలి. సామాన్యుడు ఖర్చు చేసిన ప్రతి రూపాయికి తగ్గ వైద్యం అందాలి. ఇన్సూరెన్స్ కూడా అందరికి యూనివర్సల్‌గా ఇవ్వాలి. ప్రైవేట్ ఆస్పత్రులతో మనం ఎందుకు పోటీపడలేం? రాబోయే రోజుల్లో ప్రైవేట్ ఆస్పత్రులతో ప్రభుత్వ ఆస్పత్రులు పోటీపడాలి. ఇది సవాల్‌గా తీసుకొని అధికార యంత్రాంగం పనిచేయాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, వసతులు, విశాలమైన స్థలం అన్నీ ఉన్నాయి కాబట్టి ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందించాలి. విశాఖను ఐటి హబ్‌ను చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు. ఏపీలో ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహకాలను అందించే దిశలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఐటి శాఖపై సోమవారంకూడా ఆయన సంబంధిత అధికారులనుంచి కీలక సమాచారం తెలుసుకున్నారు. మనం తీసుకువచ్చే నూతన ఐటి పాలసీ కచ్చితంగా పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి అనుకూలంగా ఉండే విధానాలతో అమలు చేస్తామన్నారు. తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. పేరున్న ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని లోకేష్ అధికారులకు సూచన చేసారు. ఉపాధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మన రాష్ట్రంలో ఐటి అభివృద్ధి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు విద్య ముగియగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఐటి రంగంలో పెట్టుబడులు వచ్చేవారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండదండగా ఉంటుందన్నారు. విజయవాడ(కేసరపల్లి) ఐటి పార్కుతో సహా మన రాష్ట్రంలో ఎక్కడ ఐటి రంగాన్ని అభివృద్ధి చేయ దానికి వీలుందో అక్కడ దృష్టిపెట్టి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పాఠశాల విద్యా స్థాయి నుంచే విద్యార్థులకు ఐటిపై అవగాహన కలిగించే దిశలో ప్రభుత్వ ఆలోచనా విధానం ఉంటుందన్నారు. కచ్చితంగా ఏపి ఐటి రంగంలో ఉన్నత ప్రమాణాలతో జాతీయ, అంతర్జాతీయ రంగాలను ఆకర్షించే దిశలో సాగుతుందన్నారు. ఇసుక రవాణాలో అవకతవకలకు, అక్రమాలకు చోటు ఇవ్వకూడదనే ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకుంటే, ఆ పద్ధతిని చిత్తశుద్ధితో అమలు చేస్తాందన్నారు. ఇసుక విధానంపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారంపై ముఖ్యమంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఆయన ఎక్స్ వేదికగా తన వ్యక్తిగత ఖాతాలో ఈ విషయంపై ఆయన స్పందించారు. ఈ అంశంపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలను ఇచ్చినట్టు తెలిపారు. ఇసుకకు సంబంధించి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు జరుగుతున్న చర్యలను గమనించాలన్నారు. ఇటువంటి అంశాలపై ఎంత మాత్రం అలసత్వం వద్దన్నారు. ఉచిత ఇసుకపై తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేలా జరుగుతున్న ప్రచారంపై సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు వ్యక్తం చేసారు. ప్రజలు తప్పుదారి పట్టించేలా సాగుతున్న సామాజిక మాధ్యమ ప్రచారానికి అడ్డకట్ట వేయాలని గనులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనాకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# నేడు అమిత్‌షా భేటీ

>> విత రాష్ట్రాలకు వివరించనున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో మూడు రోజుల క్రితం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌తో పాటు ఆ రాష్ట్రంలో నక్సలైట్ల ఏరివేత కోసం చేబడుతున్న పోలీసు ఆపరేషన్ గురించి కూడా అమిత్ షా వివరించనున్నారు. ఈ విషయంలో రాష్ట్రాల భాగస్వామ్యంపైనా చర్చించే అవకాశం వుంది. దీంతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో రహదారుల అభివృద్ధి, అక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాల కల్పన, అభివృద్ధి పనులు, కమ్యూనికేషన్స్ అభివృద్ధి కోసం చేబట్టాల్సిన విషయాల గురించి ఈ సమావేశంలో చర్చించే వీలుంది. కాగా ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాలలో నక్సలైట్ల సమస్య గురించి ఇరు రాష్ట్రాల తరపున ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని సమాచారం. తెలంగాణకు సరిహద్దుగా వున్న ఛత్తీస్‌ఘడ్‌లో నక్సలైట్ల సమస్య ఎక్కువగా వుం డడం, ఈ కారణంగా అక్కడి నక్సలైట్లు తరచూ రాష్ట్రంలో వచ్చేందుకు ప్రయత్నిస్తుండడం, వీటి నివారణకు చేబడుతున్న కూంబింగ్ గురించి తెలంగాణ తరపున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే వీలుంది. ఇక ఒడిషాలో వున్న నక్సలైట్ల సమస్య వల్ల ఎపి ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి, చేబడుతున్న ఆపరేషన్ల గురించి ఆ రా ష్ట్రం తరపున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని తెలిసింది. తెలుగు రాష్ట్రాలలో నక్సలైట్లను ఎదుర్కొనేందుకు మరిన్ని నిధులు కోరేందుకు రెండు రాష్ట్రాలు నిర్ణయించుకున్నాయని తెలిసింది. ఈ సమావేశం తరువాత తెలుగు రాష్ట్రాల సిఎంలతో పాటు చీఫ్ సెక్రటరీలు, డిజిపిలు కేంద్ర హోం శాఖ ఉన్నతాధికారులతో భేటీ అయ్యే వీలుంది.



ఆదివారం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన 'రామ్‌లీలా'లో రాముని పాత్రలో హిమాంశుసోని

# గుంతకల్లు రైల్వే పోలీసులకు డిజిపి పురస్కారం

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 6 ప్రభాతవార్త:** విధుల నిర్వహణలో సమయస్పూర్తి, చాకచక్యంతో సమర్థవంతంగా పని చేసిన గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా సిబ్బందికి ప్రతిష్టాత్మక డిజిపి విభాగం అవార్డులను రాష్ట్రడైరెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్ శివాజీ ద్వారక తిరుమలరావు ప్రధానం చేశారు. విధుల నిర్వహణలో సిబ్బందిని ప్రోత్సహించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఏటిపి అవార్డులను అందజేస్తుంది. యాభై రెండేళ్ల వయస్సుగల మహిళ ప్రయాణికురాలిని రైలు నుంచి బయటకు తోసేసి చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన చేసిన కేసు ఈ ఏడాదిలో కదిరి రైల్వే పోలీసు స్టేషన్‌లో నమోదైంది. (క్రైం నెంబర్ 09/2024) ఈ కేసును దర్యాప్తు చేసి ఛేదించి నందుకు స్పెషల్ ఆఫీసర్ నాగేష్ బాబుతో పాటు రైల్వే ఎస్ఐలు గోపాల్, ప్రవీణ్‌కుమార్, కానిస్టేబుల్స్ షామీర్, హుస్సేన్‌లు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన గ్యాంగ్‌ను పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. సంచలన సృష్టించిన ఈ కేసును ఛేదించినందుకు డిజిపి సిహెచ్ ద్వారక తిరుమలరావు రూపాయలు 40 వేల నగదును, ప్రతిష్టాత్మక డిజిపి ప్రశంసా పత్రాలను పోలీసు హెడ్ క్వార్టర్‌లో ప్రధానం చేశారు.

# ఎవరినీ తొలగించం

>> లేదన్నారు. ఆయా శాఖల్లో సుదీర్ఘకాలం కాంట్రాక్టు విధానంపై పనిచేసేవారి సమస్యలపై చర్చించి, వారిని క్రమబద్ధీకరిస్తామన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న ఇంటర్నల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబరేటరీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు ఆదివారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో కలిశారు. రాజకీయ ఒత్తిళ్లతో తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని, మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని వాపోయారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి తమ కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ సమస్య పరిష్కరిస్తామని పెండింగ్ జీతాలు క్లీయర్ చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగం తిరిగిఇప్పించి ఆదుకోవాలంటూ సుజన కుమారి అనే దివ్యాంగురాలు పవన్ కల్యాణ్‌కి విజ్ఞప్తిచేసింది. కడప జిల్లా కమలాపురం ల్యాబ్‌లో గతపదేళ్లుగా హెల్పర్ పనిచేస్తున్న తనను మూడు నెలల క్రితం విధులనుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టుకతో ఒక కిడ్నీ లేదని, బరువులను ఎత్తే పనులు చేయలేనని తెలిపారు. ఏ ఆధారం లేని తనకుతిరిగి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని సుజన కుమారి వేడుకున్నారు. వెంటనే స్పందించిన పవన్ కల్యాణ్ అధికారులతో ఈ విషయమై మాట్లాడతానని భరోసా ఇచ్చారు.

# ముగిసిన వెంకట్‌రెడ్డి కస్టడీ

>> కోట్ల మేర దోచుకున్నట్లు ప్రాథమికంగా తేల్చిన ఎసిబి దీనికి మూలం ఎక్కడుంది? సూత్రధారులెవరు? అనే దానిపైనే ప్రధానంగా ప్రశ్నించింది. ఎవరి ఆదేశాల మేరకు ఈ అక్రమాలకు పాల్పడ్డారో కూపీ లాగేందుకు యత్నించింది. వెంకటరెడ్డి మాత్రం పూర్తిస్థాయిలో విచారణకు సహకరించలేదు. ఉన్నత స్థాయి ఆదేశాల మేరకు వ్యవహరించాననే చెప్పుకొచ్చారు. కొన్ని ప్రశ్నలకే సమాధానమిచ్చి, మరికొన్నింటిని దాటవేశారు. ఇంకొన్నింటికి నర్మగర్భంగా జవాబిచ్చారు. నిన్న సాయంత్రం 5 గంటలకు ఆయన మూడు రోజుల కస్టడీ ముగియడంతో జ్యుడిషియల్ రిమాండ్ కోసం విజయవాడ జైల్లో అప్పగించేశారు. ఈ మూడు రోజుల విచారణలో వెల్లడించిన అంశాలు వాటి ఆధారంగా రూపొందించిన వాంగ్మూల పత్రాలపై ఆయన సంతకాలు తీసుకున్నారు. జేపీ వీఎల్, జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా, వాటి ప్రతినిధిలు, మరికొందరు వ్యక్తులతో కలిసి వెంకటరెడ్డి నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని గుర్తించిన ఎసిబి, దీన్నితెరవెనక నడిపించిన ప్రధాన వ్యక్తులెవరో గుట్టు తేల్చే పనిలో ఉంది. వెంటకరెడ్డి నేరుగా ఎవరి పేర్లూ చెప్పనప్పటికీ ఎసిబి అధికారులు తమ వద్దనున్న అధారాలతో కొందరు ఉన్నత స్థాయి వ్యక్తుల పేర్లు ప్రస్తావిస్తూ వారి ప్రమేయంపై ప్రశ్నలడిగారు. కొన్నింటికి అవునని మరికొన్నింటికి కాదని ఆయన సమాధానమిచ్చారు. దీన్నిబట్టి గత ప్రభుత్వంలో కీలక స్థానాల్లోని వ్యక్తుల ప్రమేయం ఈ కుంభకోణంలో ఎక్కడ, ఎలా ఉందో ఎసిబి అధికారులు ఓ నిర్ధారణకు వచ్చారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 601496
2nd Prize Rs.7000/- 83663
3rd Prize Rs.3500/-
05081 39997 53262 55649 65775
67680 68895 74464 86939 90371
4th Prize Rs.200/-
2832 3836 4209 4688 5593
7090 7790 8174 9185 9577
5th Prize Rs.100/-
2494 2595 3061 4647 4859
5088 6177 6848 6902 7977
6th Prize Rs.50/-
0105 1881 3230 5295 6694 8596
0149 1962 3555 5491 7050 8623
0290 2042 3639 5627 7266 8691
0322 2044 3643 5898 7299 8791
0329 2074 4044 5913 7481 8804
0348 2234 4213 5953 7667 9025
0667 2350 4556 5984 7674 9026
0690 2420 4662 6002 7733 9075
0766 2468 4676 6029 7766 9114
1075 2591 4934 6095 7985 9300
1095 2617 4950 6189 8207 9348
1217 2815 5098 6199 8219 9452
1257 2828 5101 6255 8293 9458
1259 2892 5125 6269 8358 9552
1490 2898 5183 6363 8362 9773
1774 3102 5256 6571 8542
1788 3123 5280 6617 8569

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 237129
2nd Prize Rs.7000/- 51981
3rd Prize Rs.3500/-
08889 21220 27384 39431 46987
57630 61230 74795 78735 99315
4th Prize Rs.200/-
0248 1242 3615 4237 4818
5022 5299 8404 9505 9545
5th Prize Rs.100/-
0073 1121 2934 3684 6479
8356 8972 9047 9301 9470
6th Prize Rs.50/-
0095 2302 3587 5448 7230 8327
0166 2410 3640 5813 7358 8503
0518 2689 3934 5934 7396 8511
0554 2729 3957 5995 7467 8612
0776 2815 4045 6020 7616 8622
0827 2826 4124 6180 7636 8645
0849 2897 4247 6224 7708 8864
0959 2945 4325 6253 7790 9026
1093 2994 4356 6261 7804 9225
1250 3162 4437 6301 7844 9348
1262 3169 4725 6407 7861 9408
1271 3249 4758 6593 7902 9532
1280 3299 4801 6696 7971 9547
1348 3327 4850 6790 8061 9756
1901 3425 4995 6946 8063 9963
2005 3488 5065 7093 8284
2270 3530 5066 7142 8302

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 141492
2nd Prize Rs.7000/- 27927
3rd Prize Rs.3500/-
03147 03319 03364 11044 28128
32020 39600 80059 81145 92626
4th Prize Rs.200/-
0241 0952 1791 2279 2573
3009 4296 5146 5297 9635
5th Prize Rs.100/-
0989 1080 1824 3999 4075
4317 4806 5407 6245 7859
6th Prize Rs.50/-
0044 1268 2997 5586 6876 8615
0070 1711 3334 5841 6880 8652
0144 1716 3347 5860 6999 8677
0252 1757 3565 5864 7055 8845
0314 1760 3705 5922 7071 8859
0352 1815 3715 5930 7240 8866
0539 1843 3856 6073 7250 9028
0651 1858 4065 6115 7260 9049
0661 1997 4091 6221 7316 9356
0839 2089 4188 6250 7513 9534
0856 2173 4438 6268 7886 9636
0965 2505 4733 6321 7893 9819
1038 2518 5229 6410 7905 9841
1165 2810 5243 6433 8140 9874
1167 2858 5325 6741 8153 9955
1178 2892 5327 6782 8320
1202 2905 5448 6840 8329

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 643152
2nd Prize Rs.7000/- 56308
3rd Prize Rs.3500/-
24100 29851 35087 45333 52516
60869 62899 73573 81676 91651
4th Prize Rs.200/-
0435 0700 1211 4253 6769
7149 7431 7800 8439 8574
5th Prize Rs.100/-
0498 2029 4602 5274 6193
8699 8850 9038 9129 9936
6th Prize Rs.50/-
0140 1739 3460 5331 6792 8635
0267 1740 3741 5429 7153 8704
0360 2010 3753 5517 7279 8831
0440 2078 3763 5565 7310 8853
0501 2082 3918 5614 7423 8921
0521 2337 4031 5652 7649 8928
0647 2526 4126 5979 7669 9036
0677 2639 4140 6001 7817 9044
0744 2644 4153 6126 7909 9069
0987 2714 4242 6134 8237 9137
1017 2731 4290 6150 8261 9149
1029 2903 4425 6174 8302 9525
1194 2909 4572 6180 8389 9574
1234 2977 4637 6301 8495 9894
1287 3020 4831 6309 8543 9991
1563 3165 4948 6408 8573
1585 3292 5238 6550 8603

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 562848
2nd Prize Rs.7000/- 90862
3rd Prize Rs.3500/-
02567 16650 45846 58002 59891
65016 69728 82498 91692 98160
4th Prize Rs.200/-
0162 0898 1449 2695 2939
3152 3607 4279 4456 9218
5th Prize Rs.100/-
0733 0758 0962 1824 4377
4846 5763 6838 8127 8520
6th Prize Rs.50/-
0137 2194 3781 5312 6744 8372
0149 2288 3788 5364 6763 8606
0272 2305 3789 5578 6876 8675
0412 2345 3912 5696 6980 8814
0636 2412 4235 5824 7016 8877
0660 2459 4237 5902 7051 9015
0811 2515 4308 5949 7307 9046
0941 2553 4517 6219 7351 9096
1029 2583 4560 6301 7429 9241
1054 2736 4773 6467 7506 9388
1130 2796 4859 6533 7726 9416
1201 2906 4872 6551 7805 9426
1627 2926 4946 6595 7904 9596
1715 3104 5041 6613 7983 9957
1848 3223 5196 6646 8035 9990
1877 3641 5219 6692 8254
2119 3772 5243 6697 8292

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 238509
2nd Prize Rs.7000/- 87357
3rd Prize Rs.3500/-
01328 04018 19214 28917 34925
41935 52233 53507 62612 79370
4th Prize Rs.200/-
1828 1858 2121 3703 5927
7163 8153 9437 9536 9821
5th Prize Rs.100/-
0461 0909 1214 1251 1359
4385 6486 6947 7358 7681
6th Prize Rs.50/-
0093 1797 3653 5113 6543 8491
0480 1860 3853 5281 6727 8515
0617 1947 3915 5298 6738 8625
0705 1957 3942 5383 6827 8654
0721 2643 4113 5403 6832 8883
0758 2724 4188 5831 6865 9037
1008 2948 4224 5913 7177 9076
1044 2994 4278 5918 7235 9208
1342 3047 4475 5960 7452 9248
1451 3109 4503 5999 7809 9298
1467 3186 4572 6114 7892 9328
1575 3272 4670 6117 8003 9490
1632 3291 4684 6149 8034 9524
1695 3344 4859 6238 8042 9798
1742 3380 4969 6282 8117 9820
1747 3450 4998 6464 8315
1785 3476 5014 6514 8419

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 426239
2nd Prize Rs.7000/- 48979
3rd Prize Rs.3500/-
06533 35137 45869 46587 50427
64409 78815 85413 88394 92005
4th Prize Rs.200/-
1272 2224 3536 3603 7485
7560 8992 9304 9595 9929
5th Prize Rs.100/-
1996 2878 3623 3678 3962
5656 6096 7505 8872 9035
6th Prize Rs.50/-
0015 1872 3110 4923 6581 8138
0147 1904 3327 4926 6601 8266
0321 1967 3422 5099 6673 8334
0344 2124 3445 5143 6856 8491
0538 2150 3462 5149 6874 8748
0564 2306 3467 5158 6957 8857
0873 2310 3720 5294 7181 8888
0876 2427 3861 5502 7194 9110
1192 2485 3894 5583 7416 9144
1217 2556 4044 5715 7576 9401
1309 2639 4315 5806 7635 9416
1333 2643 4440 5844 7708 9435
1467 2765 4453 5879 7810 9598
1667 2775 4504 5962 7912 9784
1699 3017 4796 5970 8001 9905
1779 3086 4831 6255 8120
1858 3108 4851 6276 8124

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 144499
2nd Prize Rs.7000/- 37697
3rd Prize Rs.3500/-
16042 31143 34228 41471 59108
76981 90113 93669 95503 99673
4th Prize Rs.200/-
1243 2431 3569 4289 5227
5408 8363 8466 8623 8850
5th Prize Rs.100/-
0929 1578 2245 5159 6069
7984 8176 9375 9473 9731
6th Prize Rs.50/-
0107 1432 3058 4820 6479 7860
0279 1836 3091 4966 6544 8004
0341 1848 3162 5162 6597 8197
0407 2048 3291 5385 6613 8217
0410 2179 3316 5576 6688 8306
0452 2292 3357 5604 6743 8547
0547 2364 3461 5641 6895 8642
0557 2480 3523 5927 7123 8661
0608 2490 3760 6032 7137 8942
0613 2543 3834 6053 7203 9001
0801 2795 4270 6161 7228 9006
0892 2801 4300 6175 7238 9238
0985 2816 4302 6202 7287 9463
1271 2827 4342 6226 7550 9603
1330 2846 4353 6380 7591 9624
1347 3002 4392 6444 7601
1412 3033 4582 6451 7754

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 138806
2nd Prize Rs.7000/- 35310
3rd Prize Rs.3500/-
00579 06174 10664 13438 29182
44758 47859 61004 66963 87209
4th Prize Rs.200/-
2424 3168 4337 5406 5722
7773 7868 7904 9100 9782
5th Prize Rs.100/-
0088 0481 1737 2325 2868
4725 5568 7093 9362 9700
6th Prize Rs.50/-
0200 1726 3470 5296 7058 8787
0228 1873 3492 5420 7096 8869
0232 1913 3574 5465 7155 8930
0267 1958 3673 5627 7159 9117
0268 2075 3869 5777 7239 9234
0334 2093 3987 5855 7385 9236
0535 2100 4030 6082 7442 9307
0794 2250 4121 6206 7593 9438
0822 2273 4208 6414 7894 9446
0824 2342 4230 6510 8107 9602
0864 2419 4355 6578 8132 9621
0870 2600 4470 6656 8248 9798
0920 3102 4793 6765 8305 9965
1249 3277 4892 6770 8413 9969
1444 3344 4917 6862 8507 9976
1474 3404 5004 6887 8594
1661 3456 5069 6993 8643

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 543875
2nd Prize Rs.7000/- 34554
3rd Prize Rs.3500/-
01614 18336 19341 25749 49082
54120 73375 79243 83522 98599
4th Prize Rs.200/-
0238 0597 0665 0716 0738
1079 3710 6174 6533 6671
5th Prize Rs.100/-
2071 3309 4812 6039 6539
6622 7570 8451 8493 8504
6th Prize Rs.50/-
0009 1664 2958 5452 6607 8339
0219 1726 3016 5480 6768 8361
0279 1778 3379 5507 6790 8475
0396 1868 3469 5627 6796 8673
0454 1930 3482 5639 7136 8758
0735 1962 3569 5658 7175 8794
0759 1992 3571 5700 7195 8835
0919 2055 3636 5721 7408 8968
0987 2060 4261 5886 7450 8971
1277 2403 4375 5905 7468 9163
1318 2485 4511 5911 7628 9295
1319 2574 5038 5951 7677 9308
1450 2729 5216 6117 7686 9388
1469 2756 5247 6242 7710 9615
1530 2811 5283 6426 7908 9789
1619 2862 5326 6457 8026
1622 2934 5361 6565 8164

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 948516
2nd Prize Rs.7000/- 37734
3rd Prize Rs.3500/-
15825 26762 48195 48878 59629
61538 72204 83363 83616 94670
4th Prize Rs.200/-
1131 1863 3781 4225 7346
7496 8111 8333 8574 9667
5th Prize Rs.100/-
0094 0155 0269 0289 2764
4975 7344 8090 9357 9421
6th Prize Rs.50/-
0052 2298 5297 6412 7610 8860
0390 2634 5371 6464 7618 8968
0496 2923 5517 6665 7649 9196
0696 2996 5591 6828 7678 9628
1010 3035 5651 6969 7704 9636
1062 3079 5715 7015 7709 9637
1138 3156 5719 7071 8037 9639
1324 3210 5761 7081 8084 9714
1446 3881 5768 7221 8149 9767
1492 4277 5840 7244 8181 9774
1528 4414 5848 7296 8307 9844
1658 4531 5952 7377 8376 9896
1698 4648 5954 7437 8566 9905
1926 4759 5990 7460 8699 9953
2023 4820 6086 7536 8731 9982
2035 4840 6172 7592 8772
2111 5124 6217 7600 8777

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 193319
2nd Prize Rs.7000/- 69228
3rd Prize Rs.3500/-
14664 25390 25824 36747 47280
47913 58424 69987 71831 82619
4th Prize Rs.200/-
0583 1080 1269 2159 3138
4164 4385 5899 7599 8073
5th Prize Rs.100/-
0502 0924 1252 2961 3254
3396 5920 5999 8260 8908
6th Prize Rs.50/-
0070 2134 3500 4719 6248 7835
0163 2168 3524 4810 6357 7983
0202 2211 3575 4820 6362 8016
0264 2249 3587 4895 6400 8063
0688 2377 3767 4927 6403 8229
0876 2404 3813 4966 6602 8295
0951 2543 3881 5109 6687 8419
1127 2594 4018 5220 6757 8523
1179 2613 4102 5273 6932 9002
1542 2862 4108 5299 6948 9213
1606 2885 4206 5515 6967 9255
1845 2910 4276 5967 7169 9312
1896 2998 4320 5992 7381 9506
1926 3085 4447 6075 7392 9567
1957 3183 4509 6127 7404 9714
1958 3208 4531 6137 7651
1960 3331 4544 6213 7818

# విద్యను వ్యాపారం చేయొద్దు

>> త్తును తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రుల స్థానంలో ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతానని అన్నారు. ఉత్తరా ంధ్ర గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ విద్యారంగంలో అసంబద్ధమైన విదానాలను మార్పుచేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలమైన విద్యావిధానాలను అమలు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం కొనసాగుతున్నందున వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి మార్పులుచేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులునాయుడు, కేంద్ర ప్రభుత్వ ఉదో ్యగ సంఘాల నాయకుడు వి.నాగేశ్వరరావు, ప్రొపెసర్ హరగోపాల్, ఆడారి కిషోర్‌కుమార్, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్.చిరం జీవి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎ.సదాశివరావు, ఎఐఎఫ్ఇఎ జాతీయ ఉపాధ్యక్షుడు వై.సత్యం, ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఈశ్వరరావు, డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌టి నాయుడు, జిల్లా నాయకులు బలరామ్‌నాయుడు, ఎస్.వి.పైడిరాజు, శ్రీదేవి, ఆర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సుమారు 3 వేల మంది ప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు. వేడుకల ప్రారంభ కార్యక్రమంలో చీపురుపల్లి, రాజాం జవహర్ బాలభవన్ చిన్నా రులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు అందర్ని ఆకట్టుకున్నాయి.

# పుణ్యక్షేత్రానికి పూర్వ వైభవం

>> సహకారంతో మరింతగా కొనసాగించేలా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. క్యూలైన్‌ల వ్యవస్థను చక్కదిద్ది భక్తులకు వీలైనంత వరకు త్వరగా సంతృప్తికర స్వామివారి దర్శనం కల్పించాలని, విఐపిల రాకసమయంలో హడావుడి ఉండకూడదని, విఐపిల సంస్కృతి తగ్గాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. సామాన్యభక్తులకు మెరుగైన సేవలందించాలని, వారి అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని పనులు చేయాలనేది సిఎం అన్నారు. అంతేగాక గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ధార్మికసంస్థ టిటిడిలోనూ రివర్స్‌టెండరింగ్ విధానంతో వెంకన్న ఖజానాను లూటీచేశారనే ఆరోపణల నేపథ్యంలో సిఎం పర్యటన అనంతరం టిటిడి ఇఒ శ్యామలరావు 1/10/24 ఆర్‌ఓసి నంబర్ టిటిడి-222021 (31)27/2020-సిఇ (డిబి)-టిటిడి ఉత్తర్వులు విడుదల చేస్తూ రివర్స్‌టెండరింగ్ విధానాన్ని టిటిడిలో రద్దుచేయడం ప్రక్షాళనలో ఒకభాగంగా మారిందని టిటిడి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఇప్పుడు రివర్స్‌టెండరింగ్ రద్దుతో శ్రీవారి సొమ్మును సంరక్షించగలిగారని శ్రీవారి భక్తులు కూడా సానుకూలవ్యాఖ్యలు చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో కూడా భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం అమలుచేయాలని రాష్ట్రమంత్రి ఆనంకు సిఎం చంద్రబాబు సూచించడం మరింతగా ప్రక్షాళనలో ఒకభాగమేనని ఆసక్తికర చర్చగా మారింది. తిరుమల పర్యావరణ పరిరక్షణ, ప్రశాంతత నెలకొల్పేందుకు టిటిడి అధికారులు అడుగులేస్తున్నారు. ఇక దేశవిదేశాల నుండి ప్రముఖులు ఎవరైనా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తే దేవుని సేవకంటే విఐపిల సేవలో వారితో కలసి ఫోటోలు దిగడం, వారిని గెస్ట్‌హౌస్‌ల నుండి ఆలయానికి తీసుకురావడం, తిరిగి సాగనంపడం వంటి ఆర్భాటాలకు, హడావుడికి కాకుండా కేవలం స్వామి వారి ఆశీస్సులందుకునే వరకే పరిమితం కావాలని ఆదేశించారు. వారితో కలసి అధికారులు ఫోటోలు దిగడం, వారికి మరింతగా ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా తమ ఉనికి చాటుకునేలా చూడటం వంటి ఆర్భాటాలకు దూరం కావాల్సిందే. భక్తులపట్ల గౌరవం చూపాలని, దురుసుగా ప్రవర్తించకూడదని సిఎం బాబు స్పష్టమైన సంకేతాలిచ్చారు.

ఇప్పుడు తిరుమలతిరుపతిదేవస్థానంలో ప్రక్షాళన మరింతగా చేపట్టడంలో భాగంగా మరీ రానున్న రోజుల్లో ప్రముఖుల పర్యటనలో టిటిడి అధికారులు ఎలా వ్యవహరిస్తారనేది చూడాల్సిందే. ఇదిలా ఉండగా తిరుమలలో భక్తులను పలకరించి గ్యాలరీల్లో, క్యూలైన్లలో అందుతున్న సౌకర్యాలపై స్వయంగా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పలకరించి అభిప్రాయం తీసుకోవడం మరో విశేషం. బ్రహ్మోత్సవాల వేళ గ్యాలరీల్లో భక్తులకు ఇంకామెరుగైన సదుపాయాలు కల్పించాలా, తాగునీరు. అన్నప్రసాదాలు, కాఫీ, పాలు, మజ్జిగ అందుతున్న వివరాలను తెలుసుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-10-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
చవితి ఉ.9.48,
అనూరాధ, రా.2.24,
వర్జ్యం తె.4.33-6.18
దు.మ.12.28-1.16, 2) మ.2.51-3.39,
శుభసమయం : ఉ.9.00-9.40,
సా.5.15-5.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్యంపట్ల మెలకువ చాలా అవసరం. నూతనవస్తు, వస్త్రాలు కొనుగోలు.

**వృషభం :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు.

**మిథునం:** బంధువుల నుండి ఆహ్వానాలు అందుతాయి. షేర్ల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఎవరినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుంటారు.

**కన్య :** భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** పాత బాకీలు వసూలవుతాయి. ఉద్యోగులు ఉన్నతహోదాలు పొందుతారు.

**వృశ్చికం:** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారికి యోగదాయకంగా వుండును. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. మిత్రుల సాయంతో పనులు చక్కదిద్దుతారు.

**కుంభం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన ఒప్పందాల విషయాలలో తొందరపాటు వద్దు.

**మీనం :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోటి, హైదరాబాద్

# అమరావతిలో డ్రోన్ సమ్మిట్..లోగో విడుదల

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి డ్రోన్ సమ్మిట్‌ను ఈ నెల 22,23 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ రెండు రోజులపాటు జరిగే సమ్మిట్‌కు సీఎం చంద్రబాబు సహా కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి ఉమ్లున్మాంగ్ పుల్నమ్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి లోగో, వెబ్‌సైట్‌ను రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్, ఏపీ డ్రోన్‌స కార్పొరేషన్ ఎండీ దినేష్ కుమార్ విజయవాడలో విడుదల చేశారు. ఈ సందర్బ:గా సురేశ్ కుమార్ మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికత వినియోగం దానివల్ల ఎదురయ్యే సవాళ్లు వంటి అంశాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. ఏ విభాగాల్లో డ్రోన్లు వాడి మెరుగైన సేవలు పొందవచ్చనే విషయాలపై అన్ని ప్రభుత్వ విభాగాల నుంచి ప్రతిపాదనలు తీసుకున్నామని వీటి రూపకల్పనపై చర్చిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని డ్రోన్ తయారీ సంస్థలు, డ్రోన్ తయారీ నిపుణులు సమ్మిట్‌లో పాల్గొంటారని అధికారులు తెలిపారు. సమ్మిట్‌కు వచ్చేవారు. అమరావతి డ్రోన్ సమ్మిట్ వెబ్‌సైట్‌లో ఈ నెల 15 వరకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చన్నారు. విజయవాడలో హ్యాకథాన్‌ను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 22 న దేశంలో ఎక్కడా జరగని విధంగా 5వేల డ్రోన్లతో విజయవాడ బరం పార్కులో డ్రోన్ షో నిర్వహిస్తామని తెలిపారు. భారీ డ్రోన్ షోను ప్రజలు ఉచితంగా వీక్షించవచ్చన్నారు.

అత్యాధునిక సేవలందించే డ్రోన్లు తయారు చేసిన వారికి ప్రత్యేక నగదు ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పారు. ఎంపికైన డ్రోన్‌కు ప్రథమ బహుమతి రూ.3 లక్షలు ,ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ.లక్ష అందిస్తామన్నారు. డ్రోన్ క్యాపిటల్‌గా ఏపీ మారాలన్నది సీఎం చంద్ర బాబు సంకల్పమని దీన్ని నెరవేర్చడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రోన్ సమ్మిట్‌లో ప్రజలు, విద్యార్థులు, నిపుణులు, తయారీ దారులు ఎవరైనా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనవచ్చన్నారు.



అమరావతి డ్రోన్ సమ్మిట్ ప్రచార పత్రం ఆవిష్కరణ దృశ్యం



కొనకళ్ళ నారాయణను అభినందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర,నటుడు సుమన్

## ఆర్టీసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కొనకళ్ళ

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసి చైర్మన్‌గా కొకళ్ళ నారాయణరావు భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర,అనగాని సత్యప్రసాద్ పలువురు టిడిపి నేతలు కొనకళ్ళను సత్కరించి అభినందనలు తెలిపారు. కొనకళ్ళ నారాయణ గతంలో రెండు సార్లు మచిలీపట్నం ఎంపీగా పనిచేశారు. టిడిపి,జనసేన,భాజాపా కూటమి పొత్తులో మచిలీపట్నం ఎంపీ సీటు జనసేనకు కేటాయించడంతో నారాయణకు టికెట్ దక్కలేదు. ఎన్నికల ప్రచార సమయంలోనే టీడీపీ అధినేత,సీఎం చంద్రబాబు ఆయనకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సముచిత ప్రాధాన్యతను ఇస్తామని ప్రకటించారు.అన్నట్లుగా అధిష్ఠానం ఆయనకు ఆర్టీసీ చైర్మన్ బాధ్యతలను అప్పగించింది.బాధ్యతల స్వీకరణ సందర్భంగా కొనకళ్ళ మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసీకి పూర్వ వైభవం తెస్తామన్నారు.తనపై అత్యంత నమ్మకంతో ఆర్టీసీచైర్మన్ బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం అమలుపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తామన్నారు. ఏపీలో తమ ప్రభుత్వం వచ్చిన తరువాతనే కొత్త బస్సులు కొనుగోలు చేసామన్నారు.ఇక కొనకొళ్ళ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర.బిసి జనార్దన్‌రెడ్డి, చలనచిత్రనటుడు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## గరుడసేవకు కొండపైకి ద్విచక్రవాహనాలు బంద్

**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై శ్రీ వేంకటేశ్వరునికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు మంగళవారం (రేపు)అత్యంత ప్రధానమైన గరుడసేవ నిర్వహిస్తారు.ఈ గరుడవాహనసేవకు భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి దర్శించుకోవడం పరిపాటి. ఇందుకు తగ్గట్లు టిటిడి అధికారులు కూడా ముందస్తు ఏర్పాట్లు, చర్యలు చేపట్టారు. ఈ ఏడాది గరుడసేవ రేపు రాత్రి 6.30గంటలకే ప్రారంభమవుతుంది. గరుడసేవను దృష్టిలో వుంచుకుని సామాన్యభక్తులకు స్వామివారి దర ్శం కల్పించడంతోబాటు గరుడసేవ వీక్షించేలా తిరుమలకొండపై ఎల్ఇడి స్క్రీన్లుఏర్పాటుచేశారు. గరుడసేవరోజు తిరుమల ఘాట్‌లో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా, ప్రమాదాలు జరగకుండా చూడటానికి



సోమవారం రాత్రి 9గంటల నుండి బుధవారం ఉదయం 6గంటల వరకు తిరుమల-తిరుపతి మధ్య ద్విచక్రవాహనాలను పూర్తిగా రద్దుచేశారు. ఎప్పటిలాగే భక్తులకు తిరుపతిలో అన్ని సౌకర్యాలు కల్పించారు. ఆలయ మాఢవీధుల్లో భక్తులకు గరుడసేవరోజు అన్నిరకాల ఏర్పాట్లు ,అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చారు. భద్రత పరంగా పోలీసుయంత్రాంగం, టిటిడి విజిలెన్స్ అన్ని చర్యలు చేపట్టింది.

## పాస్‌ల జారీకి ప్రత్యేక సమన్వయ అధికారులు :కలెక్టర్ సృజన



**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** దసరా శరన్నవరాత్రులో ఇంద్రకీలాద్రికి వచ్చే సామాన్య భక్తులందరికీ సులువుగా అమ్మవారి దర్శనం కల్పించడం,అనధికార దర్శనాలతో భక్తులకు ఎదురవుతున్న ఇబ్బందులనుదృష్టిలో ఉంచుకొని విఐపి దర్శనాలకు ప్రత్యేక యాప్ అందుబాటులోకి తేవడం జరిగిందని, పాసుల జారీకి ప్రత్యేకంగా సమన్వయ అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో కోటా ప్రకారం 21 కేటగిరిల్లో విఐపి పాస్‌లు జారీ చేయడం జరుగుతోందన్నారు. ఒక్కో కేటగిరీకి సంబంధించి పాస్‌ల కోసం సమన్వయ అధికారలను సంప్రదించాల్సి ఉంటుం దని సూచించారు. విఐపీలు అందరికీ దర్శనం పాసులు మాత్రమే మంజూరు చేయడం జరుగుతుందని, ఎలాంటి వాహనాల పాసులు జారీ చేయడం జరగదని తెలిపారు. విఐపీ దర్శనం పాస్‌లు ఉన్నవారు పున్నమి ఘాట్ వద్దకు చేరుకొని అక్కడి నుండి దేవాలయం వారు ఏర్పాటు చేసిన కార్లలో మాత్రమే కొం డపైకి చేరుకోవాల్సి ఉంటుందన్నారు. కొండపై ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చేసిన ఈ ఏర్పాట్లు సజావుగా కొనసాగించేందుకు సహ కరించాలని కలెక్టర్ కోరారు.

## సుప్రీం తీర్పు తర్వాత కూడా లడ్డూపై రాజకీయం

### సిఎం చంద్రబాబు వ్యవహార శైలిపై మండిపడ్డ జగన్

**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** సుప్రీం కోర్టుతీర్పు చెప్పిన తరువాత కుడా తిరుపతి లడ్డూపై రాజకీయం చేస్తున్నారని వైకాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా వ్యవహార శైలిని గమనిస్తే ఆయన చేసిన నేరాన్ని ఇతరులపై నెట్టే వాతావరణం స్పష్టంగా కన్పిస్తోందన్నారు.సుప్రీం కోర్టు చెప్పిన తర్వాత కూడ చంద్రబాబులో ఏ మార్పు రాలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డూ ప్రసాదంపై రాజకీయాలు చేస్తున్నారంటూ ఎక్స్ (ట్వీట్టర్) వేదికగా ఆయన స్పందించారు. సుప్రీం కోర్టు మొట్టికాయలు వేస్తూ తీర్పు ఇచ్చినా కూడ ఆ తీర్పును వక్రీకరిస్తారా?అని ప్రశ్నించారు. తప్పులను సుప్రీంకోర్టు ఎత్తి చూపుతూ మిమ్మల్ని నిలదీస్తే మాకు అక్షింతలు వేసిందని అసత్య



ప్రచారం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయంలో నెయ్యి కల్తీపై స్పష్టత లేకపోతే సీఎం చంద్రబాబు ఎవరి మీదో ఆరోపణలు చేస్తారని ప్రశ్నించిందన్నారు. రాజకీయాలు చేయవద్దని వ్యాఖ్యానించిందన్నారు.క్రమంగా ఎన్డీఏ కూటమి నిజస్వరూపం ప్రజలకు అర్ధమవుతుందన్నారు.


## 98 శాతం వరద బాధితుల ఖాతాల్లో పరిహారం జమ

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద బాధితుల్లో ఇప్పటి వరకు 98 శాతం మందికి పరిహారం జమ చేసినట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. కేటాయించిన రూ.602 కోట్ల పరిహారంలో రూ.18 కోట్లు మాత్రమే మిగిలినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో వరద సాయం అందని 2 శాతం మంది ప్రజల ఖాతాల్లో సోమవారం నగదు జమచేయనున్నట్లు తెలిపింది. ఆధార్ అనుసంధానం సహా పలు కారణాలతో ఇప్పటికీ పరిహారం పొందని ఒక్కో కుటుంబానికి నగదు బదిలీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం కలెక్టర్లకు అప్పగించింది. ఎన్టీఆర్ జిల్లాలో 15వేలు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 4620 కుటుంబాలతో సహా ఇతర జిల్లాల్లో బాధిత ప్రజలకు జిల్లా అధికార యంత్రాం గం ద్వారా అకౌంట్లతో డబ్బులు జమ చేయనుంది.

## ప్రముఖుల డిక్లరేషన్‌ను టిటిడి వెల్లడిచేయాలి

### టిడిపి అధికారప్రతినిధి సుధాకర్‌రెడ్డి

**తిరుమల,అక్టోబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** అన్యమతస్థులు తిరుమలేశుని దర్శనం కోసం వచ్చినపుడు ఆ ప్రముఖుల వివరాలను టిటిడి వెల్లడించాలని టిడిపి రాష్ట్రఅధికారప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి కోరారు. 1810వ సంవత్సరంలోనే బ్రిటీష్‌పాలకులు టిటిడిలో డిక్లరేషన్ నిబంధనలు తీసుకువచ్చారన్నారు. దేవాదాయశాఖ 30/1987అనుసరించి 1990లో అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. టిటిడి నిబంధనల్లో 136వదిగా చేర్చారని అన్నారు. ఈ నిబంధన ప్రకారం అన్యమతస్థులు తిరుమలేశుని దర్శనానికి వస్తే దేవునిపై నమ్మకం, గౌరవం ఉందని ప్రమాణపత్రం సమర్పించాలన్నారు. ఇప్పుడు మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆ



ప్రమాణపత్రం ఇవ్వడానికి నిరాకరించి తిరుమలకు రావడం మానుకున్నారని సుధాకర్‌రెడ్డి ఎద్దేవాచేశారు. జగన్‌పాలనలో తిరుమలలో అవినీతి అపచారం రాజ్యమేలాయని ఆరోపించారు.

## దేవునిసేవకు వచ్చామనే భావంతో విధులు

### భక్తులను గౌరవంతో పలకరించాలి: ఐజి శ్రీకాంత్

**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో తొమ్మిదిరోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సేవచేసే భాగ్యం భగవంతుడు కల్పించాడనే విశ్వాసంతో విధులు అశేషసంఖ్యలో పాల్గొంటారన్నారు. భక్తులకు ఇతోధిక సేవలందించాలన్నారు. ఆదివారం మధ్యాహ్నం పోలీసుశిబిరంలో బందోబస్తు విధులకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో



నిర్వహించాలని, భక్తులను గౌరవంతో పలకరించాలని శాంతిభద్రతల ఐజి సిహెచ్. శ్రీకాంత్ తెలిపారు. దేవుని సేవకు వచ్చామనే ఆలోచనతోనే ఇక్కడ అంకితభావంతో సేవలందించాలన్నారు. క్యూలైన్లపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో భక్తులను సాఫీగా వాహనసేవలు వీక్షించేలా చూడాలన్నారు. ఈ ఉత్సవాల్లో ముఖ్యంగా మంగళవారం జరిగే గరుడసేవ, 12వతేదీ శనివారం జరిగే చక్రస్నాన మహోత్సవాలులో భక్తులు ఐజి శ్రీకాంత్, అనంతపురం రేంజి డిఐజి షిమోషిబాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడుతో కలసి ఆయన సూచనలు, హెచ్చరికలు చేశారు. బందోబస్తు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సెక్టార్‌ల వారీగా పోలీసులు తమతమ విధులు టిటిడి నిబంధనలను అనుస రించాలన్నారు. గ్యాలరీల్లో భక్తులు తోపులాటకు తావులేకుండా చూడాలన్నారు. మాఢవీధుల్లో వాహనసేవల వద్దకు భక్తులు రాకుండా చూడాలన్నారు.

# నారావారిపల్లెకు ఎంపి కలిశెట్టి అప్పల నాయుడు

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 6 ప్రభాతవార్త:** రాష్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారి పల్లెను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు ఆదివారం సందర్శించారు. చంద్రబాబు కులదైవమైన నాగాలమ్మతల్లికి ఎంపీ ప్రత్యేక పూజలు చేసి అనంతరం చంద్రబాబు మాతృమూర్తులైన ఖర్జూరనాయుడు, అమ్మన్నమ్మ ఘాట్‌ను సందర్శించి నివాళర్పించారు. అలాగే తెదేపా వ్యవస్థాపకులు నందమూరితారక రామారావు విగ్రహానికి ఎంపీ ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా నారావారి పల్లె సర్పంచ్ బొబ్బా లక్ష్మి గిరినాయుడు,ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి, ముఖ్యమంత్రి చంద్రబాబు పినతండ్రి కుమారుడు నారా సుబ్రహ్మణ్యనాయుడు, నారా నిరంజన్ నాయుడుతోపాటు పలువురుని కలిసి చంద్ర



నారావారి పల్లెలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఏర్పాటు చేసిన సుజల స్రవంతి వద్ద ఎంపి కలిశెట్టి

బాబు జీవిత విశేషాలను అడిగి తెలుసుకున్నారు. 1979లో తొలిసారిగా ఎమ్మెల్యే అయిన చంద్రబాబుదానంగా ఇచ్చిన 3ఎకరాల స్థలంలో నిర్మించిన ఆసుపత్రికి, కళ్యాణ మండపాలను ఎంపీ సందర్శించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ రాజకీయాల్లో అడుగుపెట్టక ముందే ప్రజల క్షేమం కోసం పరితపించిన మహానాయకుడు చంద్రబాబునాయుడని ఎంపీ కొనియాడారు. మనిషి మహోన్నతగా ఎదగడానికి ఆయన పెరిగిన వాతావరణం, పరిస్థితులు కారణమౌతునని అందుకు చంద్రబాబునాయుడే నిదర్శంగా చెప్పవచ్చునన్నారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పాదాల చెంత ఉన్న నారావారి పల్లెకు చెందిన ముఖ్యమంత్రిచంద్రబాబు శ్రీవారికి భక్తుడన్నారు. ఒక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే విలాస భవంతులు నిర్మించుకున్న నాయకులు ఉన్న ఈరోజుల్లో నాలుగు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు తన సొంత ఊరిలో ఇప్పటికీ సాదారణ ఇల్లే ఉండటం ఆయన నిజాయితీకి,నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆమె మామ పేరుతో గ్రామంలో చేపట్టిన సుజల స్రవంతి వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ సందర్శించారు. తనకు చంద్రబాబునాయుడే ఆదర్శమని ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని ఎంపీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# తిరుమల సమాచారం



## 'సింహ'వాహనంపై శ్రీమన్నారాయణుడు

**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఆనందనిలయంలో కొలువైన అనంతకోటిబ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఆదివారం ఉదయం "సింహవాహనం"పై భక్తులను కటాక్షించాడు. ఏడుకొండల్లో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు ఆదివారం ఉదయం దేవదేవుడు యోగనరసింహుడు అలంకారంలో సింహవాహనాన్ని అధిరోహించి మలయప్పస్వామి భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8గంటలకు వాహనమండపం వద్ద కర్పూర హారతుఅందుకున్న మలయప్ప స్వామివారు ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనం కల్పించారు. వాహనంముందు గజరాజులు నడుస్తుండగా భక్తజనబృందాలు కోలాటలు, భజనలు, జీయ్యం గార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి గోవింద నామంతో పులకించారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సిం హవాహనంపై కూర్చుని ఊరేగారు. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను,నా వాహనమైన సింహం సమానప్రయత్నంలో వుంటామని ఈ సింహనోత్సవం ద్వారా దేవదేవుడు నిరూపించారు. ఈ వాహనసేవలో పెద్ద జీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంప తులు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చక్రవర్తి, తెలంగాణ డిజిపి జితేంద్రవర్మ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



## ముత్యపుపందిరిపై మూడునామాలదేవుడు

**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శ్రీనివాసుడికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి మలయప్పస్వామి విశేషఅలంకారంలో ముత్యపుపందిరిపై ఊరేగారు. స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, డిఐజి షిమోషిబాజ్‌పేయి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అధికారులు పాల్గొన్నారు.



### రెండోరోజూ ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం

**తిరుమల,అక్టోబరు6 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠంలో తొమ్మిదిరోజులపాటు జరిగే సాలకట్ల బ్రహోత్సవాలలోమూడవరోజు ఆదివారం శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి మధ్యాహ్నం శాస్త్రోక్తంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు కల్యాణోత్సవ మండపం ప్రాకారంలో వేడుకగా పాలు,తేనె, చందనం,పుసుపు,కొబ్బరిజలం సుగందద్రవ్యాలతో ఆలయ అర్చకులు, జీయ్యర్‌స్వాములు వేదోక్తంగా విశేష అభిషేకం చేశారు. కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం పాల్గొన్నారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### తిరుమలలో ప్రముఖులు

**తిరుమల,అక్టోబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ







మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఏడుకొండలస్వామిని దర్శించుకోవడం మనసు ఆనందంగా ఉందన్నారు. ఆదివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చక్రవర్తి, కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, తెలంగాణ డిజిపి జితేంద్రవర్మ కుటుంబంతో కలసి ఆదివారం ఉదయం ఆలయం లోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచి జరగాలి

**తిరుమల,అక్టోబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు మృదంగం విద్వాంసుడు పద్మశ్రీయల్లా వెంకటేశ్వరరావు, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల వేళ ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎవరూ తప్పు పట్టనంత ఉత్తమంగా చేసే వరకూ ఆగుదామని, మనిషి భావించి ఉంటే లోకంలో ఏ పని అసలు జరిగి ఉండేది కాదు.

-కార్డినల్ న్యూమాన్

# భద్రతకు ముప్పు తెస్తున్న 'పశ్చిమాసియా'


ప్రపంచదేశాల్లో ముఖ్యంగా మధ్యప్రాచ్యదేశాల్లో భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగిపోతున్నాయి. బాంబుల మోత, క్షిపణుల దాడులు ఒక్కటేమిటి అన్ని కోణాల నుంచి ఒక దేశంపై మరొకదేశం దాడులకు పాల్పడుతున్నాయి. మరుభూమిని తలపించే విధంగా ఈ దాడులు మరింతగా పెచ్చుమీరిపోయాయి. ఎందుకింత రాద్ధాంతం? ఒకరికి మద్దతుగా మరొకరు. వారికి మద్దతుగా మరికొన్ని దేశాలు ఇలా ఒకరిపై ఒకరు విరుచుకుపడుతున్నారు. ప్రత్యేకించి గత ఏడాది కాలంగా పశ్చిమాసియాలో ఈఉద్రిక్తతలు మరింతగాపెరిగిపోయాయి. ఇప్పుడు గల్ఫ్‌దేశాలకు సైతం ఎగబాకాయి. పాలస్తీనా, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతూ హెజ్‌బొల్లాను కోలుకోలేని విధంగా దెబ్బతీసిన సంగతి తెలిసిందే. ఇదే హమాస్, హెజ్‌బొల్లాలకు ముందు నుంచి మద్దతుగా నిలిచిన ఇరాన్ ఇక ఇజ్రాయిల్‌పై కక్ష కట్టింది. ఏకకాలంలో 200కిపైగా క్షిపణులతో విరుచుకుపడి ఇజ్రాయిల్ మూలస్థావరాల్లోకి చొచ్చుకుపోయిన సంగతి తెలిసిందే. మూడోప్రపంచ యుద్ధం తప్పదేమో అన్నట్లుగా ఈ దాడులుసాగాయి. అగ్రరాజ్యాలు పదేపదే పిలుపునిస్తున్నా ఎక్కడా ఏదేశం కూడా తగ్గడంలేదు. ఇజ్రాయిల్ అయితే దాడులు ఆపే ప్రసక్తేలేదని ప్రకటించుకుంది. ఒకరి దేశాధినేతలు మరొకరికి టార్గెట్‌గా మారారంటే ఉద్రిక్తతలు, హింస ఏస్థాయిలోకి వెళ్లిపోయిందో తెలుస్తోంది. ఈ రాద్ధాంతం మొత్తం ఇరాన్ మిలిటరీ అధిపతి ఖాసిం సులైమానీని ఇజ్రాయెల్ మద్దతుతో అమెరికా మట్టుబెట్టినప్పటినుంచి రాజుకుంది. ఇక గాజాపై ఇజ్రాయెల్ దాడులుచేసి వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమించుకోవడం, గాజాస్ట్రిప్‌పై నిరంతర దాడులుచేయడం హెజ్‌బొల్లాకు సుతరామూ ఇష్టంలేకుండా పోయింది అందువల్లనే హఠాత్తుగా ఇజ్రాయిల్‌పై దాడిచేసి వందలమందిని హతమార్చింది. రక్షణ రంగంలో ఆరితేరిన ఇజ్రాయెల్ ఇక దాడులు ముమ్మరం చేసి అటు హమాస్, ఇటు హెజ్‌బొల్లా, యెమెన్‌లోని హౌతీలను మట్టుబెట్టేంతవరకూ నిద్రపోమని ప్రతిజ్ఞ చేసింది. అందుకు అనుగుణంగానే దాడులు ముమ్మరం చేస్తూ వచ్చింది. ఎప్పుడైతే హెజ్‌బొల్లా చీఫ్ ఇతర టాప్ కమాండర్లను హతమార్చిందో వారికి అండదండలిస్తూ వచ్చిన ఇరాన్ కన్నెర్రచేసింది. ఇక ఉపేక్షించే వీలులేదని హఠాత్తుగా దాడులు ప్రారంభించింది. అంతేకాకుండా ఐదేళ్లలో ఎక్కడా బయటకురాని ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా ఖమైనీ ఇక ఇజ్రాయెల్‌కు మనుగడ కష్టమేనని కాల్పులు విరమించి దారికి వస్తే సరేసరి లేదంటే దాడులు మరింతగా ముమ్మరం చేస్తామని, అమెరికా మద్దతుతో చెలరేగుతున్నా ఇజ్రాయెల్ అంతం చూస్తామంటూ ప్రకటించారు. అమెరికా మద్దతుతోనే తమ గడ్డపై దాడులకు పూనుకుంటున్నదని ఇది ఎంతమాత్రం ఉపేక్షించబోమని ప్రకటించి అదేస్థాయిలో దాడులు కొనసాగించింది. ప్రస్తుతం ఇరాన్ తాత్కాలిక విరామంలోనే ఉన్నప్పటికీ ఇజ్రాయిల్ మాత్రం తన దాడులు ఆపలేదు. లెబనాన్ దక్షిణభాగంలోకి చొరబడి మరీ దాడులుచేస్తోంది. ఇరువైపులా అపారమైన ప్రాణనష్టం జరుగుతున్నా ఎవ్వరూ దిగిరాని పరిస్థితులు అలుముకున్నాయి. అంతర్జాతీయ సంస్థ ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్‌ను సైతం ఇజ్రాయిల్ తమదేశంలో పర్యటించేందుకు వీలులేదంటూ నిషేధం ప్రకటించింది హెజ్‌బొల్లా దాడులు ఖండించలేదని, తర్వాత కూడా హెజ్‌బొల్లా, ఇరాన్ తీరును ఖండించలేదంటూ ఇజ్రాయెల్ సమితి చీఫ్‌పై వేటువేసిన వైనం ప్రపంచ దేశాలను సైతం విస్మయానికి గురిచేసింది. ఈ దాడులు ప్రతిదాడులమధ్యలో ఇప్పుడు సామాన్యపౌరులు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. శరణార్థులుగా వెళదామనుకుంటున్నా మధ్యలోనే దాడులు జరుగుతాయన్న భయంతో అలాగే కాలం వెళ్లదీస్తున్నారు. ప్రాణనష్టం వివరాలు ఇప్పుడు బయటకు రాకున్నా గాజాస్ట్రిప్‌లో అయితే సుమారు 40వేలమందికిపైగా మృతిచెందినట్లు మానవ హక్కుల నేతలు చెపుతున్నారు. ఇది చాలదన్నట్లుఅమెరికా హౌతీ స్థావరాలపై చేసిన దాడులు మరింత అగ్గిని రాజేసాయి. మొత్తం 15 హౌతీ స్థావరాలపై దాడులుచేసినట్లు ప్రకటించింది. యెమెన్ రాజధాని సనాతోపాటు ఇతరకీలక నగరాల్లో ఈ దాడులు చేసామని లక్ష్యాలు ఛేదించామని అమెరికా చెపుతోంది. ఈక్రమంలో హౌతీలవైపు నుంచి కూడా ఇజ్రాయెల్‌కు ముప్పు పొంచి ఉంది. ఎందుకంటే అమెరికా ముందునుంచీ ఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్నందున హౌతీలు, హెజ్‌బొల్లాలు, హమాస్ ఈముగ్గురినీ ఎదుర్కోవడంతోపాటు ప్రధాన దాడులకు దిగిన ఇరాన్‌తో కూడా పోరాడాల్సిన పరిస్థితివచ్చింది. ఈ ఆధిపత్య పోరులో ఈదేశాల పౌరులు భీతిల్లిపోతున్నారు. ప్రాణభయంతోబతుకుతున్నారు. అంతర్జాతీయ సంస్థలు, అగ్రరాజ్యాలు తక్షణమే జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి. ఇరుదేశాధినేతలను సమావేశపరిచి చర్చలు జరపాలి. ఆసియా పరంగాచైనా, భారత్‌లతోపాటు అటు అమెరికా, ఇటు రష్యావంటిదేశాలు ముందుకురావాల్సిందే. రష్యా ముందు నుంచి ఇరాన్‌కు మద్దతిస్తున్న దేశంగానే కొనసాగుతోంది. అందువల్లనే ఇప్పుడు తక్షణజోక్యం అనివార్యం అవుతోంది. ఇరాన్‌లోని చమురు స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ ముందుకువెళితే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలుకూడా చుక్కలనంటుకునే ప్రమాదం ఉంది. అంతేకాకుండామరింతగా విధ్వంసాలకు చోటిచ్చినట్లవుతుంది. పరిస్థితులుచేతులు దాటకముందే అగ్రరాజ్యాలు అటు ఐక్యరాజ్యసమితి, సమితిలోని భద్రతామండలి తక్షణ జోక్యం చేసుకోవాలి. చర్చలపరంగా ముందుకుపోవాలి. అవసరమైతే దౌత్యపరమైన ఆంక్షలు పెంచాలి. ఆర్థిక ఆంక్షలు, అంతర్జాతీయంగా ఈ దాడులకు కారకులైన వారిని కఠిన విధానంలో సమాధాన పరచకపోతే అంతర్జాతీయంగా మూడో ప్రపంచ యుద్ధానికి ప్రపంచదేశాలు సన్నద్ధం కావాల్సిన దారుణ పరిస్థితులు నెలకొంటాయని చెప్పకతప్పదు.

ఆలోచన వికసించే పుష్పం వంటిదైతే ఆలాపన దాని అంకురం, ఆచరణ ఫలం.



ఎమర్సన్

అవమానించేవాడు ఇసుకపై రాతలాగా వెంటనే దాన్ని విస్మరిస్తాడు. అవమానానికి గురైన వాడు ఇత్తడిపై చెక్కిన రాత లాగా ఎన్నటికీ మరిచిపోలేడు.



ఆస్కార్‌వైల్డ్

# భూ పరిరక్షణకు 'ల్యాండ్ రికార్డు'లే ముఖ్యం

**భూముల విషయాలలో రకరకాల విధాన మార్పులతో ఏ భూమి ఎవరిదో, తమకు సర్వహక్కులు ఉన్నా ఎందుకు చెందకుండా పోతున్నదో అని గ్రామస్థులు తికమక పడుతున్నారు. ఈ అయోమయ పరిస్థితుల నుంచి ఎవరి హక్కులు వారికి కల్పించినప్పుడే, ఉన్న హక్కులను తొలగిం చకుండా ఉన్నప్పుడే, ఆక్రమణదారులను, అడ్డగోలుగా భూముల మీద కన్నువేసి పెద్ద వారి ప్రాపకంతో అనుభవిస్తున్న మోసకారులను నిజమైన పట్టాదారులకు, భూములను హక్కు రీత్యా సాగుచేస్తున్న వారికి సంతృప్తి కలుగుతుంది. గ్రామస్థాయిలో రికార్డులు సక్రమంగా ఉన్నప్పుడే జిల్లాస్థాయి లోని రికార్డులుగా కూడా ఉంటాయి. కొనుగోలు, అమ్మకాలు భూముల విషయంలో సక్రమ పద్ధతిలో జరుగుతాయి.**



రావులపాటి సీతారాంరావు

రెండు తెలుగు రాష్ట్రాలలో ఈ మధ్యకాలంలో భూములకు సంబంధించిన గొడవలు ప్రత్యేకంగా హక్కుదారుల గురించి, పట్టాదారుల గురించి, వారికి సంబంధించిన రికార్డుల గురించి అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లాండ్ టైట్లింగ్ యాక్ట్ వివాదాస్పదంగా మారింది. కొత్త ప్రభుత్వం ఆ యాక్ట్‌ను తొలగించడానికి సన్నద్ధమై ఉంది. తెలంగాణలో కూడా కెసిఆర్ తన ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి ఇబ్బందుల్లో పడింది. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లోనూ అంతకుముందురెండు రాష్ట్రాలకు సంబంధించిన భూ వివరాలు పెద్దగా వివాదాస్పదం కాలేదు. అప్పుడు భూ వివరాలకు, లెక్కలకూ, రికార్డులకు సంబంధించిన గ్రామకరణం, పట్వారి వ్యవస్థలు, బ్రిటిష్‌వారి కాలంలో కూడా ఉండటం చేత ప్రజలు పెద్దగా బయటకు వచ్చి భూ వివాదాలను అందరి దృష్టికి తేవడం జరిగిన దాఖలాలు లేవు. బహుశా మీడియా గ్రామాలలో చొచ్చుకొనిపోయి ఇలాంటి విషయాలు రవాణా సౌకర్యాలు లాంటివి లేకపోవడం వల్లనో, మరే కారణం చేతనో బహిర్గతం చేయలేదు. అదేవిధంగా వ్యవస్థలను ప్రశ్నించే సాహసం కూడా అప్పటికాలం వారు చేసి ఉండకపోవచ్చు. గ్రామ పట్వారి, కరణం, పోలీసు పటేల్, మాల్‌పటేల్ వ్యవస్థలు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతాలలో ఒక ప్రత్యేకతను సంతరించుకొని రెవెన్యూ, పోలీసు శాఖలకు గ్రామాలలో చెవులూ -కండ్లుగా పనిచేసేవి. కాలక్రమేణా ఆ వ్యవస్థల్లోని లోపాలు బయటకు రావడంతో కాలగర్భంలో అవి కలిసిపోయాయి. ఎన్.టి.ఆర్ ప్రభుత్వంలో వాటి మీద వేటు వేయడం జరిగిందని బహుళ ప్రచారం జరిగినా, గ్రామాల్లో చాలా మంది ఉద్యోగాల్లంటివి కోల్పోయినా, కాలం చెల్లినా, చెల్లకపోయినా కొన్ని వ్యవస్థలు కనుమరుగుకావడం సహజం. కాలం అలాంటి మార్పులు తెస్తుంది. కొందరు తప్పుపట్టినా ప్రయోజనం లేదు. కానీ ఆ వ్యవస్థలకు బదులుగా మరో ప్రత్యామ్నాయ వ్యవస్థలు పటిష్టంగా ఏర్పాటు చేసుకోకపోవటం వల్లనే భూ విషయాలలో ఇలాంటి అవకతవకలూ, విమర్శలూ, కష్టాలూ, గ్రామసీమల్లోనే కాదు పట్టణ ప్రాంతాల్లో కూడా వెలుగుచూస్తున్నాయి. కొత్తగా రెండు రాష్ట్రాలలో ఏర్పడిన ప్రభుత్వాలు భూములకు సంబంధించిన విషయాలలో పటిష్టమైన నిర్ణయాలు తీసుకొని శాశ్వత రికార్డులు, పొరపొచ్చాలు లేకుండా ఏర్పాటు చేయాలనే



దృఢసంకల్పంతో సన్నాహాలు ఈ మధ్యనే చేస్తున్నాయి. తెలంగాణలో 'ధరణి'కి సంబంధించిన అవకతవకలను తొలగించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నట్లుగా చెపుతున్నది. అందుకోసమే ఒక కమిటీని కోదండ రెడ్డి నాయకత్వంలో సునిల్‌కుమార్ (పూర్వ చీఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్) రేమండ్ పీటర్ (ఐఎయస్ రిటైర్డ్) వారిని మరికొంత మంది సభ్యులతో ఏర్పాటు చేసింది. ధరణి అన్నది తీసేసి భూమాతపేరు పెట్టమని ఆ కమిటీ సలహా ఇచ్చింది. రికార్డు ఆఫ్ రైట్స్ (పట్టాదారు పాస్‌బుక్ 2020 యాక్ట్)ను తొలగించమని కూడా రికమెండ్ చేసింది. కొత్త చట్టం కోసం ఒక ఫ్రేమ్ వర్క్‌ను తయారు చేసి రైతుల హక్కులను కాపాడే విధంగా కొన్ని మార్పులు చేసింది. ధరణికి సంబంధించిన చట్టంలో ఎన్ని అనుకూలమైన అంశాలు ఉన్నా ఫిర్యాదులను స్వీకరించి అవసరమైతే మార్పులు చేయడానికి వీలు కల్పించలేదని ఫిర్యాదుల పరిష్కారానికి ఫీజు కూడా రైతులు చెల్లించాల్సిన స్థితి ఉండటం సరియైనది కాదన్న విమర్శల నేపథ్యంలో ఈ కమిటీ ల్యాండ్ గవర్నెన్స్, లీగల్ సపోర్ట్‌సెల్ ఉండాలని ప్రతిపాదించింది. ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు స్వీకరించే విధానాన్ని (ఫీజు లేకుండా) ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. గ్రామాల్లో ఉండే యువకుల సర్వీసులను ల్యాండ్ రికార్డ్సు, లాండ్ సమస్యలను స్వయంగా వెరిఫై చేసుకోటానికి వినియోగించుకోవచ్చు అన్న రికమండేషన్ చేసింది. గ్రామస్థాయిలో రెవెన్యూ పాలన లేకపోవడంతో కోదండరెడ్డి కమిటీ గ్రామలలోని వ్యక్తులను భూములకు సంబంధించిన విషయాలలో తీసుకోవాల్సిన చర్యల విషయంలో వినియోగించుకోవచ్చన్న సూచన కూడా చేయడం గమనార్హం. ఎన్ని చెప్పినా క్షేత్రస్థాయిలో రైతులూ, భూములున్నవారు సంతృప్తిపడే పాలన సాగిస్తేనే, ఆహారధాన్యాల ఉత్పత్తి, ఇబ్బందులులేని విధంగా సంతృప్తికరంగా జరుగుతుంది. భూముల విషయాలలో రకరకాల విధాన మార్పులతో ఏ భూమి ఎవరిదో, తమకు సర్వహక్కులు ఉన్నా ఎందుకు చెందకుండా పోతున్నదో అని గ్రామస్థులు తికమక పడుతున్నారు. ఈ అయోమయ పరిస్థితుల నుంచి ఎవరి హక్కులు వారికి కల్పించినప్పుడే, ఉన్న హక్కులను తొలగించకుండా ఉన్నప్పుడే, ఆక్రమణదారులను, అడ్డగోలుగా భూముల మీద కన్నువేసి పెద్ద వారి ప్రాపకంతో అనుభవిస్తున్న మోసకారులను నిజమైన పట్టాదారులకు, భూములను హక్కు రీత్యా సాగుచేస్తున్న వారికి సంతృప్తి కలుగుతుంది. గ్రామస్థాయిలో రికార్డులు సక్రమంగా ఉన్నప్పుడే జిల్లాస్థాయిలోని రికార్డులుగా కూడా ఉంటాయి. కొనుగోలు, అమ్మకాలు భూముల విషయంలో సక్రమ పద్ధతిలో జరుగుతాయి. భూ రిజిస్ట్రేషన్లు తప్పులు లేకుండా ఉంటాయి. పూర్వకాలంలో గ్రామంలో పర్మినెంటు రికార్డుగా తెలంగాణలో ఖాస్రాపహణీ ఉండేది. అది గ్రామస్థులకు నమ్మదగిన రికార్డుగా ఏళ్ల తరబడి ఉన్న విషయం అప్పటి గ్రామస్థులు చెప్పటంలో అతిశయోక్తి లేనేలేదు. మోసగించటం ఆనాటి కాలం వారికి లేకపోవటం వల్ల రికార్డులలో మోసం ఉండకపోయేది. ●

# గంజాయి మత్తులో చిత్తవుతున్న యువత!

మోటె చిరంజీవి

గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తు అవుతోంది. పట్టణ, మండల సరిహద్దు గ్రామాలతోపాటు గ్రామాల్లోని శివారు ప్రాంతాలు, పడావుపడిన భూముల్లో, పాడుపడ్డ బావులసమీపాల్లో చెరువు గట్టులవద్ద అడ్డాలుగామార్చుకుని గంజాయి, బోనోఫిక్స్ ఇతర మత్తు పదార్థాలను సేవిస్తున్నారు మత్తు ప్రేమికులు. వాట్సాప్‌లో ప్రత్యేక గ్రూపులు క్రియేట్ చేసుకొని సమాచారాన్ని చేరవేసుకుంటున్నారు. చదువుకున్న, ఉద్యోగంచేస్తున్న యువకులే లక్ష్యంగా దందా చేస్తున్నారు. ముందు ఉచితంగా అలవాటు చేసి ఆ రొంపలోకి దింపుతున్నారు. గంజాయి ఆశచూపి విద్యార్థులు, యువతీ యువకులు లక్ష్యంగా వలవేస్తున్నారు. ముందుగా కళాశాలల్లో ఇద్దరు ముగ్గురు యువకులకు ఉచితంగా అలవాటుచేసి, బానిసలుగా మార్చి, మిగతా వారికి వీరితో సరఫరా చేయిస్తున్నట్లు సమాచారం. పట్టణాల్లో పోలీసుల నిఘా అధికంగా ఉండటం వల్ల పచ్చని పల్లె వైపు పరుగులు తీస్తున్నారు. తల్లిదండ్రులు బయటకు చెప్పుకోలేక కుమిలిపోతున్న సంఘటనలు కనపడుతున్నాయి. పాఠశాల, కళాశాలల్లో ఇది ఎక్కువైంది. మత్తులో యువకులు ఓవర్‌స్పీడ్‌తో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతుంది. చిన్నతనంలోనే కుటుంబానికి శోకాన్నిమిగులుస్తున్నారు. గంజాయి మాఫియా ఇంటర్, డిగ్రీ, బి.టెక్, పి.జి విద్యార్థులే లక్ష్యంగా కొన్ని గ్రామాలను, గ్రామ శివారులో ఉన్న గుట్టలను, అడ్డాగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులు పోలీసులకు నిత్యం ఏదో ఒకచోట పట్టుబడుతున్నారు. ఈ విధంగా పట్టుబడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్‌లోని తంబాకును దులిపేసి దాని స్థానంలో గంజాయిని నింపుకొని దమ్ములాగిస్తూ హుక్కా తరహాలో యువకులకు అలవాటు చేసుకున్నారు. మత్తుకు అలవాటు పడిపోయిన యువకులు నేరాలకు అలవాటుపడిపోతున్నారు. గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తుఅవుతోంది. యువత లక్ష్యాన్ని మరిచి మత్తులో సులువుగా సంపాదించేందుకు మత్తు పదార్థాల వ్యక్తులుగా మారుతున్నారు. సరదాగా ప్రారంభమైన అలవాటుగా మారి అనేక నేరాలకు తెగబడుతున్నారు. ఇటీవల జరుగుతున్న చాలా నేరాలకు ఈ మధ్య ప్రధాన కారణం. దీంతోనే యువత గొడవలు, కొట్లాటలకు ఎగపడుతున్నారు. పాన్‌షాపులు, హోటళ్లు, ఐస్‌క్రీమ్ షాపులు, సోడబండ్లు, ఆటో అడ్డాల వద్ద గంజాయి విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నాయనేది నిర్వివాదాంశం. సిగరెట్, పాన్ మసాలా, చాక్లెట్ వంటి వివిధ రూపాల్లో లభిస్తుందని యువత మత్తులో బానిసలుగా మారడమే కాకుండా ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. పేదవాళ్లు, కార్మికుల సంగతి పక్కన పెడితే రిసార్టులు, ఫామ్‌హౌస్‌లు, క్లబ్బులలో కూడా గంజాయి వినియోగం సాగుతుందని వినికిడి. గంజాయి మెదడుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఎక్కువ మోతాదులో తీసుకుంటే మెదడు సరిగ్గా పని చేయడం మానేస్తుంది. అతిగా గంజాయి తీసుకున్న వారు దృష్టిని కోల్పోవడం ప్రారంభమవుతుంది. అలాగే రక్తపోటు కూడా పెరుగుతుంది. దీంతో గుండెపోటు వచ్చే ప్రమాదాలు కూడా ఉన్నాయంటున్నారు వైద్యనిపుణులు. కళ్లుఎర్రగా కనిపించడం ప్రారంభిస్తాయి. శ్వాసకోశ సమస్యలు పెరిగేప్రమాదం కూడా ఉంది. ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూ మత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిసౌవుతుంది. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. తొలి దశలో గుర్తించలేని తల్లిదండ్రులు ఆలస్యంగా తెలుసుకొని తమ పిల్లలకు కౌన్సిలింగ్‌లు ఇప్పిస్తూ మామూలుస్థితికి తీసుకొచ్చేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. యువత పక్కదారిపడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులున్నాయి. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. కాలేజీలకు వెళ్తున్నారాలేదా, ఎవరితో తిరుగుతున్నారు. ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృష్టిసారించాలి. లేదంటే పిల్లల భవిష్యత్తు పాడైపోతుందని వైద్యులు పేర్కొంటున్నారు. పిల్లలప్రవర్తనలో ఏమాత్రంతేడా కనిపించినా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి. మత్తుపదార్థాల వినియోగం దేశభవిష్యత్తుకే పెను సవాల్‌విసురుతున్న నేపథ్యంలో గంజాయి స్మగ్లర్లపై, విక్రయదారులపై, వినియోగదారులపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలి. ●

# ప్రజావాక్కు



## దర్యాప్తునకు కాల పరిమితి ఉందా?

తిరుమల లడ్డులోకల్తీ నెయ్యికలిసిన ఆరోపణలపై సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి చేత దర్యాప్తు చేయించాలని వైవీ సుబ్బారెడ్డిగారు సుప్రీంకోర్టుకి వెళ్లారు. ఇప్పుడు ఆయన విజ్ఞప్తిని కాదని సుప్రీంకోర్టు వేరే సిట్ బృందాన్ని నియమించింది. అంటే సుబ్బారెడ్డి అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చినట్లే. అయితే ఈ దర్యాప్తుకి కాల పరిమితి లేదు? సి.బి.ఐ పర్యవేక్షణ అంటే ఎప్పటికి ముగుస్తుందో ఎవరికీ తెలియదు. రెండవది కోర్టులను రాజకీయవేదికలను చేయవద్దని న్యాయమూర్తి వ్యాఖ్యానం. అసలు ఈమధ్యకాలంలో కొంత మంది న్యాయమూర్తుల వ్యాఖ్యానాల్లోనే రాజకీయ రంగు, రుచి, వాసన చోటు చేసుకుంటున్నాయి. ఇది గొంగటో తింటూ వెంట్రుకలు ఏరుకుంటున్న చందమే.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## సుప్రీం నిర్ణయం హర్షణీయం

ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ఆరాధించే ప్రసిద్ధ హిందూ ధార్మిక క్షేత్రం తిరుమల శ్రీవారిదేవస్థానంలో ఇటీవల కాలంలో జరుగుతున్న వివిధ పరిణామాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం నిశితంగా పరిశీలిస్తోంది. స్వామివారికి సమర్పణ చేసే నైవేద్యాలలో అలాగే భక్తులకు ప్రసాదంగా ఇచ్చే లడ్డు తయారీలో జంతు అవశేషాలతో కూడిన కల్తీ నెయ్యి వాడుతున్నారన్న ఆరోపణలు వ్యాప్తిలోకి రావడం ద్వారా కోట్లాది మంది భక్తులమనోభావాలను ప్రభావితం చేయడంతో పాటు రాజకీయంగా పరస్పరఆరోపణలతో కేసు సుప్రీం కోర్టు చేరింది. ఈ క్రమంలో కల్తీ వివాదంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సిబిఐ డైరెక్టర్ ప్రవీణ్‌సూద్ పర్యవేక్షణలో ఐదుగురు కేంద్ర, రాష్ట్ర అధికారులతో కూడిన స్వతంత్ర దర్యాప్తు బృందం ద్వారా పూర్తిస్థాయి విచారణ చేసి నివేదికను అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## విస్తరిస్తున్న కల్తీ ఆహారం

కొన్ని హోటల్స్‌లోని వాళ్లు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాల కోసం నాసిరకం సరుకులను వినియోగిస్తున్నారు. పసుపు, కారంలో హానికర కృత్రిమ రంగులను కలుపుతున్నారు. రోజులతరబడి ఫ్రిజ్‌లో నిల్వఉంచినమాంసాహారాన్ని వినియోగదారులు అడిగిన వెంటనే వేడి చేసి వడ్డిస్తున్నారు. దాంతోప్రజలుఅనారోగ్యంపాలవుతున్నారు.

-ఎం.రాగిణిరెడ్డి, కామారెడ్డి

## జైళ్లలో కుల సంకెళ్లు సిగ్గుచేటు

దేశంలోని జైళ్లలో కులవివక్ష కొనసాగడం దౌర్భాగ్యం. ఖైదీలకు కులాల వారీగా పనుల అప్పగింత, వసతి ఏర్పాటు నేటికీ అధికారికంగా కొనసాగుతుందని తెలిసినప్పుడు నవ్వాలో, ఏడవాలోతెలియనిస్థితి. పౌరులంతా సమానమేనంటూ రాజ్యాంగం రాసుకొని దశాబ్దాలైనా ఈ విషసంస్కృతి ప్రభుత్వ ఆధ్వర్యంలోనేనడిచిపోవడం, సభ్యసమాజం దృష్టిసోకకపోవడం అనారోగ్యకరమైనవింత. నేడు సుప్రీంకోర్టు అన్నిరాష్ట్రాలకూ, కేంద్రానికి ఈ విపరీత పోకడ కొనసాగరాదని, అందుకు అవసరమైన మార్పుల్ని జైలు మాన్యువల్స్‌లో ప్రవేశపెట్టాలని తాఖీదు నివ్వడం అభినందనీయం. జైలు గోడల మధ్య జరిగే కుల వివక్ష దృష్టికి వస్తే, దాన్ని విచారణకు అర్హమైన కేసుగా పరిగణించాలని కోర్టులకు, అధికారయంత్రాంగానికి సూచించడం మంచి పరిణామం. సమాజం కులరహితంగానో, అన్ని కులాల్ని సమానంగా చూసే స్థితికి చేరడంగానో అయ్యేందుకు చాలా దూరం, కాలం పడుతుంది. అంత బలమైన వ్యవస్థను మార్చడానికి ఎన్నో మార్పులు సంస్కరణలు కావాలి.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం, విజయనగరం

## ఎంపిల చొరవ అభినందనీయం

రాష్ట్రంలో వివిధ రైల్వే ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయడానికి రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్‌తో జరిగిన సమావేశంలో గట్టిగా కోరడం, అందుకు ఆయన సానుకూలంగా స్పందించడం సంతోషదాయకం. అలాగే విజయవాడ నగరానికి బుడమేరు వరద తాకిడికి కూడా రైల్వే వారు చేపట్టిన అనేక నిర్మాణాలు కారణం అనిచెప్పాలి. ఇప్పుడు రాయనపాడు, గుణదల రైల్వేస్టేషన్లను అభివృద్ధిచేయటం తో సమస్య మరింత జటిలం కానుంది

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## పశువుల ఆకలితీర్చే పథకం

వీధిశునకాల ఆకలి, దప్పికలను తీర్చే దిశగా బృహత్ బెంగళూరు మహానగర పాలికే నగరంలో పాలికె ఆహార పథకానికి శ్రీకారం చుట్టారు. పాలికె పశుసంవర్థక విభాగంలో భాగంగా పెరుగన్నం, రొట్టెముక్కలు, బిస్కెట్లు మంచినీరు అవసరమైన ప్రాంతాల్లో గ్రామసింహాలకు అందించే విధంగా పాలికె ప్రణాళికలు రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ఆకలి బాధతో మనుషులపై దాడికి కుక్కలు ఏమాత్రం వెనుకాడడం లేదు. దీంతో ఇతరజీవాలు, పక్షులు కూడా లబ్ధిపొందుతాయి.

-ఆర్ వెంకటేష్ చరన్, బెంగళూరు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# సాంకేతికతే మహిళల పట్ల శాపమవుతోందా?



డాక్టర్ నీలం సంపత్

నిన్నటికి నిన్న సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన బెంగుళూర్ నగరంలో ఓ ఫ్యాషన్ ఫ్యాక్టరీలో తనతో పాటు ఉద్యోగం చేస్తూ, తనతో సహజీవనం చేస్తున్న తోటి ఉద్యోగినిని మరొకరితో సన్నిహితంగా ఉంటుందన్న అనుమానంతో 59 ముక్కలుగా నరికి రిఫ్రిజిరేటర్‌లో దాచిపెట్టిన వైనం సభ్య సమాజాన్ని భయంతో ఉలిక్కిపడేలా చేసింది. ఈ తరహా అత్యంత భయంకరమైన, అతి హేయమైన ఘటనలు గత కొన్నిసంవత్సరాలుగా మనదేశంలోని వివిధ నగరాలలో మళ్లీమళ్లీ జరుగుతున్న వైనం బహిరంగ రహస్యమే. ఢిల్లీ నగరంలో శ్రద్ధా వాకర్, ఆఫ్తాబ్‌ల నాలుగేళ్ల సహజీవనం వారికి నిండు నూరేళ్ల పాటు కలిసి జీవించే అవకాశాన్నివ్వకపోగా వారి బంధాన్నిశాశ్వతం చేసుకుందామని కోరినందుకే ఆమె 35 ముక్కలుగా నరకబడింది. అది మరిచిపోక ముందే ముంబాయి నగరంలో మరో ప్రియుడు తనతో సహజీవనం చేస్తున్న ప్రియురాలిని 20 ముక్కలుగా నరికి కుక్కర్‌లో ఉడికించి ముంబాయి నగరంలోని వివిధ ప్రాంతాలలో వెదజల్లాడు. తెలంగాణ రాష్ట్రంలో ఓ వివాహితయైన భక్తురాలు గుడి పూజారితో ప్రేమాయణం నడిపి పెళ్లి చేసుకుందామని ప్రతిపాదన చేసినందుకే అత్యంత కిరాతకంగా హత్య చేయబడి మ్యాన్‌హోల్‌లో సమాధి చేయబడింది. హైదరాబాద్ నగరంలోనే ముగ్గురి మధ్య జరిగిన ట్రయాంగిల్ లవ్‌స్టోరీలో తన స్నేహితుడు తన ప్రియురాలితో చనువుగా వుంటున్నాడనే అక్కసుతో తన స్నేహితుని హత్యచేసి ఆయన గుండెను వేరుచేసి దానినివాట్సాప్ ద్వారా తన ప్రియురాలికి పంపిన వైనం గుండెల్ని జలదరింప జేసింది. ఇలా ప్రేమలు, సహజీవనాలు మనుషులను మానవీయ విలువలు గల మనుషులుగా తీర్చిదిద్దకుండా వారిని మృగాలుగా మారుస్తూ మనుషులే సాటి మనుషులను జంతువుల కన్నా హీనంగా కత్తికో కండగా నరుకుతున్న వైనం తలపండిన సైకాలజిస్టులకే వెన్నులో చలి పుట్టిస్తోంది. వివిధ కారణాలతో పోలీసు స్టేషన్ల గడపదొక్కిన అత్యంత భయంకరమైన హత్యలతో పాటు పోలీసుశాఖ మిస్సింగ్ కేసులుగా నమోదు చేసిన హత్యలు మరెన్నో ఊహిస్తేనే ఒళ్లు జలదరిస్తోంది. ఈ నేపథ్యంలో దేశంలో మహిళలకు లివింగ్ రిలేషన్‌షిప్ భావనతో రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కుకు భంగం కలిగిస్తూ వారిని శవాలుగా మారుస్తూ ముక్కలు, ముక్కలుగా నరకబడేలా చేస్తున్న వైనాన్ని చట్టాలు, ప్రభుత్వాలు సంఘటనలు జరిగిన తర్వాత పోస్ట్ మార్టమ్ రిపోర్ట్‌తో పొద్దుగడుపుతున్నాయని మహిళా హక్కుల కార్యకర్తలు, బుద్ధిజీవులనుకుంటున్నారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై దేశంలో స్త్రీలను దేవతలుగా ఆరాధిస్తాం. మన దేశ వివాహ వ్యవస్థ సుదృఢమైనదే కాదు, మొత్తం ప్రపంచానికే ఆదర్శమైందంటూ తమను తాము దైవాంశ సంభూతులుగా అభివర్ణించుకుంటున్న పాలకులు దిక్కులు పిక్కటిల్లేలా ఘోషిస్తున్న వేళ వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో వేల లక్షల సంవత్సరాలుగా స్త్రీపురుషుల దాంపత్యానికి మూలంగా కొనసాగుతున్న భిన్నకులాలు, మతాలకు సంబంధించిన మనదేశ వైవాహిక సంబంధిత ఆచారాలూ, సంప్రదాయాలూ, సామాజిక కట్టుబాట్లపై చీకటి తెరలు కమ్ముకుంటున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచీకరణ ప్రభావంతో ప్రాచ్య, పాశ్చాత్య సంస్కృతుల మోజులో పడి వైవాహిక బంధంతో సంబంధం లేకుండానే వయోజనులైన స్త్రీ, పురుషులు సహజీవనం చేయొచ్చనే వెసులుబాటు వైపు యువతీయువకులు మొగ్గు చూపుతున్నారు. దీనికి కారణం ఉన్నత చదువులతో పాటు ఉద్యోగాల లభ్యత, తద్వారా సమకూరుతున్న ఆర్థిక స్వావలంబనల ఫలితంగా తల్లిదండ్రుల తోడ్పాటు లేకుండానే



తమ కాళ్లపై తాము నిలబడి స్వతంత్రంగానే జీవనాన్ని గడపవచ్చనే ధీమా కూడా ఓ కారణం కావచ్చనే సామాజిక వేత్తల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. సినిమా, క్రీడ, రాజకీయ రంగాలతో పాటు సంపన్న వర్గాలకు చెందిన సెలబ్రిటీలలో రోజు, రోజూ లివింగ్ రిలేషన్‌షిప్ కల్చర్ పెచ్చుమీరుతోంది. వైవాహికబంధంతో ఒకటైతే విడాకులు తీసుకోవడానికి కోట్లరూపాయల్లో భరణం చెల్లించాల్సి వస్తుందనే భయమో, లేదా తమ అభిరుచి మారినప్పుడు ఓ సాధారణ ఒప్పందంతో సహజీవన భాగస్వామిని సులభంగా వదిలించుకొని మరొకరితో కొత్త జీవనాన్ని కొనసాగించవచ్చనే కోరికనో కాని కారణమేదైనా వారిలో సహజీవనమే ఫ్యాషన్‌గా మారుతోంది. సెలబ్రిటీల జీవితాలకూ, మామూలు మధ్య తరగతుల వ్యక్తుల జీవితాలకూ మధ్యతేడా తెలియని అనేకమంది పెళ్లి కాని యువతీయువకులే కాకుండా సినిమాలూ, సీరియల్స్‌లో అత్యంతసాధారణంగా కనపడే సహజీవన సంఘటనల చేత ప్రేరేపించబడుతున్న వివాహితుల్లో సైతం కొంతమంది సహజీవన ఊబిలో పడి కిరాతకుల్లాంటి మానవ మృగాల చేతుల్లోబడి ముక్కలు, ముక్కలుగా నరకబడుతున్న వైనంతో ఒళ్లు గగుర్పొడుస్తోంది. ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే సమాజం కూడా ఇష్టంగానో, అయిష్టంగానో కాని దాన్ని ఆదరించి అక్కున చేర్చుకుంటోంది. నాగరికత పరిణామ క్రమంలో ఇదో గొప్పసానుకూల, ప్రగతిశీలసామాజిక మార్పుగా భావిస్తూ చట్టాల సవరణ జరుగుతోంది. వాటికి అనుగుణంగా అంతర్జాతీయ ఒత్తిళ్ల పొత్తిళ్ల నేపథ్యంలో న్యాయస్థానాలు సైతం సదరు సహజీవనాలకు చట్టబద్ధతను ఆపాదించడంతో పాటు వారిసంతానానికి సైతం వారసత్వపు హక్కులను కానుకగా అందిస్తున్నాయి. ఇంటర్నెట్ అనుసంధానంతో పని చేసే కంప్యూటర్లూ, ల్యాప్‌టాప్‌లూ, మొబైల్ ఫోన్ల లాంటి రకరకాల ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల ద్వారా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, షేర్‌చాట్, స్నాప్‌ఛాట్స్ లాంటి సోషల్ మీడియా వేదికలతో పాటు బుల్లితెర ద్వారా ప్రసారమౌతున్న రకరకాల రియాల్టీ షోలూ, లైవ్ షోలూ, డైరెక్ట్‌గా రిలే అవుతున్న అనేక చిత్రాలూ, వీడియోలు మనుషుల్లో స్వతంత్ర దృక్పథంతోపాటు విచ్చలవిడి లైంగిక ప్రవృత్తిని పెంపొందిస్తున్నాయనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. కుటుంబ పెద్దలు, తల్లిదండ్రుల క్రమశిక్షణకు అందనంత దూరంలో పైచదువులకోసమో, బంగారు భవిష్యత్ గురించి కలలుకంటూ నిర్వర్తిస్తున్న ఒంటరి జీవనానికి అలవాటు పడుతూ కుటుంబ గౌరవాన్ని సామాజిక కట్టుబాట్లను లెక్కజేయకుండా తమలో జనించే కోరికలను తృప్తిపరచుకోవడం కోసమే తాము జీవిస్తామనే స్వతంత్ర దృక్పథాన్ని అలవర్చుకుంటుండడం గమనార్హం. ఈ సుందర ప్రపంచ సృష్టికీ, దాని మనుగడకూ, భవిష్యత్‌కు మూలంగా కొనసాగుతున్న వైవాహిక బంధానికి ప్రత్యామ్నాయంగా ఆచరణలోకివస్తున్న సహజీవనంపై సమగ్రచర్చ జరగాల్సిందే. కుటుంబాలకు సంబంధించిన పెద్దల ప్రత్యక్ష పర్యవేక్షణ, నిరంతర నిఘాతో పాటు సామాజిక సర్వేయలెన్స్‌కు ఏ మాత్రం అవకాశమివ్వని లివింగ్ రిలేషన్‌షిప్ మహిళలను కత్తికో కండగా నరుకుతూ సామాజిక విధ్వంసానికి ఊపిరులూదుతున్న నేపథ్యంలో దానికి అనుమతులనువ్వడం ఆమోదయోగ్యం కాదనే సత్యాన్ని గ్రహించాలి. మితిమీరిన మద్యం, మత్తుపదార్థాల వాడకాన్ని కూకటి వేళ్లతో పెకిలించడానికి అవసరమైన చట్టాలను తయారుచేసి, అమలు పరుస్తూ నేరస్తులను న్యాయస్థానాల ముందుంచే బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తించే పోలీస్‌వ్యవస్థను సృష్టించాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటుతో సత్వరన్యాయ విచారణతో నేరస్తులను శిక్షించడం ద్వారా బాధిత కుటుంబాలకు స్వాంతన చేకూర్చాలి. ఆధునిక సాంకేతికతే వెన్నుదన్నుగా ఇంటర్నెట్ అనుసంధానంతో అశ్లీల వీడియోల వరదలను పారిస్తున్న అన్నిరకాల నెట్ వర్క్‌లను నియంత్రించడానికి ప్రభుత్వమే ఓ శాశ్వత రెగ్యులేటరీ వ్యవస్థను ఏర్పాటుచేయాలి. అశ్లీల వీడియోలను తయారుచేస్తూ సమాజంలో పంపిణీచేస్తున్న వ్యక్తులనూ, వ్యవస్థలనూ పాశ్చాత్య దేశాలలోలాగా కఠినా తికఠినంగా శిక్షించాలి. అన్నింటి కన్నాముందు ఉమ్మడికుటుంబ వ్యవస్థకుఊపిరులూదాలి. తల్లిదండ్రులు తమపిల్లలకు ఉగ్గుపాలతోనే మనుషులు, మనుషులను ప్రేమించే మానవీయవిలువలనురంగరించిపోయాలి. ●

# గాజా మసీదుపై భారీగా ఇజ్రాయెల్ దాడులు

## 24 మంది మృతి



**జెరూసలేం, అక్టోబరు 6:** హెజ్బుల్లా అంతమే లక్ష్యంగా లెబనాన్‌లో ఇజ్రాయెల్ దళాలు భీకర దాడులు చేస్తున్నాయి. మరోవైపు ఆదివారం తెల్లవారుజామున సెంట్రల్ గాజాలో ఓ మసీదుపై ఇజ్రాయెల్ చేసిన దాడిలో 24 మంది మరణించినట్లుగా పాలస్తీనా వైద్య అధికారులు తెలిపారు. మృతులంతా పురుషులేనని వెల్లడించారు. కాగా డెయిర్ అల్-బలాహ్ పట్టణంలోని అల్-అక్సా అమరవీరుల ఆస్పత్రికి సమీపంలో ఉన్న ఈ మసీదులో నిర్వాసితులైన ప్రజలు ఉంటున్నారు. ఆదివారం ఉదయం మసీదుపై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేయడంతో 24 మందిపౌరులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ దాడిపై ఇజ్రాయెల్ ఎటువంటి ప్రకటనా చేయలేదు. ఉత్తర లెబనాన్‌లోని శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హమాస్ అధికారి, ఆతడి కుటుంబ సభ్యులు మరణించారని హమాస్ శనివారం వెల్లడించింది. పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపిన వివరాల ప్రకారం 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లో సంగీత కార్యక్రమంపై హమాస్ దాడితో మొదలైన ఈ యుద్ధంలో ఇప్పటి వరకు గాజాలో దాదాపు 42,000 మంది మరణించారు. యుద్ధం ప్రారంభం నుంచీ హమాస్‌కు ఇరాన్ మద్దతిస్తూ వస్తోంది. ఇటీవల హెజ్బొల్లా కీలక నేతలను హతమార్చడంతోపాటు తమ భూభాగంలో కొంతమంది నేతలను ఇజ్రాయెల్ చంపడంతో స్వయంగా క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఒక్కసారిగా రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దాదాపు 200 క్షిపణులతో తమపై దాడి చేసిన ఇరాన్‌పై భీకరస్థాయిలో విరుచుకుపడతామని శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) ప్రకటించింది. రానున్న ఏడు రోజుల్లో ఈ దాడి జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం వ్యూహరచన జరుగుతోందని ఐడీఎఫ్ వర్గాలు తెలిపాయి.

**ఆయుధ విక్రయాలు నిలిపివేస్తాం : ఫ్రాన్స్**



**టెల్‌అవీవ్, అక్టోబరు 6:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధంలో వేలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది నిరాశ్రయులై వలస వెళ్లారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు ఆయుధ విక్రయాలను నిలిపివేయాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ పిలుపునిచ్చారు. అయితే ఈ నిర్ణయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఖండించారు. ఫ్రాన్స్ అధినేత తీరుపై తీవ్రం ధ్వజమెత్తారు. 'రాజకీయ పరిష్కారమే కీలకమని నేను భావిస్తున్నాను. ఇజ్రాయెల్‌కు ఆయుధ విక్రయాలను ఆపేస్తున్నాం. కాల్పుల విరమణ పిలుపును పట్టించుకోవడం లేదు. ఇది ఇజ్రాయెల్ పొరపాటు.. దాని భద్రతపై కూడా ప్రభావం చూపుతుందనుకుంటున్నా. యుద్ధం విద్వేషాలకు దారి తీసింది. లెబనాన్ మరో గాజాలా మారకూడదు' అని మెక్రాన్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా లెబనాన్‌లోని సరిహద్దుల్లో దళాలను పంపాలన్న నెతన్యాహు నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు. ఈ పరిణామాలపై నెతన్యాహు మండిపడ్డారు. 'ఇరాన్ నేతృత్వంలోని అరాచక శక్తులతో ఇజ్రాయెల్ పోరాడుతున్నందున ప్రపంచం ఇజ్రాయెల్ వైపు నిలవాలి. కానీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ సహా ఇతర పాశ్చాత్య నాయకులు ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరాపై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు. ఇరాన్ హెజ్‌బొల్లా, హమాస్, హూతీపై ఆయుధ నిషేధం విధిస్తుందా? అక్టోబరు 7 నాటి దాడుల్లో వేలమంది ఇజ్రాయెలీలు మరణించారు. అక్టోబరు 7నాటి దాడి కంటే పెద్ద మారణకాండను ఉత్తర సరిహద్దుల్లో హెజ్‌బొల్లా ప్లాన్ చేసింది. ఈ పాశ్చాత్య దేశాలు మద్దతుగా నిలిచినా.. లేకున్నా ఇజ్రాయెల్ ఈ యుద్ధం గెలిచే వరకు పోరాడుతుంది' అని నెతన్యాహు ఓ విడియోలో పేర్కొన్నారు.

**ఏడు యుద్ధరంగాల్లో పోరాటం**

తమ దేశం ప్రస్తుతం ఏడు యుద్ధరంగాల్లో పోరాడుతోందని నెతన్యాహు తెలిపారు. 'ఇజ్రాయెల్ ప్రస్తుతం ఏడు చోట్ల శత్రువులకు వ్యతిరేకంగా పోరాడుతోంది. గాజాలో హమాస్‌తోపాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, యెమెన్‌లోని హౌతీలు, వెస్ట్ బ్యాంకులోని ఉగ్రమూకలు, ఇరాక్, సిరియాలోని మిలిషియాలు, ఇరాన్ నుంచి తనను తాను రక్షించుకుంటోంది' అని చెప్పారు.

# భోపాల్‌లో రూ.1800 కోట్ల డ్రగ్స్ పట్టివేత

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** మధ్యప్రదేశ్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. రాజధాని నగరం భోపాల్ సమీపంలోని ఒక ఫ్యాక్టరీలో రూ.1800 కోట్లకుపైగా విలువైన మాదకద్రవ్యాలను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టుచేసారు. ఈ విషయాన్ని గుజరాత్ హోం శాఖ సహాయక మంత్రి హర్షసంఘవి వెల్లడించారు. భోపాల్ సమీపంలోని ఒక ఫ్యాక్టరీలో మాదకద్రవ్యాలు తయారుచేస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీనితో గుజరాత్ ఎటిఎస్ ఢిల్లీకిచెందిన ఎన్‌సిబి సంయుక్తంగా ప్రత్యేక ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఎండిఎం డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. వీటివిలువ సుమారు రూ.1800 కోట్లకుపైగా ఉంటుందని అంచనా. ఫ్యాక్టరీలో మరింత ముడి సరుకును స్వాధీనంచేసుకున్నారు. దీంతోపాటు ఇద్దరు నిందితులను అరెస్టుచేసినట్లు సహాయక మంత్రి హర్షసంఘవి ఎక్స్‌వేదికగా తెలిపారు.



ఎటిఎస్, ఎన్సీబి సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్ విజయవంతమైంది. ఆరోగ్యకర సమాజం కోసం అధికారులు ఎంతోశ్రమిస్తున్నారు. భారత్‌ను సురక్షితంగా ఉంచేందుకు నిర్విరామంగా శ్రమిస్తామని అన్నారు. ఈభారీ రాకెట్ బగ్రోడా ఇండస్ట్రియల్ ఏరియాలో నడుస్తోంది. మెఫెడ్రోన్ డ్రగ్స్‌ను భారీ మొత్తంలో గుర్తించడంతో అధికారులు విస్తుపోయారు. 2500 చదరపు అడుగుల ఫ్యాక్టరీ షెడ్‌లో నడుస్తోంది. నంబరు ప్లేట్లు లేకుండా గుజరాత్ ఎటిఎస్ అధికారులు ఆప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఎన్సీబీ కూడా వీరికి సహకరించింది. ఇద్దరు వ్యక్తులు కీలకఅనుమానితులను అరెస్టుచేసారు. సన్యాల్‌ప్రకాష్ బానే అంతకు ముందు 2017లో కూడా అరెస్టు అయ్యాడు. ముంబయిలోని అంబోలిలో అరెస్టు అయిన అతడు ఐదేళ్లపాటు జైలులో ఉన్నతర్వాత అమిత్‌చతుర్వేదిఆధ్వర్యంలో ఒక టీమ్‌ను ఏర్పాటుచేసి అక్రమ డ్రగ్ ఉత్పత్తి కేంద్రం నడిపిస్తున్నాడు. ఆరేడునెలల క్రితమే వీరిద్దరూ బగ్రోడాలో ఒకపారిశ్రామిక షెడ్డును లీజుకు తీసుకున్నారు. ముడిసురుకులు, యంత్రసామగ్రి అన్నింటినీ సమకూర్చుకున్న తర్వాత ఉత్పత్తిని ముమ్మరం చేసారు. రోజుకు 25కిలోల ఎండిని ఫ్యాక్టరీ ఉత్పత్తిచేస్తోంది. ఆతర్వాత రానురాను ఇల్లీగల్‌డ్రగ్స్‌కు ఈ ఫ్యాక్టరీని హబ్‌గా మార్చేసారు.

స్వాధీనం చేసుకున్నయంత్రాల్లో గ్రైండర్లు, మోటార్లు, గ్లాస్‌ఫాస్క్‌లు, హీటర్లు ఇతర సామగ్రిని మొత్తం సీల్‌చేసారు. ఇతర ప్రాంతాలకు సరఫరాచేసే సామర్థ్యంతో ఈ ఫ్యాక్టరీని నడుపుతున్నారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని ఎంతకాలంనుంచి ఈ డ్రగ్ ఉత్పత్తిలో కొనసాగుతున్నారన్న అంశంపై ఇపుడు ఆరా తీస్తున్నారు. వారి ఆర్థిక లావాదేవీలపైనా నజర్ పెట్టారు.



## కడుపులో రెండుకిలోల తలవెంట్రుకలు శస్త్రచికిత్సచేసి తొలగించిన వైద్యులు

**బరేలి, అక్టోబరు 6:** కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్లిన 31 ఏళ్ల మహిళను పరీక్షించిన వైద్యులు విస్తుపోయారు. ఆమె పొట్టలో ఏకంగా రెండుకిలోల తలవెంట్రుకలు కనిపించాయి. ఆపై శస్త్రచికిత్స చేసి తొలగించారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలిలో ఈ సంఘటన జరిగింది. బాధిత మహిళ అరుదైన వ్యాధితో బాధపడుతూ గత 15 ఏళ్లుగా వెంట్రుకలు తింటున్నట్లు గుర్తించారు. చాలాకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న ఆమెట్రైకోలోటోమేనియా అనే అరుదైన రుగ్మతతో బాధపడుతున్నట్లు వైద్యులునిర్ధారించారు. ఈసమస్యతో బాధపడేవారిలో జుత్తు తినాలనే కోరిక బలంగా ఉంటుంది. బరేలిలో ఇలాంటి ఘటన వెలుగుచూడటం గత 25 ఏళ్లలో ఇదే తొలిసారి అని వైద్యులు తెలిపారు. మహిళకు 16 ఏళ్ల ఉన్నప్పటినుంచే ఈ సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. అప్పటినుంచి వెంట్రులకు తింటుండటంతో అవన్నీ కడుపులో పేరుకుపోయి పెద్ద బంతిలా తయారయ్యాయి. ఇవిపేగులు ఇతర అవయవాల పనితీరును దెబ్బతీసింది. పలుమార్లు ఆసుపత్రుల్లో చూపించుకున్నప్పటికీ ఫలితంలేకుండా పోయింది. గత సెప్టెంబరు 22న మరోమారు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ బరేలిలోని మహారాణాప్రతాప్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. అక్కడ ఆమెకు పలుపరీక్షలు నిర్వహించారు. చివరికి ఆమె కడుపులో తలవెంట్రుకలు ఉండటం గుర్తించి శస్త్రచికిత్స చేసి తొలగించారు. ప్రస్తుతం ఆమెను ఆసుపత్రినుంచి డిశ్చార్జిచేసామని ఆమెకు సైకలాజికల్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

## బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని మాజీ ప్రియుడిపై యాసిడ్ దాడి

**అలిఘర్(యుపి), అక్టోబరు 6:** మాజీప్రియుడు తనను పదేపదే బ్లాక్‌మెయిల్ చేస్తు, బెదిరిస్తుండటంతో భరించలేని ఒక మహిళ ఆతడిపై ఏకంగా యాసిడ్‌పోసింది. ఒక రెస్టారెంట్‌లో ఈ దాడి చేసినట్లు తేలింది. ప్రస్తుతం ఆ మహిళ పోలీ సుల కస్టడీలో ఉంటే బాధిత యువకుడు మాత్రం ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. అంతకుముందే ఆతడితో పరిచయం ఉందని అదికాస్తా వివాదాలమయం కావడంతో ఆమె దూరం పెట్టింది. దీనితో గత పరిచయాలను సాకుగా తీసుకుని బ్లాక్‌మెయిల్ చేస్తుండటంతో ముగింపు చెప్పాలని భావించింది. రెస్టారెంట్‌కురావాలని మాజీ ప్రియుడు చెప్పడంతో ఒక సీసాలో యాసిడ్‌ను తీసుకని వెళ్లింది. వాగ్వాదం పెరిగిన తరుణంలోనే ఆ మహిళ ఆతడి ముఖంపై యాసిడ్‌పోసింది. దీనితో తీవ్రస్థాయిలో కాలిన గాయాలయ్యాయి. ప్రత్యేకించి మోచేతిపై ఎక్కువ అయ్యాయి. వెంటనే ఆతడి షర్టును తొలగించి రెస్టారెంట్ నుంచి పరారయ్యాడు.

# ట్రంప్ ప్రచారసభలో ఎలాన్ మస్క్ ప్రత్యక్షం

**పెన్సిల్వేనియా, అక్టోబరు 6:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు వచ్చేనెలలో జరగనున్నాయి. గత జులైలో పెన్సిల్వేనియా ప్రచారసభలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పై కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన అదే ప్రాంతంలో మరో ప్రచారసభ నిర్వహించారు. ఈ సభకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ హాజరయ్యారు. కాల్పుల సమయంలో మృతి చెందిన వ్యక్తికి ట్రంప్ సంతాపం తెలిపారు. మా ఉద్యమాన్ని ఎవ్వరూ ఆపలేరు. ఆస్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. అని నిందితుడి ఉద్దేశిస్తూ ట్రంప్ తన ప్రసంగం కొనసాగించారు. ట్రంప్‌కు మద్దతుగా హాజరైనవారంతా టోపీలు ధరించారు. ఎలాన్‌మస్క్ అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్‌ట్రంప్‌కు మద్దతిస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్‌ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొనడం ఇదే తొలిసారి. అమెరికాలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ట్రంప్ తప్పక గెలవాలి. ఈ ఎన్నికలు అత్యంత ముఖ్యమైనవి. ఆయన విజయం సాధించకపోతే డెమొక్రాట్లు చట్టవిరుద్ధమైన చర్యలను అమలుచేస్తారు. ఫలితంగా స్వింగ్‌స్టేట్స్ కనుమరుగయిపోతాయని కాలిఫోర్నియాలోలాగనే అమెరికాలో కూడా ఒకే పార్టీరాజ్యమేలుతుందని మస్క్ విమర్శలు గుప్పించారు. ఈ ఏడాది జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూక్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులుజరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్‌కుడిచెవిపైభాగంనుంచి తూటా



దూసుకువెళ్లింది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. తనపై కాల్పులుజరిగిన చోటే ప్రచారసభలో పాల్గొంటానని ట్రంప్ ఇటీవల ఎక్స్‌లో పోస్టుపెట్టారు. మీకు మద్దతుగా నేను కూడా పాల్గొంటానని ఎలాన్ మస్క్ అదే ఎక్స్‌పోస్టులో జవాబిచ్చారు.

# కెనడాలో భారత్ విద్యార్థుల పార్ట్ టైం జాబ్ కష్టాలు

## చిన్న ఉద్యోగాలకు కూడా భారీగా క్యూలైన్‌లు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** కెనడాలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ చిన్నపాటి ఉద్యోగాలు చేస్తూ ఆ తరువాత చదువు అయిపోయాక అక్కడే కొంతకాలం వుండి, అక్కడి నుంచి అమెరికాకు వెళ్లి సెటిల్ అవుదామని భావించే భారత విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. కెనడాలో ఎంఎస్ చదివేం దుకు వెళుతున్న భారత విద్యార్థులకు వారంలో నాలుగు నుంచి ఐదు రోజుల పాటు కొన్ని గంటల వరకు పార్ట్ టైం జాబ్ చేసుకునేందుకు అవకాశం వుంది. ఈ పార్ట్ టైం ఉద్యోగాల కోసం ప్ర స్తుతం గతంలో ఎన్నడూ లేనంతగా డిమాండ్ ఏర్పడింది. ఈ ఉద్యోగాల కోసం స్థానికులతో పాటు భారత విద్యార్థులు పోటీ పడాల్సి వస్తోంది. కెనడాలోని బ్రాంప్టన్ సిటీలో కొత్తగా ప్రారంభించిన ఓ రెస్టారెంట్‌లో వెయిటర్లు, సర్వర్లు కావాలని స్థానిక మీడియాలో ప్రకటన రాగా దీనికి అనూహ్య స్పం దన వచ్చింది. కేవలం 20 ఉద్యోగాల కోసం మూడు వేల మంది రెస్టారెంట్ ముందు బారులు తీరా రు. ఇందులో రెండు వేల మంది స్థానికులు కాగా వెయ్యి మంది భారత విద్యార్థులు వున్నారని స్థానిక మీడియాలో ఓ కథనం వచ్చింది. ఇదే సమయంలో వీడియో కూడా వచ్చింది. కెనడాలో చదువుకుంటూ పార్ట్ టైం జాబ్ చేయాలని భావించే భారత విద్యార్థు లకు ఇది ఆశనిపాతంగా చెప్పాలి. కెనడాలో ఉన్నత విద్య అభ్యసించేందుకు వచ్చే విదేశీ విద్యార్థుల కోటాను ఇటీవల ఆ దేశ సర్కారు తగ్గించడం తెలిసిందే. ఇదే సమ యంలో ఫీజులను కూడా భారీగా పెంచింది. ఇవి కూడా కెనడాలో పై చదువులు చదువు కోవాలనుకునే వారికి ఇబ్బందికరంగా మారింది. ఇంతకు ముందు అమెరికా లో ఉన్నత చదువు చదివి ఆ తరువాత అక్కడే ఉద్యోగాలు చేస్తూ ఆ దేశంలోనే స్థిరపడ్డ భారతీయులు ఎందరో వున్నారు. ఆ తరువాత అమెరికాలో పరిస్థితులు మారాక కెనడాకు వెళ్లి కొంత కలం అక్కడ వుండి ఆ తరువాత పొరుగు దేశమైన అమెరికాకు ఏదో రకంగా వెళ్లి స్థిరపడిన వారు కూడా వున్నారు. అయితే ప్రస్తుతం అమెరికా సంగతి ఎలా వున్నా కెనడా పరిస్థితులు మాత్రం దారుణంగా మారుతున్నాయని అక్కడ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న భారత విద్యార్థులు చెబుతున్నారు. రాబోయే కా లంలో కెనడాలో ఉన్నత విద్య చదవాలనుకునే వారు కేవలం చదువు కోసమే వెళ్లడం మంచిదని, ఆ దేశంలో స్థిరపడాలనే ఆలోచన మానుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

# ప్రతిఘటించిందనే చంపేసా

## బాలిక హత్యకేసులో నిందితుడి అంగీకారం

**కోల్‌కత్తా, అక్టోబరు 6:** పశ్చిమబెంగాల్‌లో 11 ఏళ్ల బాలిక దారుణ హత్య తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైంది. ట్యూషన్‌క్లాస్‌కి వెళ్లి వస్తున్న బాలికను కిడ్నాప్‌చేసి హత్యచేసి పొలాల్లో శవాన్ని పారేసారు. ఈ ఘటన దక్షిణ్ 24 పరగణాల జిల్లాలో జరిగింది. కోల్‌కత్తాడైనీ డాక్టర్ హత్యాచార ఘటన మరవకముందే ఈదారుణంతో స్థానికంగా తీవ్రనిరసనలకు హింసాత్మక సంఘటనలకు కారణమైంది. ఈకేసులో అరెస్టు అయిన ప్రధాన నిందితుడు మోస్తకిన్ సర్దార్ బాలికను తానే హత్యచేసినట్లు అంగీకరించాడు. అత్యాచారంచేసేందుకు ప్రయత్నించానని అయితే బాలిక ప్రతిఘటించడంతో ఆమెను చంపేసినట్లు తెలిపాడు. మృతదేహాన్ని సమీపంలోని కాలువలో పారేసినట్లు పోలీసులకు చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హత్యకేసు నమోదుచేసిన పోలీసులు బాలిక పోస్టుమార్టం నివేదికకోసం ఎదురుచూస్తున్నారు. రెండురోజులక్రితం ట్యూషన్‌ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న బాలికను సర్దార్ కిడ్నాప్‌చేసాడు. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారంచేసేందుకు యత్నించాడు. ఆతర్వాత



బాలికను చంపేసాడు. హత్య తర్వాత సర్దార్ ఇంటికి తిరిగి వచ్చి రాత్రిబోజనంచేసి నిద్రపోయాడు. నేరంచేసినందుకు నిందితుడు ఎంతమాత్రం పశ్చాత్తాపం లేదని పోలీసులు చెప్పారు. బాలిక స్నేహితుల సమాచారంతో నిందితుడు మోస్తకిన్ సర్దార్‌ని అరెస్టుచేసారు. చాలారోజులుగా నిందితుడు బాలికతో స్నేహంకోసంట్రైచేస్తున్నాడని, ఆమెకు ఐస్‌క్రీమ్ ఆఫర్ చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ హత్యతో స్థానికంగా జిల్లాలో నిరసనలు చెలరేగాయి. పోలీసులు సక్రమంగా విచారించకపోవడంతో తనకూతురు మృతిచెందిందని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. ఆమెపై అత్యాచారం చేసి హత్యచేసినట్లు కుటుంబీకులతోపాటు బిజెపి ఆరోపిస్తోంది. వందలాదిమంది స్థానికులు పోలీస్ ఔట్‌పోస్టును తగలబెట్టారు. పోలీసులపై రాళ్లు రువ్వారు. మరోవైపు సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. వమిళా నిరసనకారులు లాఠీలు, చీపుర్లు, ఆయుధాలతోనిరసన తెలిపారు.



# ఐదురోజుల పర్యటనకు భారత్‌కు చేరుకున్న మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్నారు. సతీమణి షాజిదా మొహ్మద్‌తో కలిసి ఢిల్లీ విమానాశ్రయంలో దిగారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానిమంత్రి నరేంద్రమోడీతోపాటు ఇతర సీనియర్ ఉన్నతాధికారులతో భేటీ కానున్నారు. మాల్దీవుల అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ద్వైపాక్షిక చర్చల కోసం ఆయన భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

# జార్ఖండ్ మాజీ సిఎం చంపయ్ సోరెన్‌కు అస్వస్థత



**రాంచీ, అక్టోబరు 6:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ అస్వస్థతకు గురయ్యారు. దాంతో కుటుంబ సభ్యులు ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. సోరెన్‌కు రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడంతో జంషెడ్‌పూర్‌లోని టాటా మెయిన్ హాస్పిటల్‌లో చేర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని ఆస్పత్రి జిఎం డాక్టర్ సుధీర్‌రాయ్ తెలిపారు. కాగా, ఆస్పత్రిలో చేరిన కారణంగా 'మాంఝి పరగణ మహాసమ్మేళన్'కు నేరుగా వెళ్లలేనని, విడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతానని తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో చంపాయ్ సోరెన్ పేర్కొన్నారు. జెఎంఎం చీఫ్, అప్పటి సిఎం హేమంత్ సోరెన్‌ను మనీలాండరింగ్ కేసులో ఇడి అరెస్టు చేయడంతో ఫిబ్రవరి 2న ఆయన జార్ఖండ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఐదు నెలల తర్వాత హేమంత్ సోరెన్ బెయిలుపై విడుదల కావడంతో చంపాయ్‌తో సిఎం పదవికి రాజీనామా చేయించారు. ఈ పరిణామాలతో అసంతృప్తి చెందిన చంపాయ్ సోరెన్ గత ఆగస్టు 30న కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, అసోం సిఎం హిమంత బిశ్వశర్మ, జార్ఖండ్ బిజెపి అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ సమక్షంలో బిజెపిలో చేరారు. 67 యేళ్ల గిరిజన నేత అయిన చంపాయ్ సోరెన్‌కు 'జార్ఖండ్ టైగర్'గా పేరుంది. 1990లో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన పోరాటం చేశారు.



# డబులింజన్ సర్కార్లలో అన్నీ వైఫల్యాలే

**జనతాకీ అదాలత్‌లో అరవింద్‌కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు దేశంలోని 22 ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు ఉచితవిద్యుత్ హామీని అమలుచేస్తే తాను బిజెపి తరపున ప్రచారంచేస్తానని, ప్రధాని నరేంద్రమోడీ అందుకు సిద్ధమేనా అని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ఆదివారం ఢిల్లీలోజ రిగిన జనతాకీ అదాలత్‌పేరిట ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. బిజెపి డబుల్ ఇంజిన్ సర్కార్లు అంతటా విఫలం అయ్యాయని, హర్యానా, జమ్ముకాశ్మీర్‌లలో ఆపార్టీకి ఓటమి ఖాయమని అన్నారు. ఎన్నికలు జరిగిన రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్‌పోల్స్ బిజెపి ఎన్డీయే ఓటమి ఖాయం అనితేల్చేసాయన్నారు. డబులింజిన్ ప్రభుత్వాలు అంటే ద్రవ్యోల్బణం, అవినీతి, నిరుద్యోగమేనంటూ మండిపడ్డారు.

బిజెపి ప్రజా వ్యతిరేకం అని తేల్చేసిన కేజ్రీవాల్ బస్ మార్షల్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్లను తొలగించడంతోపాటు ఢిల్లీలో హోంగార్డుల వేతనాలను నిలిపివేసిం దన్నారు. దేశరాజధానిలో ప్రజాస్వామ్యంలేదని అక్కడ ఎల్జీ రాజ్యం నడుస్తోందని ధ్వజమెత్తారు.

# లడక్‌భవన్‌లో సోనమ్ వాంగ్‌ఛుక్ నిరసనదీక్ష



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** పర్యావరణ వేత్తసోనమ్ వాంగ్‌చుక్ తన అనుచరులతో నిరాహార దీక్షకు శ్రీకారంచుట్టారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో బసచేసిన లడక్‌భవన్ వేదికగా నిరసన ప్రారంభించారు. తొలుత దేశరాజధానిలోని జంతర్ మంతర్ వద్దదీక్షకోసం అనుమతికోరగా పోలీసులు నిరాకరించారు. ఇందుకు సంబంధించిన లేఖను ఎక్స్‌వేదికగా ఆయన పోస్టు చేసారు. ప్రత్యామ్నాయంగా వేదిక లేకపోవడంతో లడక్ భవన్‌లోనే నిరసనకు దిగుతున్నట్లు ఆయనప్రకటించారు. లేహ్ అపెక్స్ బాడీ ఎల్యేబీ, కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్ కెడిఎల నేతృత్వంలో గతనల ఒకటవ తేదీనుంచి లేహ్‌లోని సోనమ్ వాంగ్‌చుక్ ఢిల్లీ చలోపాదయాత్రను మొదలుపెట్టారు. లడక్‌ను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలన్న డిమాండ్‌తో పాదయాత్ర చేపట్టిన వాంగ్‌చుక్ మరికొంతమందిని సోమవారం రాత్రి ఢిల్లీపోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. అనంతరం వారిని విడుదలచేసారు. ప్రస్తుతం వాంగ్‌చుక్‌సహా దాదాపు 18 మంది లడక్‌భవన్ గేటువద్ద నిరసన దీక్షను ప్రారంభించారు.



# వ్యాపారవేత్త ఆచూకీ గల్లంతు

## ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అనుమానం

**మంగళూరు, అక్టోబరు 6:** కర్ణాటకలో ప్రముఖ వ్యాపారవేత్త ఆచూకీ గల్లంతు కావడం కలకలం సృష్టిస్తోంది. మంగుళూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెయిదీన్‌బవ సోదరుడు వ్యాపారవేత్త బిఎం ముంతాజ్ ఆలీ ఆదివారం ఉదయం నుంచి కనిపించకుండా పోయారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆయన ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మంగుళూరు పోలీస్ కమిషనర్ అనుసమ్ అగర్వాల్ మాట్లాడుతూ ఆదివారం తెల్లవారు జామున కులూరు వంతెన సమీపంలో వ్యాపారవేత్తకు చెందిన కారు ఉన్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే ఘటనా స్థలానికిచేరుకున్నా మని, ప్రమాదానికి గురైన బిఎండబ్ల్యు వాహనం బ్రిడ్జివద్ద కనిపించింది. ముంతాజ్ ఆలీ దానిని అక్కడే వదిలేసి పక్కనే ఉన్న నదిలోదూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు సందేహిస్తున్నామని చెప్పారు. ఇదేవిషయమై దర్యాప్తు జరుగుతోందని త్వరలోనే సమగ్ర వివరాలు ప్రకటిస్తామని అన్నారు. తెల్లవారుజామున 3 గంటలకు ముంతాజ్ ఆలీ తన కారులో ఇంటినుంచి బయలుదేరి ఉంటాడని అనుమానిస్తున్నారు. ఐదు గంటలకు కులూరు వంతెన వద్ద ఈప్రమాదం చోటు చేసుకుని ఉండవచ్చని తమ ప్రాథమిక విచారణలో వెల్లడించారు.

అయితే కారు ప్రమాదానికి గురైన విషయం స్పష్టంగా తెలుస్తోందని పోలీ సులు చెప్పడం గమనార్హం. మంగుళూరు సిటీ పోలీసులు ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సిబ్బంది కోస్ట్‌గార్డ్‌తోసహా ఇతర ఏజెన్సీల సాయంతో గాలింపు చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.

**నెట్‌లో వైరల్ అయి బేడీలు వేసిన పోలీసులు**

# బహిరంగ విసర్జన చేయవద్దన్నందుకు తీవ్రంగా దాడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** బహిరంగ ప్రాంతంలో మూత్ర విసర్జన చేయవద్దన్న వ్యక్తిని బైక్‌పై వచ్చి పనిగట్టుకుని తీవ్రంగా కొట్టిన ఆగంతకుడి సంగతి నెట్‌లో వైరల్ అయింది. ఫుట్‌పాత్‌పై నిద్రించిన ఆ వ్యక్తిని గుర్తించిన తర్వాత కర్రతో దాడిచేసాడు. ఆ ప్రాంతంలోని సిసిటివిలో రికార్డయిన విడియోక్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దేశరాజధాని ఢిల్లీలో ఈసంఘటన జరిగింది. గురువారం మోడల్ టౌన్‌ప్రాంతంలోని పార్క్‌వద్ద ఆర్యన్ అనే వ్యక్తి బహిరంగంగా మూత్ర విసర్జన చేయడంపై రాంఫాల్ అభ్యంతరం తెలిపాడు. ఈ సందర్భంగా వారిమధ్య వాగ్వాదంజరిగింది. ఆ తర్వాత ఆర్యన్ తన స్నేహితులతోకలిసి బైక్‌పై ఆప్రాంతానికి వచ్చాడు. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న రాంపాల్‌దుప్పటిని తొలగించి ఆతడిని గుర్తించాడు. అనంతరంచేతిలో ఉన్న కర్రతో దారుణంగా కొట్టాడు. అక్కడినుంచి వెళుతూ మళ్లీ వెనక్కివచ్చి రాంపాల్‌ను మళ్లీ చితక బాదాడు. ఆవీధిలోకి ఒక కారురావడంచూసిన ఆర్యన్ తన ఫ్రెండ్స్ బైక్‌పై అక్కడినుంచి వెళ్లిపోయాడు. మరోవైపు ఆప్రాంతంలోని సిసిటివిలో రికార్డయిన ఈ విడియో క్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది.

దీనితో పోలీసులు స్పందిం చారు. రాంఫాల్‌ను కర్రతో కొట్టిన ఆర్యన్‌ను అరెస్టు చేసారు. నిందితుడిని కోర్టులో ప్రవేశ పెడితే బెయిల్‌పై విడుదలయ్యాడు.



## వీరబాబు స్వామిని దర్శించుకున్న ఎంపి కేశినేని నాని

**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి :** ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ఆదివారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వెనుక శ్రీ వీరబాబు స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు. ఆయనకు దేవస్థానం కమిటీ సభ్యులు పండితుల వేద మంత్రోఛ్చారణతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఎంపి కేశినేని శివనాథ్ శ్రీ వీరబాబు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దసరా నవరాత్రుల సందర్భంగా ఆలయంలో నెలకొల్పిన అమ్మవారిని శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవిగా దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానకమిటీ వారు చిన్నారుతలతో ఏర్పాటు చేయించిన అమ్మవారి నృత్య ప్రదర్శన తిలకించి నృత్య కళాకారులను ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు. అలాగే ఆ దేవస్థానంలో భక్తులకు ఏర్పాటు చేసినఅన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులు అన్నప్రసాద ం వడ్డించారు. రాష్ట్రం లోని ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సు లు,శ్రీ వీరబాబు స్వామి అనుగ్రహం ఉండాలని ప్రార్థించినట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరబాబు స్వామి దేవస్థానం అధ్యక్షులు కొమ్మూరు బసవరాజు,ప్రధాన కార్యదర్శి గొంట్లా రామ్మోహనరావు,కోశాధికారి కొప్పవరపు వీరబాబు,ఉప కోశాధికారి బచ్చుల వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గోమాతను జాతీయ మాతగా గుర్తించాలని ఎంఎల్ఏ తంగిరాల సౌమ్యకు వినతి పత్రం అందిస్తున్న విశ్వహిందూపరిషత్ నాయకులు

## గోమాతను జాతీయ మాతగా గుర్తించాలి

**నందిగామ అక్టోబరు 6 ప్రభాతవార్త:** జాతీయ మాతగా గోమాతను ఆమోదించి చట్టం చేయమని కోరుతూ విశ్వహిందు పరిషత్ నాయకులు నందిగామ ఎంఎల్ఏకి వినతిపత్రం అందజేసారు. దాంతోపాటు ఉత్తరాఖండ్ జ్యోతిర్మఠ్ పీఠాధిపతులు పరమపూజ్య జగద్గురు శంకరాచార్య స్వామి శ్రీ అవిముక్తేశ్వర సరస్వతి స్వామి వారు భారతదేశ పర్యటన చేస్తూ పదవ తేదీన విజయవాడ బి ఆర్ బి ఎస్ రోడ్ లో కల శృంగేరి పీఠం వారి రామకోటి తీర్థం నందు మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు వరి అనుగ్రహ భాషణం చేస్తారు.గోమాత విశిష్టతన వివరించే సైద్ధాంతిక,ఆధ్యాత్మిక సారాంశాన్ని ంజాతికి అందజేస్తారు. ఈ కార్యక్రమానికి స్వామి వారిని స్వాగతం చేయుటకు ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన గో ధ్వజ్ మరియు గో ప్రతిష్టాపన రిసెప్షన్ కమిటీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రకాష్ నందిరాజు ,హనుమంతరావు నందిరాజు కొమ రగిరి వాచస్పతి, వందేమాతరం అశోక్ , తొర్లి కొండ సీతారామయ్య, వల్లి, కల్పన నందిరాజు అనురాధ వేమూరి సీతామహాలక్ష్మి పెండ్యాల సుబ్బారావు రాజా హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

## గురువు దైవానికి ప్రతీక

**నందిగామ అక్టోబరు 6 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ వారి ఆధ్వర్యంలో రాత్రి 10 గంటలకు జరిగిన వరల్డ్ టీచర్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది రైతు పేటలోని శ్రీ రామకృష్ణ ప్లాజానందు టీచర్స్ ను ఘనంగా సనానించడం జరిగింది. అద్యక్షుడు ముందడుపు, సీతారామయ్య కార్యదర్శి డాక్టర్ కె.లక్ష్మీకాంత్ కోశాదికారి మాలింపాటి ప్రసాద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఒక విద్యార్ధిని తరగని జ్ఞాన సంపద నిలిపేది గురువేనన్నారు.విజయాల్లోను, అపజయాల్లో గురువు ప్రబోదాలు గుర్తుకు వస్తాయన్నారు. గురు బ్రహ్మ,గురుదేవో మహేషా, గురుదేవో విష్ణు సాక్షాత్తు పర బ్రహ్మం వేదం నుంచి వచ్చింది కాదని,గురు స్మృతి మనస్సులో పొరలను వచ్చిన జ్ఞానోదయ కిరణ మన్నారు. తల్లిదండ్రులు దగ్గర అనురాగం (గారాబం) తో వ్యవహరించే విద్యార్ధులు గురు సమక్షంలో సుశిక్షత సైనికులవుతారన్నారు.

ముదిమి మీదకు వచ్చిన ఇప్పటి వారి వృత్తి జీవితాల్లో విశ్రాంతి తీసుకునే విద్యార్ధులు సైతం గురువు కన్పడితే వినమ్రతతో నమస్కరించి పక్కకు వెళ్ళాతార న్నారు. గురు దైవానికి ప్రతీక అన్నారు.

## పలు ఆలయాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు

**నందిగామ అక్టోబరు 6 ప్రభాతవార్త:** నందిగామ మండలంలోని పలు దేవీ ఆలయాల్లో శరన్న వరాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్స వాల్లో భాగంగా నాల్గవరోజు ఆదివారం అంబారుపేట గ్రామంలోని సత్యం అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శుక శ్యామలాంబ దేవి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరం శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో జగన్మాత శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. కూడలి సంగమేశ్వరస్వామి ఆలయాల్లో పార్వతీ అమ్మవారు పల్లగిరి గట్టుపై టి శక్తి పీఠంలో త్రిమాతలు ఆలయాల్లో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా ప్రత్యేక అలంకారాలు అమ్మవార్లకు విశేష పుష్పార్చనలు కుంకుమార్చనలు ఖడ్గమాల శ్రీ చక్ర నవవర్ణార్చన , చండీసయిత రుద్రహోమాది క్రతువులు వేదొక్తంగా నిర్వహించారు. పట్టణం లోని రెవిన్యూ కాలనీలోని అంకమ్మ గుడిలో అంకమ్మ తల్లి, కనకదుర్గ దేవి ఆలయాల్లో అమ్మవార్లకు విశేష అర్చనలు కుంకుమ పూజలు జరిగాయి పలుచోట్ల ఏర్పాటుచేసిన కనకదుర్గ విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కూష్మాండ అలంకారంలో ఆకట్టుకున్న దుర్గమ్మ

**శ్రీకాళహస్తి,అక్టోబరు 6 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి ఉత్స వాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆదివారం ఆలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో మూలవిరాట్టుకు 'కూష్మాండదేవి అలంకారం' ఆకట్టుకుంది. దసరా ఉత్స వాలను అమ్మవారి ఆలయంతో పాటు ఆలయంలో వెలసిన బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు,అలంకారాలు నిర్వహించారు. కాగా దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రతి రోజూ బంగారు చీరతో అలంకారం నిర్వహించారు. ఇక అనుబంధ ఆలయం అయిన కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.అమ్మవారి మూలవిరాట్టుకు మహాలక్ష్మి అలంకారం నిర్వహించారు. ఈ అలంకారం మహిళా భక్తులను ఆకట్టుకుంది.ఇక ఉదయం 5 గంటల నుంచే కొండపై భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారికి దీపారాధన చేస్తున్నారు. ఇక కొందరు మహిళా భక్తులు మొక్కులు తీర్చుకొనుటకు పొంగళ్ళను నిర్వహించారు.ఇక ముత్యాలమ్మ ఆలయంలో వెలసిన మూల విరాట్టుకు, ఏడుగంగమ్మల ఆలయంలో అమ్మవారికి 'కుష్మాండ అలంకారం' నిర్వహించారు. ఈ ఆలయాలకు మహిళా భక్తులు తండోపతండాలుగా హాజరై పూజలు నిర్వహిస్తున్నారు.ఈ ఆలయాల్లో శ్రీకాళహస్తీశ్వరాయం ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ప్రతి రోజూ ఉదయం సాయంత్రం మూల విరాట్టుకు ప్రత్యేకాలంకారాలు నిర్వహిస్తున్నారు.



**భవాని మాతలతో ఆలయాలు కళ కళ:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది భవాని మాల ధరించిన మహిళలు, పురుషుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మాలధరించిన వారు వేకువ జామున స్నానమాచరించి పట్టణ నడిబొడ్డులోని కనకాచలంపై వెలసిన కనక దుర్గమ్మ, ముత్యాలమ్మ గుడివీధిలోని ముత్యాలమ్మ, ఏడుగంగమ్మల ఆలయంలో దర్శనానికి వస్తున్నారు.అంతేకాక శ్రీకాలహస్తీశ్వరాలయంలో కూడా ఉదయం 7గంటల వరకు స్థానికులకు దర్శనాలకు అనుమతిస్తారు కాబట్టి ఆలయంలో కూడా మహిళా భక్తుల సంఖ్య గణనీయంగా కనబడుతుంది.

## సంభావన డిమాండ్‌చేసిన వేదపండితుడు, పిఆర్‌ఓలు సస్పెన్షన్

### శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలు: గడ గడ లాడుతున్న సిబ్బంది

**శ్రీకాళహస్తి,అక్టోబరు 6 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేదం పఠించాల్సి న వేదపండితుడు రాహుకేతుదోష నివారణ పూజలు చేసినందుకు సంభావన డిమాండ్ చేయటం నిబంధనలకు వ్యతిరేకంగా సుదర్శనం పేరుతో 21 మందిని తీసుకొచ్చిన పిఆర్ఓలను సస్పెండ్ చేస్తూ ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ చర్యలు తీసుకున్నారు. వేదపండితుడు యం.ఏ.యస్.యన్ పేర్రాజు, పిఆర్ఓ శ్రీనాథ్‌లను సస్పెండ్ చేస్తూ ఆలయ ఇఓ ఆర్.సి.నెంబర్ ఏ1/33516/2024-2 తేది 5-10-2024 జారి చేసిన ఉత్తర్వుల్లో ఇలా పేర్కొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకొనుటకు హైదరాబాదుకు చెందిన సుజాత రామకృష్ణన్ ఈ నెల 1న ఆలయంలో రాహుకాల సమయంలో రాహుకేతుదోష నివారణ పూజలుజరిపించుకొనుటకు వచ్చారు. ప్రోటోకాల్‌మేరకు వారిని తీసుకెళ్ళారు. ఇక్కడ బలవంతపు నగదు వసూలు చేయుట ఇవ్వని భక్తులను అవమానించారంటూ సుజాత రామకృష్ణన్ ఈ నెల 2న రాత మూలకంగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రికి ఫిర్యాదు చేసారు. వారి ఫిర్యాదు మేరకు మంత్రి ఆదేశాల మేరక ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఈ నెల 2న ఇఓ సిసి కెమెరాలలో దాగిన సమాచారాన్ని పరిశీలించారు. వేదపండితుని శనివారం విచారించి రికార్డు చేసారు. వేదపండితుడు మైక్ అనౌన్స్ మెంట్ ద్వారా ప్రతి భక్తుడు రూ.పూజలు జరుపుకొని రూ.500లు ఇవ్వాలని చెప్పినట్లు గుర్తించారు.కానీ సుజాతరామకృష్ణనన్ రూ.100లు ఇవ్వగా రాహుకేతుదోష నివారణ పూజలు చేసిన పసుపు కుంకుమ తీసుకొని వారి తలపై గట్టిగానొక్కిపెట్టి అవమానించినట్లు ఫిర్యాదు చేసారు. బలవంతపు వసూళ్ళు నిషిద్ధమని ఆదేశాలున్నా వేదపండితుని ప్రవర్తన తో ఆలయానికి చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. భక్తుల మనోభావాలకు దెబ్బతీసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వేదపండితుడు పేర్రాజు రెగ్యూలర్ ఉద్యోగిగా ఉంటూ నెలకు సుమారు రూ.75వేలు జీతం తీసుకుంటూ అక్రమ సంపాదనకు పాల్పడినందుకు వేదపండితుని తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ 21 రోజుల లోపల వివరణ ఇవ్వాలని నోటీసు జారి చేసారు.



రాహుకేతు పూజలు నిర్వహించుకుంటున్న భక్తులు(ఇన్‌సెట్‌లో సస్పెన్షన్‌కు గురైన శ్రీనాథ్)

**పిఆర్‌ఓగా పని చేస్తున్న భజంత్రి సస్పెన్షన్:** కాగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భజంత్రిగా పని చేయాల్సి న యస్.శ్రీనాథ్ పిఆర్ఓగా వ్యవహారిస్తూ ఈ నెల 1న రాహుకాల సమయంలో ప్రోటోకాల్ ద్వారా వచ్చిన భక్తులను స్వామి అమ్మవార్లను తీసుకెళ్ళు సమయంలో సామాన్యభక్తులకు అంతరాయం కల్గించుటకు ధనమును భక్తుల నుంచి వసూలు చేయుటక సంబంధించి దేవాదాయశాఖ మంత్రికి రాతమూలకంగా హైదరాబాదుకు చెందిన సుజాత రామకృష్ణన్ ఫిర్యాదు చేసారు. ఇతనిపై కూడా ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ సమగ్ర విచారణ జరిపారు. నిబంధనలకు లోబడి విచారించారు. సిసి కెమెరాలను పరిశీలించారు. ఇతను 21 మందిని ప్రోటోకాల్ భక్తులతో పాటు తీసుకెళ్ళి శ్రీఘ్ర దర్శనం పేరుతో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకొను భక్తులు ఒక్కొక్కరి నుంచి రూ.1,000 వసూలు చేసినట్లు సిసి కెమెరాల్లో గుర్తించినట్లు సస్పెన్ష్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఇది దేవస్థానం కీర్తి ప్రతిష్టలకు ఆధ్యాత్మిక చింతనకు భంగం కల్గినట్లు గుర్తించారు.దాంతో శ్రీనాథ్‌ను సస్పెన్షన్ చేసారు. 21 రోజుల లోపల వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అయితే ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ స్వల్ప కాల వ్యవధిలో ఇప్పటికే ముగ్గురిపై చర్యలు తీసుకున్నారు. ఆలయం పవిత్రతకు భంగం కల్గిస్తూ ప్రజల్లో ఈ దేవాలయంపై వ్యతిరేక భావం కల్గటానికి కారణమౌతున్న వారిపై చర్యలు తీసుకుంటున్నారు. దాంతో ఉద్యోగులు, అర్చకులు, వేదపండితుల గుండెల్లో రైళ్ళు పరుగులు పెడుతున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరి మీద చర్యలు ఉంటాయో అని భయభ్రాంతులౌతున్నారు.ఇఓ ఎప్పుడు ఎక్కడ ఎలా పరిశీలిస్తారో అని భయం గుప్పిట్లో గడ గడ లాడుతున్నారు.

## మూలవిరాట్‌ను వదిలేసి ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలా?

### నియోజకవర్గ స్థాయి నేతలపై విరుచుకుపడ్డ కార్యకర్తలు

### నియోజకవర్గ కన్వీనర్‌ని తొలగించాలని డిమాండ్

### నందంపూడిలో టిడిపి శ్రేణుల అత్యవసర సమావేశం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 6, ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్ళుగా ప్రయాసలు కోర్చి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తలను నియోజకవర్గ స్థాయి నాయకులు ఏ మాత్రం పట్టి ంచుకోవడం లేదని, మూలవిరాట్‌ను వదిలేసి ఉత్స వ విగ్రహాలకు అభిషేకాలు చేసు _న్నట్లుగా ఉందని అంబాజీపేట మండల టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నందంపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడి వ్యవసాయ క్షేత్రంలో టిడిపి గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అత్యవసర సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత నెల 28న పి.గన్నవరంలో జరిగిన నియోజకవర్గ స్థాయి టిడిపి సమావేశంలో అంబాజీపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గూడాల ఫనిపై నియోజకవర్గ టిడిపి కన్వీనర్ నామన రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేసి, పార్టీలో ఉంటే ఉండు, లేకుంటే బయటికి పో.. అని తీవ్రంగా దూషించడంపై టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్_ం చేశారు. సుమారు దశాబ్ద కాలం పాటు పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న గూడాల ఫణి సమర్థవంతమైన నాయకుడని, పార్టీ లో అన్ని వర్గాలకు చేరువై పార్టీ అధిష్టా నం ఆదేశించిన కార్యక్రమాలను పార్టీ శ్రేణుల సహకారంతో పూర్తి చేయడంలో ముందుండే వారన్నారు. వ్యక్తిగత ప్రాబల్యానికి అవకాశం ఇవ్వకుండా పార్టీ అభివృద్దే లక్ష్యంగా పనిచేసు _న్న ఫణిని వ్యక్తిగతంగా దూషించడం నామన రాంబాబుకు సమర్థనీయం కాదన్నారు. పొరుగు నియోజకవర్గం నుండి వచ్చిన నామన రాంబాబు పి.గన్నవరం నియోజకవర్గంపై పెత్తనం చెలాయించడం ఎంత మా త్రం కుదరదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నామన రాంబాబు గూడాల ఫణి పట్ల ప్రవర్తించిన తీరుకు నిరసనగా ఆయన్ని నియోజకవర్గ కన్వీనర్ పదవి నుండి తొలగించాల్సి ందేనంటూ కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మాణించారు. దీనిపై టిడిపి జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తా _మన్నారు. పార్టీ నాయకులు, అధిష్టా _నం పట్ల నాలుగున్నరేళ్ల తర్వాత రావాల్సి న వ్యతిరేకత నాలుగున్న నెలలకే రావడం దురదృష్టకరన్నారు. పార్టీ కార్యకర్తలకు ఏమాత్రం గుర్తింపు, గౌరవం లేదని, ముఖ్యంగా మహిళా కార్యకర్తలకు ఎటువంటి విలువ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీ ఏ కూటమి పొత్తులో భాగంగా పి.గన్నవరంలో జనసేన పార్టీకి చెందిన అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో గ్రామస్థాయి టిడిపి శ్రేణులను కనీసం పట్టి _ంచుకోవడం లేదన్నారు. గ్రామస్థాయి టిడిపి నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యేకు పరిచయం చేయాలనే ఆలోచన నియోజకవర్గం టిడిపి నాయకులకు లేకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి శ్రేణులు ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా కుర్చీవేసి టీ అందిస్తారని పార్టీ అధిష్టానం ఎన్నికల సమయంలో ఊదరగొట్టిందని, కనీసం టిడిపి కార్యకర్తగానైనా గౌరవించడం లేదని అధిష్టానంపై విరుచుకుపడ్డారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఊరువాడా తిరిగి వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేశామన్నారు. ఎన్డీ ఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాలుగున్నర నెలల అయ్యిందన్నారు. త్వరలో ఇదేం కర్మ టిడిపి కార్యకర్తకు అనే కార్యక్రమాన్ని చేపట్టే రోజు వస్తుందన్నారు. ఎన్నికలకు ముందు కార్యకర్తలే పార్టీకి బలమని ప్రతీ నాయకుడు గొంతెత్తి చాటేవారని, అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను దిగుబండలుగా భావిస్తున్నారని, విమర్శించారు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ పదవులు కావాలని ఎవరూ ప్రాకులాడటం లేదని, కనీసం మర్యాద, గుర్తింపు కోసం పార్టీలో పని చేస్తున్నామన్నారు. మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణిపై నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేకుంటే పార్టీ సభ్యత్వాలను చేయబోమని భీష్మించారు. మండలంలోని 16 గ్రామాల నుండి గ్రామ కమిటీ, అధ్యక్ష కార్యదర్సు లు, కమిటీ సభ్యులతో పాటు మండల స్థాయిలో వివిధ పదవులలో ఉన్న సుమారు 200 మంది హాజరయ్యారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, పళ్ళ శ్రీనివాసరావు, పబి _నీడి రాంబాబు, మట్టపర్తి భారతి,యాగన రాము, యనమదల సాయిబాబు, యనమదల రాజబాబు, పితాని కేశవ, కత్తుల బాబులు, నాగవరపు అన్నవరం, అరిగెల నాని, కడలికొండ తదితరులు పాల్గొన్నారు.





## పూరిల్లు దగ్ధం
## 4 లక్షలు ఆస్తినష్టం

**కోవూరు (నెల్లూరు) అక్టోబర్ 6, ప్రభాతవార్త :** కోవూరు మండలం జమ్మిపాళెం గ్రామంలో ఆదివారం సాయింత్రం గ్యాస్ లీకై ఓపూరిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతైన సంఘటన చోటు చేసుకుంది. ఈగ్రామానికి కుందాబత్తిన లక్ష్మమ్మ తన ముగ్గురు కుమార్తెలతో ఆపూరింట్లో నివాసం ఉంటుంది.ఆదివారం సాయింత్రం స్టావు వెలిగించే సమయంలో గ్యాస్ లీక్ కావడంతో మంటలు చలరేగాయి.ఆమె ముగ్గురు కుమార్తెలతో బయటపడింది.ఈ సంఘటనలో బీరువాలో ఉన్న 7 సవర్లు బంగారు నగలు,40 వేలు నగదు, ఇతర వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి.సమాచారం తెలుసుకున్న ఫైరిం జన్ సంఘటనా స్దలానికి చేరుకొని చుట్టుపక్కల మంటలు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## కండలేరులో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుని గల్లంతు

**రాపూరు (నెల్లూరు) అక్టోబర్ 6, ప్రభాతవార్త :** కండలేరు జళాశయంలో చేపల వేటకు వెళ్లి మత్స్య కారుడు గల్లంతైన సంఘటన ఆదివారం రాపూరు మండలంలోని ఓబులాయపల్లి గ్రామంలో జరిగింది. ఓబులాయపల్లి గ్రామానికి చెందిన పంతగిరి చెంచయ్య(27)అనే గిరుజనుడుగ్రామానికి సమీపంలోని కండలేరు జళాశయంలో చేపలను వేటాడేందుకు తెప్పపై వెళ్ళాడు. తిరిగి ఒడ్డుకు వచ్చేక్రమంలో తెప్ప ఒక్క సారిగా తిరగబడి పడిపోవడంతో తెప్పలో వున్న చెంచయ్య నీటిలో పడిపోయారు. దీంతో దూరం నుండి గమనించిన సహచరులు ఒక్క సారిగా అక్కడికి చేరుకొని జళాశయంలో చెంచయ్య కోసం గాలిస్తున్నారు.చీకటి పడిపోవడంతో చెంచయ్య జాడ తెలియ రాలేదు.గల్లంతైన చెంచయ్యకు బార్య, ఇద్దరు పిల్లలు వున్నట్లు స్ధానికులు తెలిపారు.

## పట్టభద్ర ఓటర్లుగా నమోదు కండి

### ఓటర్ల నమోదుకు ఎన్జీఓస్ సదుపాయ కేంద్రాన్ని ఉపయోగించుకోండి : ఎన్జీవోస్ నేత విద్యాసాగర్

**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి :** కృష్ణ,గుంటూరు జిల్లాల పట్టభధ్రుల నియోజక వర్గాల ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో పట్టభద్రులైన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన ర్లు ప్రతి ఒక్కరు పట్టభధ్ర ఓటర్లుగా నమోదు కార్యక్రమంలో పాల్గొని ఓటర్లుగా నమోదు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎప్పుడూ లేని విధంగా ఏ రకమైతే ఓటు హక్కును వినియోగించుకున్నామో,మార్చి ఏప్రిల్‌లో జరుగబోయే కృష్ణ,గుంటూరు జిల్లాల పట్టభధ్రుల శాసనమండలి ఎన్నికల్లో కూడ అదే స్ఫూర్తిని ప్రదర్శించాలని జిల్లా ఎన్జీఓ సంఘ అధ్యక్షులు ఏ విద్యాసాగర్ పిలుపునిచ్చారు.స్థానిక గాంధీనగర్ లోని ఎన్జీవో హోంలో జరిగిన ఎన్జీఓ కార్యవర్గ సభ్యులు ప్రతినిథుల సమావేశంలో విద్యాసాగర్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఉద్యోగులే కాదు వారి కుటుంబసభ్యులు కూడ పట్టభధ్రులుగా ఉన్నారని అందువలన కుటుంబ సభ్యులను కుడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులను చేసి ఓటర్లుగా నమోదయ్యేలా చూసి ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు.

సమావేశంలో జిల్లా ఎన్జీఓ సంఘ కార్యదర్శి డి.సత్యన్నా రాయణరెడ్డి, జిల్లా నాయకులు పి.రమేష్, సతీష్, ఎం.రాజబాబు,బివి రమణ,డి.విశ్వనాథ్, బి.నాగా ర్జున, విజయవాడ నగర శాఖ ఎన్జీఓ సంఘా ధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్,కార్యదర్శి నజరుద్దీన్, నగర శాఖనాయకులు పి.రాజశేఖర్, ప్రసాద్,శ్రీని వాస్ మధుసూధన్,శివశంకర్, రామాంజనే యులు, మహిళా నాయకులు శివలీల, విజయశ్రీ, వివిధ డిపార్ట్‌మెంట్ నుండి వచ్చినఎన్జీఓ నాయకులు పాల్గొన్నారు.




ఎన్జీవోస్ సమావేశంలో మాట్లాడుతున్న విద్యాసాగర్

## ఆదివారం దుర్గమ్మవారిని దర్శించుకున్న 60వేలమంది భక్తులు



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** దసరా ఉత్స వాల్లో దుర్గమ్మ వారిని ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు 60 వేల 346 మంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఇక ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు రు,11,44,880ల ఆదాయం లభించిందని ఇఓ తెలిపారు.

**మూడు రోజుల ఆదాయం రు.1కోటి 29 లక్షలు:** దసరా ఉత్స వాలు మొదలైన గురువారం, శుక్రవారం, శనివారం మూడు రోజుల్లో దుర్గమ్మ వారిని దర్శించుకున్న భక్తులు కొనుగోలుచేసిన టికెట్ల ద్వారా రు.1,29,262,46ల ఆదాయం లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

**టికెట్ల ద్వారా శనివారం రు.54లక్షల 25వేల ఆదాయం:** దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు కొనుగోలుచేసిన పలురకాల టికెట్ల ద్వారా శనివారం నాడు రు.54,25,407ల ఆదాయం లభించిందని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. లడ్డూ ప్రసాదం, పులిహోర ప్రసాదం, ఇతర ప్రసాదాల టికెట్లు, దర్శనం టికెట్లు, కేశఖండనశాల టికెట్లు కుంకుమపూజ, శ్రీచక్రనవణార్చన పూజ, చండీహోమం, తదితరపూజల టికెట్ల ను భక్తులు కొనుగోలు చేయడం ద్వారా ఈ ఆదాయం లభించిందన్నారు.

## నేడు శ్రీ మహాచండీ దేవిగా దుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకి దుర్గమ్మవారు లోకాలను రక్షించే క్రమంలో అవతరించిన శ్రీ మహాచండీ దేవి గా సోమవారు భక్తులను అనుగ్రహిస్తుంది.

సోమవారం దసరా ఉత్స వాల్లో ఐదవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చే దుర్గమ్మవారిని దర్శించుకుంటే శత్రుభాదలు నివారించేలా శ్రీ అమ్మవారు అనుగ్రహిస్తారని ఐతిహ్యం.



## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ అభయ ప్రదానం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** దసరా ఉత్స వాల్లో దుర్గమ్మవారిని భక్తులకు సంతృప్తికరం గా దర్శనం చేసుకుంటున్నారని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా జి సృజన వెల్లడించారు. ఆదివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిస్తున్న దుర్గమ్మవారిని దర్శించున్న కలెక్టర్ క్యూలైన్లను సమగ్రంగా పరిశీలించి, క్యూలైన్లలో వున్న వారికి అవసరమైన సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన వ్యవస్థలను పరిశీలించారు.

# శ్రీ లలితాదేవి అలంకరణలో వాసవీమాత..



## మండలంలో వైభవంగా దేవి శరన్నవరాత్రుల వేడుకలు..

**అంబాజీపేట,అక్టోబర్ 6, ప్రభాతవార్త..**

దేవి శర్నవరాత్రుల్లో భాగంగా అంబాజీపేట మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న అమ్మవార్ల ఆలయాల వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబాజీపేట బస్ స్టేషన్ సమీపంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ లలితాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.స్థానిక పశువుల మార్కెట్ వద్ద ఉన్న శ్రీ విజయకనకదుర్గ ఆలయంలోను, మాచవరం ఇటికాలమ్మ,మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయం,అంబాజీపేట పెద్దవీధి శివారు శ్రీ వీణా శ్యామలాంబ సమేత చంద్రశేఖర స్వామి ఆలయం, పెద్దవీధి శివారు శ్రీరాంనగర్లో ఉన్న బేతాళ స్వామి ఆలయంలో శ్రీ విజయ భేతాళుడికి,మాచవరం పక్షుల రావిచెట్టు వద్ద శ్రీరాంనగర్లోను ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే మండలం పలు గ్రామాల్లో అమ్మవారి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అక్టోబర్ 7 సోమవారం "పీజీఆర్ఎస్ ప్రజల అర్జీల పరిష్కార వేదిక 'మీ కోసం"

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ప్రశాంతి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ అక్టోబర్ 7వ తేదీన యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. అక్టోబర్ 7 సోమవారం "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" ద్వారా ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, రెవెన్యు డివిజనల్ , మునిసిపల్, మండల స్థాయిలో "మీ కోసం" కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, మీ మీ అర్జీలని క్షేత్ర స్థాయిలో స్థానికంగా అందుబాటులో ఉండే డివిజనల్ , మునిసిపల్, మండల స్థాయి అధికారులకి అందచేయాలని కోరారు. ఆర్జి దారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కలెక్టరేట్ వద్ద కు రావద్దని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారులకి, మునిసిపల్ కమిషనర్లకు, తహసిల్దార్, ఎంపిడివో ఇతర మండల స్థాయి అధికారులకి అందచేయాలని ఆ ప్రకటనలో తెలియ చేశారు. సోమవారం కార్యాలయాల్లో ఒకే చోట అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరించాలన్నారు.



# మూలవిరాట్‌ను వదిలేసి ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు చేస్తున్నారు...

**- నియోజవర్గ స్థాయి నేతలపై విరుసుకుపడ్డ కార్యకర్తలు..**

**- నియోజకవర్గ కన్వీనర్ ని తొలగించాలని డిమాండ్..**

**- నందంపూడిలో టిడిపి శ్రేణులు అత్యవసర సమావేశం..**

అంబాజీపేట,అక్టోబర్ 6, ప్రభాతవార్త..

ఎన్నో ఏళ్ళుగా వ్యయ ప్రయాసలు కోర్చి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తలను నియోజవర్గ స్థాయి నాయకులు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని, మూలవిరాట్ ను వదిలేసి ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు చేస్తున్నట్లుగా ఉందని అంబాజీపేట మండల టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. మండలంలోని నందంపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడి వ్యవసాయ క్షేత్రంలో టిడిపి గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అత్యవసర సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత నెల 28న పి.గన్నవరంలో జరిగిన నియోజకవర్గ స్థాయి టిడిపి సమావేశంలో అంబాజీపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గూడాల ఫనిపై నియోజవర్గ టిడిపి కన్వీనర్ నామన రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేసి,పార్టీలో ఉంటే ఉండు,లేకుంటే బయటికి పో.. అని తీవ్రంగా దూషించడంపై టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు దశాబ్ద కాలం పాటు పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న గూడాల ఫణి సమర్థవంతమైన నాయకుడని, పార్టీలో అన్ని వర్గాలకు చేరువై పార్టీ అధిష్టానం ఆదేశించిన కార్యక్రమాలను పార్టీ శ్రేణుల సహకారంతో పూర్తి చేయడంలో ముందుండే వారన్నారు. వ్యక్తిగత ప్రాబల్యానికి అవకాశం ఇవ్వకుండా పార్టీ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న ఫణి ని వ్యక్తిగతంగా దూషించడం నామన రాంబాబుకు సమర్థనీయం కాదన్నారు. పొరుగు నియోజకవర్గం నుండి వచ్చిన నామన రాంబాబు పి.గన్నవరం నియోజకవర్గంపై పెత్తనం చెలాయించటం ఎంత మాత్రం కుదరదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నామన రాంబాబు గూడాల ఫణి పట్ల ప్రవర్తించిన తీరుకు నిరసనగా ఆయన్ని నియోజకవర్గ కన్వీనర్ పదవి నుండి తొలగించాల్సిందేనంటూ కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మాణించారు.దీనిపై టిడిపి జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు.పార్టీ నాయకులు, అధిష్టానం పట్ల నాలుగున్నరేళ్ల తర్వాత రావాల్సిన వ్యతిరేకత నాలుగున్నర నెలలకే రావడం దురదృష్టకరమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి శ్రేణులు ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా కుర్చీ వేసి 'టీ' అందిస్తారని పార్టీ అధిష్టానం ఎన్నికల సమయంలో ఊదరగొట్టిందని, కనీసం టిడిపి కార్యకర్తగానైనా గౌరవించడం లేదని అధిష్ఠానంపై విరుచుకుపడ్డారు. గత వైసిపి ప్రభుత్వంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమాన్ని ఊరు,వాడా తిరిగి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేశామని,ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాలుగున్నర నెలలు అయిందని, త్వరలో 'ఇదేం కర్మ టిడిపి కార్యకర్త'కు అనే కార్యక్రమాన్ని చేపట్టే రోజు వస్తుందన్నారు. ఎన్నికలకు ముందు కార్యకర్తలే పార్టీకి బలమని ప్రతీ నాయకుడు గొంతెత్తి చాటేవారని, అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను దిగుబండలుగా భావిస్తున్నారని విమర్శించారు. పార్టీలోను, ప్రభుత్వంలోనూ పదవులు కావాలని ఎవరూ ప్రాకులాడడం లేదని, కనీసం మర్యాద,గుర్తింపు కోసం పార్టీలో పని చేస్తున్నామన్నారు. మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణిపై నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేకుంటే పార్టీ సభ్యత్వాలను చేయబోమని భీష్మించారు. మండలంలోని 16 గ్రామాల నుండి గ్రామ కమిటీ,అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులతో పాటు మండల స్థాయిలో వివిధ పదవులలో ఉన్న సుమారు 200 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, పళ్ళ శ్రీనివాసరావు, పబ్బినీడి రాంబాబు, మట్టపర్తి భారతి, యాగన రాము, యనమదల సాయిబాబు, యనమదల రాజబాబు, పితాని కేశవ, కత్తుల బాబులు, నాగవరపు అన్నవరం, అరిగెల నాని, కదలి కొండ తదితరులు ఉన్నారు.

# కనక దుర్గమ్మ వారి బంగారు చీరకు

## రూ. 50 లక్షలు ప్రకటించిన రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు...

**గోకవరం అక్టోబర్ 06: ప్రభాత వార్త**

స్థానిక దేవి చౌక్ శ్రీ కనక దుర్గమ్మ అలయం వద్ద శనివారం రాత్రి గ్రామస్తులు ఆచంటరాజు దంపతుల ఆధ్వర్యంలో భవానీల పడిపూజ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. గోకవరంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భవానీలు పడిపూజ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ పడిపూజ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు, పద్మావతి దేవి గంగారత్నం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఏడాది కనకదుర్గమ్మ వారికి బంగారు స్వర్ణ కిరీటం చేయించాలని సంకల్పించామని, తాను రూ.14 లక్షలు విరాళం ఇవ్వగా, భక్తులు ఏడు లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారని,



మొత్తం రూ. 21 లక్షల రూపాయలతో అమ్మవారికి స్వర్ణ కిరీటం, తాడు, మంగళ సూత్రం, చేయించడం జరిగిందని తెలిపారు. ఆలయ అర్చకులు వల్లూరి జగన్నాథరావు శర్మ అమ్మవారికి బంగారు చీర చేయించాలని కోరాగా వచ్చే ఏడాదికి అమ్మవారికి బంగారు చీర తయారు చేయించాలని సంకల్పించామన్నారు అమ్మవారి బంగారు చీరకు రూ. 70 నుంచి, 75 లక్షల వరకు ఖర్చవుతుందని, ఇందులో అధిక భాగం రూ. 50 లక్షలు వరకు తాను విరాళంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అమ్మవారి బంగారు చీరకు 70, నుంచి 75 లక్షల రూపాయలలో భక్తులు ఎంత ఇస్తే అంత మిగిలింది 50 లక్షలు, లేక 60 లక్షల అయినా, తాను విరాళం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గోకవరం దేవి చౌక్ కనక దుర్గమ్మ వారి మహిమలు చాలా గొప్పవని, అమ్మవారి వైభవాన్ని ప్రపంచ వ్యాప్తంగా తీసుకువెళ్లాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మన ప్రాంతంలో చదువుకుటున్న విద్యార్థులు సంగీత, సాంస్కృతిక, నృత్యాలు అన్ని రంగాలలో శాస్త్రీయ విజ్ఞానం సంపాదించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షతో రూ. 12 కోట్ల రూపాయల వ్యయంతో స్థానిక తంటికొండ వెళ్లే రహదారిలో నూతనంగా కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నానని, ఈ కళ్యాణ మండపంలో అనుభవజ్ఞులచే విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. అలాగే దేవి చౌక్ కనక దుర్గమ్మ ఆలయం వద్ద శాశ్వత షెడ్డును కూడా



తాను నిర్మిస్తానని, నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని ప్రకటించారు. ఈ షెడ్ నిర్మాణంలో దేవి చౌక్ అమ్మవారి ఆలయ నిర్మాణ దాతలు పేర్లను ప్రతిబింబించేలా నిర్మిస్తామని తెలిపారు. ఇతర మతస్తులను గౌరవిస్తూ, మన హిందూ మతాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు శక్తివంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎవరైనా హిందూమతం కోసం వ్యతిరేకంగా మాట్లాడితే ఏటువంటి హింసకు తావు లేకుండా వారిని చట్టబద్ధంగా ఎదుర్కొందామని కోరారు. రాబోయే కాలంలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎంత దూరమైన వెళ్లి పోరాటం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, దేవి చౌక్ సేవకులు, భవాని భక్తులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# లలితా త్రిపుర సుందరిగా దుర్గా మీనాక్షి

**శంకవరం అక్టోబర్ 6 ప్రభాతవార్త**

భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మహోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఆదివారం అమ్మవారిని లలిత త్రిపుర సుందరిగా అలంకరించారు అమ్మవారి ఆలయంలో తెల్లవారుజామున ఆలయ పూజారి సతీష్ కుమార్ శర్మ అమ్మవారిని సుందరంగా అలంకరించి విగ్నేశ్వర పూజ సహస్రనామ పూజ అష్టోత్తర పూజ నిర్వహించారు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకుని కుంకు పూజ నిర్వహించారు అమ్మవారిని అలంకరించిన తీరు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఆదిత్య లో ప్రశాంతంగా ఏ పి టెట్ పరీక్షలు

**గండేపల్లి అక్టోబర్ 6 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో ఏ పి టెట్ -2024 ఆన్లైన్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఉదయం జరిగిన పరీక్షలకు 220 మందికి గాను 186 మంది హాజరుకాగా 34 మంది గైర్హాజరు అయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలకు 224 మందికి గాను 185 మంది హాజరుకాగా 39మంది గైర్హాజరు అయ్యారని శ్రీనివాస రెడ్డి తెలిపారు.

# అనధికారికంగా టపాసు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

**- సీఐ వై ఆర్ కే శ్రీనివాసరావు**

**గండేపల్లి అక్టోబర్ 6 (ప్రభాతవార్త):**



దీపావళి పండుగ పురస్కరించుకుని అనధికారికంగా నివాస ప్రాంతాల మధ్యలో టపాసులు నిల్వ ఉంచిన లైసెన్సులు లేకుండా టపాసులు తయారుచేసిన కఠిన చర్యలు తప్పవని జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాసరావు హెచ్చరించారు. ఆదివారం గండేపల్లి, జగ్గంపేటలో లైసెన్స్ ఉన్న టపాసులు తయారీ కేంద్రాలను రెవెన్యూ,పోలీసు,ఫైర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఆయన వెంట గండేపల్లి ఎస్సై శివ నాగబాబు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# సారా బట్టిపై పోలీసుల దాడి...

**- 300 లీటర్ల సారా బెల్లపు ఊట ధ్వంసం**

**ప్రత్తిపాడు అక్టోబర్ 06 ప్రభాతవార్త:** మండలంలో టి. రాయవరం గ్రామ శివారున సారా కాస్తున్నారని ప్రత్తిపాడు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై లక్ష్మీకాంతం, మరియు పోలీస్ సిబ్బంది సారా బట్టిపై దాడి చేసి 300 లీటర్లు సారా బెల్లపు ఊటను, మరియు సామాగ్రిను ధ్వంసం చేసినట్లు ఎస్సై లక్ష్మీకాంతం తెలియజేశారు. సారా తయారు చేసే వ్యక్తి పరాయినట్లు తెలియజేశారు. అలాగే పరారైన వ్యక్తి గురించి ఎంక్వయిరీ చేస్తున్నాము తెలియజేశారు.



# నేటి నుంచి 20 వ తేదీ వరకు సెక్షన్ 30 అమలు - డీఎస్పీ ప్రసాద్.

**అమలాపురం,అక్టోబరు6, ప్రభాతవార్త**

అమలాపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ఈ నెల 6 తేదీ నుండి 20 వ తేదీవరకు అమలులో ఉంటుందని డిఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు.పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని అమలాపురం టౌన్, అమలాపురం తాలూకా, అల్లవరం, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం,ఐ. పోలవరం, కాట్రేనికోన పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాల కు ఇది వర్తిస్తుందన్నారు.దీని ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీలు లేదన్నారు. అటువంటివి జరపడానికి అమలాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వద్ద ముందుగా అనుమతి పొందవలసి ఉంటుందన్నారు.



## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

**రాజమహేంద్రవరం రూరల్ అక్టోబర్ 6 (ప్రభాతవార్త)**

లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం మరియు డాక్టర్ వై ఎస్ ఆర్ జక్కంపూడి మెమోరియల్ బ్లడ్ సెంటర్ ల సంయుక్త ఆధ్వర్యం లో తాడితోట సంహిత కళాశాల ఆవరణ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో సుమారు 70 మంది స్వచ్చందం గా పాల్గొని రక్త దానం ఇచ్చారు. ఈ సందర్భం గా క్లబ్ అధ్యక్షుడు లయన్ మద్దుల వి ఎస్ శ్రీరామ గుప్త మాట్లాడుతూ ఆపదలో ప్రాణాలు కాపాడే శక్తి గల రక్త దానాన్ని అందరూ ప్రోత్సహించాలని,అందుకే రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరిని అభినందిస్తూ చిరుకానుకలు, ఫ్రూట్స్ అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్ కార్యదర్శి లయన్ వెన్నా కుమార స్వామి మరియు ప్రాజెక్ట్ చైర్మన్ లయన్ గ్రంధి వసంత కుమారి,లయన్ మాధవరావు,లయన్ వార్నాసి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల ఉపకరణాల పంపిణీకి ఏర్పాట్లు

**జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 6 (ప్రభాతవార్త):**

ఈనెల 7వ తేదీ సోమవారం జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ వద్ద దివ్యాంగుల ఉపకరణాల పంపిణీకి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఏర్పాట్లను రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం,జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జగ్గంపేట, గండేపల్లి ఎంపీడీవోలు చంద్రశేఖర్, నాతి బుజ్జి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం 8 గంటల నుండి జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ ఆవరణ విభిన్న ప్రతిభవంతులకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా వారికి ఉపకరణాల అందజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని నియోజకవర్గంలోని జగ్గంపేట గండేపల్లి కిర్లంపూడి గోకవరం మండలాల నుంచి విభిన్న ప్రతిభవంతులు విచ్చేస్తారని వీరికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కృష్ణంరాజు, గండేపల్లి పరిపాలనాధికారి కర్రీ చందర్రావు, జగ్గంపేట సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తపేటలో ఎమ్మెల్యే బండారు ప్రజా దర్బార్

**కొత్తపేట టౌన్ అక్టోబర్ 6 ప్రభాతవార్త:**



కొత్తపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమం జరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులతో కలిసి వినతులు స్వీకరిస్తారని చెప్పారు. కొత్తపేట మండలంలోని 10 గ్రామాల ప్రజలు తమ సమస్యలును ఎమ్మెల్యే సమక్షంలో అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గము ఏర్పాటు

**కాకినాడ రూరల్, అక్టోబర్ 6(ప్రభాతవార్త):**

కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం లో క్రీడాకారులు నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. జిల్లా స్పోర్ట్ అథారిటీ బ్యాడ్మింటన్ అసోసియేషన్-2024 నూతన కార్యవర్గంలో అధ్యక్షుడు పీజీ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పి. శ్రీనివాస్ సెక్రెటరీ రాజారపు వెంకట రమణయ్య (చిన్నారి) ,ప్రధాన కార్యదర్శి యం.వి.వి.ఆనంద్ ,ట్రెజరర్ యస్. విజయ భాస్కర్, కన్వీనర్ గా జి. శేషగిరి ఐదుగురు కార్యవర్గ సభ్యులతో కలిసి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం మరింత అభివృద్ధి చేసి క్రీడాకారులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవడం కోసం కృషి చేస్తామని అధ్యక్షుడు సత్యనారాయణ మీడియాకు తెలిపారు.

## నూతన మద్యం దుకాణాలకు 300 అప్లికేషన్లు- జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్

**కోనసీమ బ్యూరో, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

నూతన మద్యం పాలసీ విధి విధానాల్లో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 150 షాపులు గాను కుదించి ప్రభుత్వం 133 మద్యం దుకాణాలను ఏర్పాటు చేసే విధంగా నోటిఫికేషన్ జారీ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే.ఈ విషయమై జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ సాధనాల కనక దుర్గా వరప్రసాద్ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఆరు ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయని,రాజోలు, రామచంద్రాపురం, అమలాపురం, కొత్తపేట, ఆలమూరు,ముమ్మిడివరం,స్టేషన్లకు సంబంధించి గతంలో ప్రభుత్వం 150 మద్యం షాపులు నిర్వహించగా వాటిని కుదించి 133 షాపులకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు.ఈ ప్రక్రియ ఈనెల 1 తేదీ నుండి అప్లికేషన్స్ ఎక్సైజ్ స్టేషన్స్ లో తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటివరకు 6 ఎక్సైజ్ స్టేషన్ల పరిధి నుండి సుమారు 300 అప్లికేషన్స్ అందినట్లు తెలిపారు.ఈ అప్లికేషన్స్ స్వీకరణ అక్టోబర్ 9వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం 11వ తేదీ ఉదయం 8 గంటల నుండి అధికారులు లబ్ధిదారులు సమక్షంలో వీడియోగ్రఫీ ద్వారా జిల్లా కలెక్టర్ నిర్వహణ లో డ్రా జరుగుతుందని తెలిపారు.దరఖాస్తుల స్వీకరణ మూడు పద్ధతుల్లో ఆన్లైన్, ఆఫ్లైన్, హైబ్రిడ్ గా స్వీకరిస్తున్నామని,ప్రక్రియ ముగిసిన తరువాత జిల్లా కలెక్టర్ సమక్షంలో గోదావరి భవన్ వద్ద అధికారులు,అప్లై చేసిన లబ్ధిదారులు సమక్షంలో డ్రా తీయడం జరుగుతుందని అన్నారు, డ్రా తగిలిన మొదట లబ్ధిదారుని ఎంపిక అందరి సమక్షంలో జరుగుతుందని అన్నారు. అయితే ఆక్వా రైతులు ఎక్కువ మంది మద్యం షాపులు వైపు దృష్టిసారించినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఈ నూతన మద్యం పాలసీ విధానంలో ఇతర రాష్ట్రాల నుండి కూడా పలు పద్ధతుల్లో మద్యం దుకాణాల కొరకు అప్లికేషన్స్ రావడంతో దరఖాస్తులు స్వీకరణ ఊపందుకొన్నట్లు వాదనలు వినపడుతున్నాయి.అయితే ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో సోమవారం నుండి మద్యం షాపుల కొరకు దరఖాస్తు స్వీకరణ వేగవంతం అవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు

## శాఖాంబరిగా దుర్గమ్మ దర్శనం.

**మామిడికుదురు.అక్టోబర్06 ప్రభాతవార్త.**



కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్ర ఉత్సవాలు నాల్గవ రోజు ఆదివారం మండల పరిధిలోని పలు ఆలయాల్లో వేద మంత్రోఛారణలు,భక్తుల కోలాహలం నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి.పాశర్లపూడి బాడవలో కొలువు తీరిన శ్రీ కనక దుర్గ అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ధర్మకర్త తోరం వెంకట రమణారావు ఆధ్వర్యంలో శత చండీయాగం,లక్ష కుంకుమార్చన,లక్ష్మీ గణపతి అభిషేకాలు,మల్లేశ్వరస్వామికి ఏకాదశి రుద్రాభిషేకం,లక్ష బిల్వార్చన పూజలు ఘనంగా జరిపించారు.పెదపట్నం రేవులో సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద దుర్గాదేవిని కూరగాయలతో శాఖం బరిగా అలంకరించారు. పెదపట్నంలంక గ్రామంలో కొలువు తీరిన కనకదుర్గమ్మ కూష్మాండ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.మామిడికుదురు విజయదుర్గమ్మ కు 10,116 గాజులతో పినిశెట్టి సుధాకర్, శిల్పిరేఖ దంపతుల ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా అలంకరించారు.మగటపల్లి శ్రీగాయత్రి తిశక్తి పీఠంలో అమ్మవారు లలితా దేవిగా దర్శనమిచ్చారు.మండల పరిధిలోని పలు ఆలయాల్లో అమ్మవార్లకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం బకాయిల విడుదల పై రైతుల హర్షం.

**మామిడికుదురు.అక్టోబర్06 ప్రభాతవార్త.**

ధాన్యం బకాయిలు విడుదల చేయడంతో పాటు,ర్యాండ మైజేషన్ రద్దు చేసి ధాన్యాన్ని ఎక్కడైనా విక్రయించుకునే అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై రైతులు, కౌలు రైతులు హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పై ఆనందం వ్యక్తం చేస్తూ ఆదివారం నగరం గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు,రైతులు తాటికాయల ఉదయ భాస్కరరావు,రాయుడు ఆనంద్, జాలెం సుబ్బారావు,ముకరం హుస్సేన్,కోళ్ళ సురేష్,మొల్లేటి శ్రీనివాస్,శంషు సాదిక్,వానరాసి ప్రసాద్,ఎం.కె.అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధికే పెద్ద పీట

### వాడపాలెంలో రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**కొత్తపేట రూరల్ ప్రభాత వార్త అక్టోబర్ 06**

నియోజకవర్గంలో అభివృద్ధికే పెద్దపీట వేస్తామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో జరిగిన పలు సిమెంట్ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అయిదేళ్లుగా అధికారంలో లేకపోవడం వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు.తాను ఎమ్మెల్యేగా గెలుపొందటం,ప్రభుత్వం అధికారంలోకి ఉండటం కలిసొచ్చే అంశమని ఇక నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో త్సమా బాబు,బండారు బుల్లి తాత,కంఠంశెట్టి శ్రీనివాసరావు,యల్లమెల్లి జగన్మోహన్,పప్పుల కొత్తయ్య,కుడుపూడి వెంకటేశ్వరరావు,బడుగు సాదుబాబు,పప్పుల బుజ్జి,కడియం చిన్న, కట్టా శ్రీను, కుడిపూడి గోవిందు, అరిగెల ప్రసన్న, మైపాలస్వామి, అంబటి రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## శిథిలావస్థలో వానపల్లి బ్రిడ్జి

### బ్రిడ్జి నిర్మాణానికి 4-95 కోట్లు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**కొత్తపేట రూరల్ ప్రభాత వార్త అక్టోబర్ 06:**






కొత్తపేట మండలం వానపల్లి నుండి మూడు లంక గ్రామాలను కలుపుతున్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది. బ్రిడ్జిపై పెద్ద పెద్ద గోతులు పడి ప్రమాదకరంగా తయారయింది. గత ప్రభుత్వంలో ఇదిగో అదిగో బ్రిడ్జి అంటూ కాలయాపన చేసారు తప్ప బ్రిడ్జి నిర్మాణం జరగలేదు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. వానపల్లి గ్రామాన్ని స్వర్ణ గ్రామంగా ఎంపిక చేసి గత నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వానపల్లి గ్రామ సభలో పాల్గొనీ వానపల్లి గ్రామానికి వరాల జల్లు కురిపించారు. సత్యానందరావు అడిగిన తక్షణమే బ్రిడ్జి నిర్మాణానికి 4 కోట్ల 95 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి వానపల్లి గ్రామానికి చంద్రబాబు నాయుడు మరొక వరం అందించారు.వేగవంతంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టే విధంగా కలెక్టర్ కు ఆదేశాలందాయి. వానపల్లి నుండి మూడు లంక గ్రామాలను కలుపుతూ రోడ్డు,తగరపాయపై బ్రిడ్జిని గతంలో టిడిపి ప్రభుత్వంలో బండారు సత్యానందరావు 9 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు.దాంతో లంక గ్రామాల రైతులకు, ప్రజలకు రాకపోకలు సులభతరం అయింది.మరలా సత్యానందరావు చొరవతోనే నూతనంగా బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది.ఇటువంటి అభివృద్ధి పనులే ప్రజా సమస్యల పట్ల చిత్త శుద్ధినీ తెలియజేస్తాయి. రైతులకు ఎంతో ప్రయోజనకరమైన బ్రిడ్జి నిర్మాణం పట్ల గత పాలకులు నిర్లక్ష్యం వహించారు. గత ప్రభుత్వంలో అదిగో ఇదిగో బ్రిడ్జి నిర్మాణం అన్నారే తప్ప అనుమతులు కూడా తీసుకురాలేకపోయారు.బ్రిడ్జి ఆవశ్యకతను గుర్తించి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకి వానపల్లి గ్రామస్తులు ఎన్డీఏ కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## పారుపాక లో అన్నదానం

**రౌతులపూడి, సెప్టెంబర్ 6( ప్రభాతవార్త ):**



మండలంలోని పారుపాకలో దేవీ నవరాత్రుల్లో భాగంగా కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఆదివారంఅన్నదానం నిర్వహించారు. గ్రామస్తులు, భవాని భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానం స్వీకరించారు. గ్రామ పెద్దలు పడాల తిరుమల దొర, చందక అప్పలకొండ, మువ్వల సోమరాజు, ఆలయ కమిటీ సభ్యులుపాల్గొన్నారు.



## సామాజిక చైతన్య సారథి సురేష్:మాజీ జెడ్పిటిసి కాశీ అన్నపూర్ణ

**అయినవిల్లి అక్టోబర్ 6, ప్రభాతవార్త**

అయినవిల్లి మండలం కే.జగన్నాథపురం గ్రామంలో జరిగిన సేవా కార్యక్రమాల్లో జడ్పిటిసి మాజీ సభ్యురాలు గంగమళ్ళ కాశీ అన్నపూర్ణ పాల్గొన్నారు. సగటు మనిషి సమాజం పట్ల అంకితభావం,బాధ్యతల విషయంలో బాధితులకు దాతృత్వం గల దాతలకు వారధిగా నిలచి సేవలలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికిన నేటి యువత సూరపురెడ్డి సురేష్ ని ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.ఒకపక్క చిరు ఉద్యోగం చేసుకుంటూనే సామాజిక సేవలో కూడా చేయొచ్చని నిరూపించిన సురేష్ అభినందనీయుడన్నారు.ఆటో కార్మికుడు చింతా సాంబయ్య కుమార్తె అనారోగ్య కారణంగా కుటుంబ గడవడం కష్టతరమైన పరిస్థితులు సురేష్ ప్రోత్సాహంతో దాతలు సిద్ధా ఏర్పాటు చేసిన నెలసరి నిత్యవసర దినుసులు మరియు కాశీ అన్నపూర్ణ ఏర్పాటు చేసిన దుప్పట్లు కూడా పేదలకు పంపిణీ చేసారు.సురేష్ మాట్లాడుతూ సామాజిక సేవకుడు,మానవతావాది గనిశెట్టి వేంకటేశ్వర రావు(బాబి మాష్టారు)ఈ ప్రాంత బాధితుల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి మమ్ములను సంప్రదించడం వల్ల దాతలను సంప్రదించి వారి సహాయ సహకారాలతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో నల్లా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



## రాహుల్ బొజ్జాను పరామర్శించిన డిప్యూటీ సిఎం

### ఉస్మానియాలో డాక్టరేట్ పొందిన తొలి దళిత మహిళ విజయభారతి : కోమటిరెడ్డి నివాళి

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** సీనియర్ ఐఎఎస్ అధికారి రాహుల్ బొజ్జను ఆదివారం డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బిసి సంక్షేమం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. రాహుల్ బొజ్జ అమ్మ విజయభారతి ఇటీవలే మృతి చెందారు. మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు విజయభారతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ కార్యక్రమంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగులో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి దళిత మహిళ విజయభారతి అని గుర్తుచేశారు. ఆమె తండ్రి బోయి భీమన్న కూడా అద్భుతమైన రచనలు చేశారని వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్నారని ఆయన గుర్తుచేసుకున్నారు. ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యంపై విశేష కృషి చేశారని ఆయన అన్నారు. విజయభారతి తన భర్త బొజ్జతారకం హక్కుల ఉద్యమానికి కూడా బాసటగా నిలిచారని బొజ్జ తారకం కూడా పౌరహక్కుల నేతగా రాష్ట్రంలోని ప్రజల అభిమానం పొందారని అన్నారు.

## క్రీడలు జీవితంలో అంతర్భాగం కావాలి

### అటవీ శాఖ పిసిసిఎఫ్ డోబ్రియాల్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అటవీ శాఖ పిసిసిఎఫ్ డోబ్రియాల్ అన్నారు. క్రీడలను జీవితంలో అంతర్భాగంగా చేసుకోవాలనీ, ఇవి ఎనర్జిటిక్‌గా ఉండటానికి దోహదం చేస్తాయన్నారు. తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ దూలపల్లిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7వ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం డోబ్రియాల్ మాట్లాడుతూ క్రీడలు, క్రమశిక్షణతో పాటు టీమ్ స్పిరిట్‌ను సైతం నేర్పిస్తాయన్నారు. ఈ పోటీల్లో జోనల్, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచిన వారు ఈ నెల 16న రాయ్‌పూర్‌లో జరిగే జాతీయ క్రీడలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. అందరూ కష్టపడి స్నేహపూర్వక వాతావరణంలో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అంతకుముందు వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ చేసి గౌరవవందన కార్యక్రమం స్వీకరించి పిసిసిఎఫ్ (వైల్డ్ లైఫ్) ఈలు సింగ్, పిసిసిఎఫ్ (కాంప) సువర్ణతో కలిసి జ్యోతి ప్రజ్వలనచేసి గాలిలో బెలూన్లు ఎగురవేశారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్, టెన్నిస్, టేబుల్‌టెన్నిస్, పురుషులు, మహిళలు ఇద్దరికీ 100 మీటర్ల పరుగుపందెం వంటి వివిధట్రాక్ ఈవెంట్‌లను నిర్వహించారు.

## ఇక రోజుకు 2.10 లక్షల టన్నుల బొగ్గు వెలికితీత

### సింగరేణి సిఎండి బలరాం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంపై దృష్టి కేంద్రీకరించాలని ఆ సంస్థ సిఎండి ఎన్ బలరాం ఆదేశించారు. ఇందులో భాగంగా ఇకపై రోజుకు కనీసం 2.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా, మరో 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యాలంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీత వర్షాలకు ఇప్పటికీ కొన్ని ఓపెన్ కాస్ట్ గనుల్లో పెద్ద ఎత్తున నీరు నిల్వ ఉందని, దాన్ని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలన్నారు. తద్వారా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం సాధ్యమవుతుందని చెప్పారు. అలాగే బొగ్గు నాణ్యత కూడా ముఖ్యమని, దీన్ని కూడా గమనంలో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభించాల్సిన ఒడిశాలోని నైనీ బ్లాక్, వీకే, రొంపేడు, గోలేటి ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించి అటవీ పర్యావరణ అనుమతులు రావడంతో, ఆ గనుల ప్రారంభానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి సత్యన్నారాయణరావు, జిఎంలు జి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌డిఎం సుభాని, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థలకు చైర్మన్ల నియామకం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మరికొన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని 13 జిల్లాలకి జిల్లాల గ్రంథాలయ సంస్థలకి చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులను జారీ చేశారు. నిర్మల్ జిల్లాకి సయ్యద్ అర్జుమంద్ అలీ, సిరిసిల్ల జిల్లాకి నాగుల సత్యనారాయణ గౌడ్, కరీంనగర్ జిల్లాకి సత్తు మల్లయ్య, రంగారెడ్డి జిల్లాకి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, వనపర్తి జిల్లాకి జి గోవర్ధన్, సంగారెడ్డి జిల్లాకి గొల్ల అంజయ్య, కామారెడ్డి జిల్లాకి మద్ది చంద్రకాంత్ రెడ్డి, మెదక్ జిల్లాకి సుహాసిని రెడ్డి, నారాయణ పేట్ జిల్లాకి వరాల విజయ్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లాకి జి రాజేందర్, వికారాబాద్ జిల్లాకి శేరి రాజేశ్ రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాకి మల్లు నరసింహారెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లాకి నీలి శ్రీనివాసులును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## నేడు జిల్లా కేంద్రాల్లో వామపక్షాల నిరసన కార్యక్రమాలు

### పాలస్తీనాపై దాడికి యేడాదైన సందర్భంగా నిరసన

### హైదరాబాద్‌లో ఆర్‌టిసి క్రాస్‌రోడ్‌లో నిరసన కార్యక్రమం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** గత ఏడాది అక్టోబర్ 7న గాజాలో ఇజ్రాయెల్ జరిపిన మారణకాండకి నిరసనగా నేడు రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లో వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నాయి. అందులో భాగంగా నేడు హైదరాబాద్‌లోని ఆర్‌టీసీ క్రాస్‌రోడ్‌లో ఉదయం 11.30 గంటలకి నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. కేంద్ర వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వామపక్షాలు నిర్ణయించాయి. సామ్రాజ్యవాద అమెరికా అండదండలతో ఇజ్రాయెల్ చేస్తున్న దురాక్రమణపూరిత యుద్ధ దాడులతో పాలస్తీనా అతలాకుతలం అయిందని వామపక్షాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశ్యపూర్వకంగానే పాఠశాలలు, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ ఈ దాడులకి పాల్పడిందని.. అత్యంతక్రూరమైన యుద్ధం వల్ల దాదాపు 41 వేల మంది పాలస్తీయన్లు మరణించారని గుర్తు చేశారు. వారిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే సమిధలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, భవనాల కింద మరో 10వేల మంది సమాధి అయ్యారని.. ఇజ్రాయెల్ పౌరులు హత్యలు, అత్యాచారాలు, దాడులు, కిడ్నాప్‌లు వంటి అత్యంత హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని.. అంతర్జాతీయ న్యాయస్థానం దాడులు ఆపాలని కోరినప్పటికీ ఇజ్రాయెల్ పెడచెవిన పెట్టిందన్నారు. ఈ క్రూరమైన చర్యకు వ్యతిరేకంగా పాలస్తీనాకి సంఘీభావంగా రాష్ట్ర వ్యాపితంగా జిల్లా కేంద్రాల్లో నేడు నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని వామపక్ష పార్టీల నిర్ణయించాయి.

# తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ

### దుబాయి వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ అనీ, ప్రపంచంలోనే ఆడబిడ్డలు పువ్వులను పూజించే సంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా బతుకమ్మతో ఊరేగింపులు నిర్వహించి తెలంగాణ ప్రజలు తమ అస్థిత్వాన్ని సగర్వంగా చాటుకున్నారని పేర్కొన్నారు. దుబాయి కైరో స్ట్రీట్‌లోని ఇత్తెహాద్ స్కూల్ గ్రౌండ్‌లో తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గల్ఫ్ దేశంలో నివసిస్తున్న మనవారంతా ఒక కుటుంబంలా కలిసి పండుగ చేసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ, ఇలాంటి కార్యక్రమాలు అందుకు ఎంతగానో తోడ్పతయాన్నారు. విదేశాల్లో స్థిరపడ్డ ప్రవాస భారతీయులు మన దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేస్తున్నారని, విద్యా, వైద్య రంగాల్లో మెరుగైన సేవలు అందించడానికి పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు చేయూతనివ్వాలని కోరారు. సామాజిక బాధ్యతగా పేద విద్యార్థులకు విద్యనందించేందుకు తమవంతు సాయం అందించాలని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి విజ్ఞప్తి చేశారు.

# హర్యానాలో విజయం కాంగ్రెస్‌దే

### రాహులే కాబోయే ప్రధాని!

### కొండా సురేఖ అంశంలో ఎఐసిసి వివరణ అడగలేదు

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** హర్యానాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతున్నదని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ప్రకటిం చారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ జెండా ఎగురబోతుందని రాహుల్ ప్రధాని కావడం ఖాయమని స్పష్టం చేశారు. దేవాదాయ,అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై ఏలాంటి వివరణ ఏఐసిసి అడగలేదని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు.

ఆయన మాట్లాడుతూ కొండా సురేఖ అభ్యంతరకర ప్రకటనలపట్ల అఖిలభారత కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా తీసుకున్నారని ఆమెను మంత్రిమండలి నుంచి తొలగిస్తారని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో నిజంలేదని మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడంతో వివాదం ముగిసిందని ఆయన చెప్పారు. పార్టీలోనూ ఏలాంటి చర్చ జరగలేదని అన్నారు. ప్రతిపక్షపార్టీకి అనుకూలంగా ఉండే సోషల్ మీడియా ఉద్దేశ్యపూర్వకంగా బురదజల్లుతున్నదని ఆయన తెలిపారు.

ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారాలు చేసే అనైతిక విధానం మానుకోవాలని హితవు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు తర్వాలో జరుగుతాయని కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో గెలిచే అభ్యర్థులను ఎంపిక చేసుకొని గెలిపించుకొనే బాధ్యత కార్యకర్తలపై ఉంటుందని ఆయన తెలిపారు. పార్టీ జెండాను మోసిన వారికి గౌరవం లభిస్తుంని వారిని పార్టీ నేతలు వచ్చి గెలిపించుకుంటామని తెలిపారు.

# జిల్లాల్లోనూ 'గోపా' బలోపేతానికి కృషి

### రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గ సమావేశంలో మంత్రి పొన్నం



గోపా రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 6, ప్రభాతవార్త:** గోపాను జిల్లాల్లో కూడా బలో పేతం చేసి పేదగౌడ విద్యార్థులు, గీత కార్మికుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం నెక్లెస్‌రోడ్డులోని నీరా కేఫ్‌లో గోపా రాష్ట్ర కమిటీకి నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ సభలో పొన్నం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ యువ జనులు, పేద, విద్యార్థులు, గీత కార్మికుల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మీ సహకారానికి నా సహాయం కూడా ఉంటుందని మంత్రి తెలిపారు. విద్య, బీసీ సంక్షేమ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంక టేశంగౌడ్ నూతనంగా ఎన్నికైన గోప అధ్యక్షుడు బండి సాయన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి జి.వి.శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారి మెగిలి రఘునాథ్‌గౌడ్, ఉపా ధ్య క్షులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, కార్యవర్గ సభ్యులు 50మందితో ఒకేసారి ప్రమాణం చేయించారు. బుర్రా వెంకటేశంగౌడ్ మా ట్లాడుతూ గోపా 50 సంవత్సరాల క్రితం సంఘంగా ఏర్పడిందన్నారు. ఈ సంఘాన్ని జిల్లా, మండల, గ్రామస్థాయిలలోనూ కమిటీలు ఏర్పడే విధంగా నూతన కమిటీ ప్రయత్నించి, గోపా లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. కార్య క్రమంలో మాజీ మంత్రి దేవేందర్ గౌడ్, జి.రాజేశం గౌడ్, డా.వి.శ్రీని వాస్‌గౌడ్, మాజీశాసన మండలి చైర్మన్ కే.స్వామి గౌడ్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కిగౌడ్, బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మె ల్సీలు రాజలింగంగౌడ్, గంగాధర్‌గౌడ్, లక్ష్మీ నారాయణగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కె.సత్య నారాయణగౌడ్, కూన శ్రీశైలంగౌడ్, భిక్షమయ్య గౌడ్, నందీశ్వర్‌గౌడ్ తదితరులతోపాటు వివిధ రకాల గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎడ్‌సెట్ స్పెషల్‌రౌండ్ కౌన్సెలింగ్

### 8 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం.. 11 సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగం గా నేటి(సోమవారం) నుంచి స్పెషల్ రౌండ్ కౌన్సెలింగ్‌ను నిర్వహించ నున్నారు. ఈ నెల 7న ఇప్పటి వరకు ఎడ్‌సెట్-2024కి దరఖాస్తు చేసుకోని వారి దరఖాస్తు చేసుకొని.. వారి సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 7, 8 తేదీల్లో తమ వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారితోపాటు.. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసుకొని ఫేజ్-1, ఫేజ్-2లోనూ సీట్లు పొందలేని వారు నేరుగా వెబ్ ఆప్షన్లను ఇవ్వొచ్చని కన్వీనర్ తెలిపారు. ఈ నెల 8న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. ఈ నెల 11న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీట్లు పొందిన వారు ఈ నెల 14 నుంచి 17 వరకు కాలేజీల్లో చేరాలని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో ఎడ్‌సెట్-2024కి సీట్ల కేటాయింపును పూర్తి చేశారు.

ఈ నేపథ్యంలో ఇప్పుడు స్పెషల్ రౌండ్ కౌన్సెలింగ్‌కి అవకాశం కల్పించారు. గత నెల 26న తుది విడత సీట్ల కేటాయింపులో భాగంగా.. 9,616 కన్వీనర్ సీట్లకి గానూ .. 6928 సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన విద్యార్థులు సెప్టెంబర్ 30 వరకు ఆయా కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పించారు.

తుది విడతలో 11,087 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 6928 మందికి సీట్ల కేటాయింపు చేశారు. ఎడ్‌సెట్- 2024 కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జూలై 31న జారీ చేసి కౌన్సెలింగ్‌ను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. మొదటి విడతలో కన్వీనర్ కోటాలో 14,211 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటి కోసం 16,841 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వారిలో 9817 మందికి సీట్ల కేటాయింపు చేశారు. వారిలో 4,841 మంది కాలేజీల్లో చేరినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు తెలిపారు. తుది విడతలో 9616 కన్వీనర్ కోటా సీట్లు అందుబాటులో ఉంటే.. వాటి కోసం 11,087 మంది వెబ్ ఆ ప్షన్లు ఇవ్వగా.. వారిలో 6928 మందికి సీట్ల కేటాయింపు చేశారు. ఇప్పుడు స్పెషల్ రౌండ్ కౌన్సెలింగ్‌కి అవకాశం కల్పించారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

### జిజెఎల్ఎ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

### మరోసారి సంస్థ అధ్యక్షుడిగా మధుసూదన్‌రెడ్డి ఎన్నిక

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకి మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్రకార్యవర్గం తీర్మానం చేసింది. జీజేఎల్ఏ తెలంగాణ మూడవ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు హైదరాబాద్‌లో జరిగాయి. సమావేశాల్లో తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి పాల్గొన్నారు. జీజేఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కౌన్సిల్ మీటింగ్స్ జరిగాయి. ఆదివారం జరిగిన రాష్ట్ర కౌన్సిల్‌లో రాష్ట్ర అధ్యక్షులుగా తిరిగి పి మధుసూదన్‌రెడ్డి ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బలరామ్ జాదవ్ ఎన్నిక కాగా.. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఈ శ్రీనివాసరెడ్డిని ఎన్నుకున్నారు. కొత్తగా ఏర్పడిన నూతన కార్యవర్గం 2024-2027 వరకు మూడు సంవత్సరాల పాటు కొనసాగనుంది. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యాస్థితిగతులు మరియు సమస్యలపై సమావేశంలో చర్చించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని.. దాంతోపాటు ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థ కుదేలైందనీ.. దేశంలోనే ధనిక రాష్ట్రంగా ఊదరగొట్టిన ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పట్టుమని 10 శాతం నిధులను కూడా కేటాయించలేదని వారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యకు కేటాయించిన 7.5 శాతం నిధులపై కూడా సమావేశం అసంతృప్త వ్యక్తం చేసింది. సమావేశంలో తీసుకున్న తీర్మానాలను మీడియాకి తెలిపారు. రాష్ట్రంలో 10ప్లస్ 2ప్లస్ 3 విద్యా విధానాన్ని యధావిధిగా కొనసాగించి, ఇంటర్మీడియట్ విద్యా అస్థిత్వాన్ని ఆవశ్యకతను గుఇర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అమలు పరుస్తున్న ఉచిత విద్యకు ప్రతి సంవత్సరం రూ. 5 కోట్ల నిధులు కేటాయించాలి. నూతనంగా ప్రారంభించిన గవర్న మెంట్ జూనియర్ కాలేజీలకి సిబ్బందిని నియ మించాలనీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

# అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖరి స్పష్టం చేయాలి

### ఇబిసిల జోలికి వస్తే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తాం

### వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** అగ్రవర్ణ పేదల ఈడబ్ల్యుఎస్, రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ తన వైఖరిని స్పష్టం చేయాలని ఇబిసి జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి స్పష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. కొంత మంది మేధావులు తమ రాజకీయ పార్టీలో ఉన్న విభేదాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయంగా వారి ప్రత్యర్థులను దెబ్బతీసే కుట్రలో భాగంగా అగ్రవర్ణ పేదల కడుపుకొట్టే కుట్రలు పన్నుతున్నారన్నారు. పేదరికం అనేది ఒక కులం, ఒక మతం, ఒకనప్రాంతానికి పరిమితం కాదన్నారు.

అన్ని కులాలలో, అన్ని మతాలలో పేదలు, ధనికులు ఉన్నారన్నారు. అగ్రవర్ణ పేదల దుస్థితిని గమనించిన ప్రధాని మోడి విద్య, ఉద్యోగాలలో 10శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారన్నారు. దీనికి ప్రధానంగా 103 రాజ్యాంగ సవరణ చేశారన్నారు. బిజెపి ఈడబ్లుఎస్‌పై స్పష్టంగా ఉందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో తన వైఖరిని వెల్లడించలేదన్నారు. కాంగ్రెస్ తన వైఖరి స్పష్టంగా ప్రకటించాలన్నారు. లేనిపక్షంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అగ్ర వర్ణ పేదలను సంఘటితం చేసి కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బహిర్గం చేస్తామని వెల్లడించారు. రాజకీయంగా ముఖ్యమంత్రలను, మంత్రులను మార్చుకోవడం కోసం మీరు వేసే ఎత్తుగడలో అగ్రవర్ణ పేదలను బలిచేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా ఈబిసిల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా భారతదేశంలో ప్రత్యేకంగా ఈబిసి కార్పోరేషన్, ఈబిసి స్టడీ సర్కిల్స్, ఈబిసిలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే వరకు మా పోరాటం కొనసాగుతుందన్నారు.

## మంత్రులతో ముఖాముఖికి నేడు తుమ్మల నాగేశ్వరరావు హాజరు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమానికి సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు హాజరుకానున్నారు. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం జరుగాల్సిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ తన స్వంత జిల్లా నిజామాబాద్ కు వెళ్ళడంతో వాయిదా పడింది. టిపిసిసి అధ్యక్షుడిగా పదవిబాధ్యతుల చేపట్టాక స్వంతజిల్లాకు తొలిపర్యటన చేశారు. సోమవారం ఈ కార్యక్రమం జరుగుతుంది. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పాల్గొన్నారు. సోమవారం ముఖాముఖి మూడవ కార్యక్రమానికి తుమ్మల హాజరుకానున్నారు. ప్రజలు భారీ ఎత్తున వచ్చి వారి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

## జలమండలిలో మళ్లీ ఒటిఎస్

### 31వ తేదీ వరకు అమలు.. ఆలస్య రుసుం, వడ్డీ మాఫీ

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** జలమండలి వినియోగదారులు వన్‌టైం సెటిల్‌మెంట్ పథకాన్ని వినియోగించుకోవాలని జలమండలి ఎండి కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించేందుకు ఈ పథకం ఉపయోగ పడనుంది. జలమండలి పరిధిలో నీటి బకాయిలు పెరిగిపోతుండడంతో వాటిని తగ్గిచేందుకు ఓటిఎస్‌ను అమలు చేయాలని జలమండలి ప్రభుత్వానికి గతనెల 19న లేఖ రాసింది. ఈక్రమంలో ఓటిఎస్‌కు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఓటిఎస్ కింద వినియోగదారులు తమ బకాయిలను ఎలాంటి ఆలస్య రుసుం, వడ్డీ లేకుండా చెల్లించవచ్చునన్నారు. ఈ పథకం అక్టోబరు నెలాఖరు వరకు అమలలో ఉంటుంది. జలమండలిలో గతంలో రెండు సార్లు వన్‌టైనం సెటిల్‌మెంట్ స్కీం అమలు చేశారు. 2016, 2020లో అమలు చేశారు. ఓటిఎస్ ఈనెల 31వ తేది వరకు మాత్రమే అమలులో ఉండదనుంది. నల్లా కనెక్షన్ యాక్టివ్‌లో ఉన్న వారికి మాత్రమే ఈ పథకం వర్తించనుంది. ఒకేసారి బిల్లు చెల్లిస్తే, ఆలస్య రుసుం, వడ్డీకూడా మాఫీ చేశారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే వినియోగదారులు భవిష్యత్తులో 24 నెలల పాటు తప్పనిసరిగా క్రమంగా బిల్లులు చెల్లిస్తామని అఫిడవిట్ ఇవ్వాల్సి ఉంటుంది. నల్లా బిల్లుల బకాయిలపై వడ్డీ మాఫీ కోసం అధికారులకు స్థాయిని నిర్ణయించారు. మేనేజర్ స్థాయిలో రూ.2000, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.10వేల వరకు, జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.లక్ష,చీఫ్ జనరల్‌మేనేజ్ స్థాయిలో లక్షకంటే ఎక్కువ మాఫీ చేసే అధికారం ఉంది. దీర్ఘకాలికంగా బిల్లులు చెల్లించని వినియోగదారుల కోసం ఈ ఓటిఎస్ పథకాన్ని తీసుకుని వచ్చామని ఎండి అశోక్‌రెడ్డి తెలిపారు.


## బోనస్ సన్నాల గుర్తింపునకు కాలిపర్స్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** ఈ వానాకాలం మార్కెటింగ్ సీజన్ నుండి సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చేందుకు సర్కార్ సన్నాహాలు చేస్తోంది. అయితే ఈ సన్నాలను గుర్తించేందుకు ప్రత్యేక పరికరాలను కొనుగోలు చేస్తోంది. సన్న రకాల ధాన్యం పొడవు, వెడల్పు కొలతలను లెక్కించేందుకు గాను కాలిపర్స్ పరికరాలను వినియోగించనుంది. అందుకు అవసరమైన కాలిపర్స్ పరికరాలను అధికారులు కొనుగోలు చేసి అందుబాటులోకి తెస్తున్నారు. ఈ వానాకాలం మార్కెటింగ్ సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 7,100 వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ లెక్కన రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 వేల వరకూ కాలిపర్స్ పరికాలు అవసరం అవుతాయని అంచనా. ఈ పరికరాలతో సన్న రకం ధాన్యం కొలతను లెక్కించి తద్వారా కొనుగోలు కేంద్రాల్లో వాటిని గుర్తించనున్నారు. ఈ కొలతల అనంతరం నిబంధనల మేరకు ఉన్న ధాన్యానికి మాత్రమే సన్న రకంగా గుర్తించి వాటికే బోనస్ ఇవ్వనున్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

## రాష్ట్రంలో 48.90 లక్షలకు చేరిన ఉచిత విద్యుత్ కనెక్షన్లు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో గృహ జ్యోతి థకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 49 లక్షలకు చేరింది. జూలై నాటికి ఈ పథకం కింద 46.19 లక్షల మందికి వర్తింప చేయగా, అగస్టు నాటికి ఈ సంఖ్య 48.90 లక్షలకు చేరాయి. రాష్ట్రంలో గృహ వినియోగ కనెక్షన్లు దాదాపు 1 కోటి 31 లక్షల 48 వేల కనెక్షన్లు ఉండగా, ఇందులో నెలకు 200 యూనిట్ల వరకూ వాడేవి 1 కోటి 5 లక్షల సర్వీసులు ఉన్నాయి. ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత విద్యుత్ నిమిత్తం తెలంగాణ వ్యాప్తంగా 81,54,158 మంది నుంది దరఖాస్తులు వచ్చాయి. వీటిలో చాలా మంది రేషన్ కార్డు, ఆధార్, సెల్‌ఫోన్ నంబర్లను సక్రమంగా నమోదు చేసుకోలేదు. మొత్తంగా దరఖాస్తుదారుల్లో 10 లక్షల మందికి అసలు రేషన్ కార్డు లేదని తేల్చారు. హైదరాబాద్ పరిధిలో 49.50 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో నెలకు 200 యూనిట్లు లోపు కరెంటు వినియోగించే కనెక్షన్లు 30 లక్షల వరకూ ఉన్నాయని అంచనా. కానీ 19.85 లక్షల మంది మాత్రమే ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకోగా, వీటిలో 5 లక్షల దరఖాస్తుల్లో రేషన్ కార్డు లేవని తేలింది.

దాదాపు 10 లక్షల మంది అసలు దరఖాస్తు చేసుకోలేని అధికారులు చెబుతున్నారు. దీంతో చాలా మంది అర్హులైన వినియోగదారులకు ఈ పథకం లబ్ది పొంద లేకపోయారు. ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తుల్లోని వివరాలను కొందరు ఆపరేటర్లు సక్రమంగా ఆన్‌లైన్‌లో వాటిని పొందుపరచ లేదు. మరి కొందరు అవగాహన లేక కొన్ని పథకాలకు టిక్ చేయలేదు. ఇలా అర్హులైన వారు ఉచిత విద్యుత్‌కు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజా పాలన వివరాలను మరల అప్‌డేట్ చేయించుకుందుకు అవకాశం ఏర్పడింది. దీంతో మరి కొందరికి ఈ పథకం విస్తరించి ఉచిత విద్యుత్ కనెక్షన్ల సంఖ్య పెరుగుదల చోటు చేసుకుంది.



## బంజారా జాతిని ప్రధాని మోడీ గుర్తించారు

### మాజీ ఎంపి సీతారాం నాయక్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** గాలిలో దీపంలా కొట్లాడుతున్న బంజరాజాతిని ప్రధానమంత్రి మోడీ గుర్తించారని మాజీ ఎంపి సీతారాం నాయక్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి, బిజెపి ఎస్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు బాబినాయక్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా.కళ్యాణ్‌నాయక్‌లతో కలిసి మాట్లాడారు. 75 సంవత్సరాల భారతదేశంలో ఏ ప్రధాన మంత్రి బంజరాలను గుర్తించి మాట్లాడలేదన్నారు. బంజారాల సంస్కృతి సంప్రదాయాలను వెలుగులోని తీసుకురావాలని బంజారా మ్యూజియంను ప్రారంభించిన మోడికి దేశ విదేశాలలో ఒకే వేష, భాష కలిగిన బంజారాల పక్షాన దన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో 10 శాతం గిరిజనులలో ఆరు శాతం నుంచి ఏడు శాతం వరకు బంజారాలు ఒకే భాష మాట్లాడేవారు ఉన్నారన్నారు. దేశాభివృద్ధి కోసం బంజారాలు ఎంతో కష్టపడ్డారో తెలుసునని మోడి కొనియాడారన్నారు. బందారాల చరిత్రను బయటికి తీసుకురావడానికి ప్రయత్నం మోడికి కృతజ్ఞతలు తెలిపారు. యుపిఎ ప్రభుత్వం బంజారాలను రాజ్యాంగంలో చేర్చకుండా రాజ్యాంగాన్ని ఉల్లంఘించిందిదన్నారు.

తెర

# వరుణ్ తేజ్ 'మట్కా' టీజర్ విడుదల



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తన తదుపరి చిత్రం మట్కా కోసం ఇంతకు ముందు చేయని ప్రయత్నం చేశాడు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌లపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మించిన కరుణకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా మట్కా కింగ్‌గా ఎదిగిన ఒక సాధారణ వ్యక్తి యొక్క ప్రయాణాన్ని వివరిస్తుంది. విజయవాడ రాజ్ యువరాజ్ థియేటర్‌లో అభిమానుల సమక్షంలో మట్కా టీజర్ విడుదలైంది. ఈ సందర్భంగా వరుణ్‌తేజ్ మాట్లాడుతూ, అమ్మవారి దీవెనలు కావాలని విజయవాడలో మా సినిమా టీజర్‌ను విడుదల చేయాలనకున్నాం అందులో మీ అందరి చేతుల ద్వారా విడుదల చేయడం ఆనందంగా ఉంది. అభిమానులు మా కుటుంబ సభ్యులు బాబాయ్, పెద్దనాన్న అందరికీ థాంక్స్.1960లో వైజాగ్‌లో జరిగే కథ, టీజర్‌లో కొంత చూశారు. ట్రైలర్‌తర్వాత కథ గురించి ఇంకా విషయాలు తెలుస్తాయి.గర్వంగా చెప్పుకోదగ్గ సినిమా మట్కా అవుతుందని చెప్పగలనని అన్నారు.

దర్శకుడు కరుణకుమార్ మాట్లాడుతూ, దేవి నవరాత్రుల సందర్భంగా మీ ముందు రిలీజ్ చేయాలని టీజర్ రిలీజ్ చేశాం. వరుణ్‌ని ఇప్పటి వరకు చూడని విధంగా చూస్తారు నవంబర్ 14న థియేటర్‌లో సినిమా చూడండని అన్నారు.

నిర్మాత రజనీ తాళ్లూరి మాట్లాడుతూ.ఈ సినిమా కథ దర్శకుడు వరుణ్‌తేజ్‌ను దృష్టిలోపెట్టుకుని రాశారు. వరుణ్ చాలా బాగా చేశారు. ఇందులో 6సాంగ్స్, 9ఫైట్లు వున్నాయి.నవంబర్14 సినిమా చూసి ఎంజాయ్ చేయండని అన్నారు.

నిర్మాత విజయేంద్ర రెడ్డి మాట్లాడుతూ.ఈ కథ వరుణ్‌కోసం అన్నట్లనిపించిది మంచి కమర్షియల్ ఎంటర్‌టైనర్. ఇంతముందు ఓ లెక్క ఈ సినిమా నుంచి వరుణ్ కటౌట్ మరో లెక్క. జీవి.ప్రకాష్ సంగీతం అద్భు తంగా ఇచ్చారని అన్నారు.

ఈ టీజర్ ఒక ఉత్తేజ కరమైన ప్రమోషనల్ జర్నీకి నాంది పలికి సినిమా చుట్టూ గణనీయమైన సంచాలాన్ని సృష్టిస్తుంది. భవిష్యత్ ప్రమోషన్‌లలో కథానాయకుడి ఆర్క్‌ను అన్వేషించడానికి ఎదురుచూస్తు న్నం దున అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఇంత భారీ అంచనాలతో మట్కా నవంబర్ 14న విడుదల కానుంది.



సినీ జర్నలిస్ట్, నిర్మాత సురేష్ కొండేటి సోషల్ మీడియాలో చాలా పాపులర్ అయ్యారు. సురేష్‌కొండేటి హీరోగా అభిమాని అనే సినిమా ప్రేక్షకుల ముందకు రానుంది. నూతన సంవత్సరం సందర్భంగా ఆ సినిమా అనౌన్స్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా మూవీ టీం ఒక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. అభిమాని ది డైజైర్ ఆఫ్ ఏ ఫ్యాన్ (ఓ అభిమాని కోరిక) అనే ట్యాగ్‌లైన్‌తోనే సినిమా తెరక్కెంది. భూలోకం, యమలోకం చుట్టూ తిరిగే కథతో ఈ చిత్రం రానుందని అర్థమవుతోంది. ఈ చిత్రానికి రాంబాబు దోమకొండ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్‌కే రహ్మాన్, కంద సాంబశివరావు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే,

# 'అభిమాని' మూవీ గ్లింప్స్

అభిమాని చిత్రం త్వరలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలో సురేష్ కొండేటి పుట్టిన రోజు (అక్టోబర్ 6) సందర్భంగా దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతుల మీదుగా గ్లింప్స్ రిలీజైంది.

దర్శకుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ, ఇప్పుడు సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో నటించిన 'అభిమాని' మూవీ గ్లింప్స్ చూడడం జరిగింది. చాలా బాగుంది. 'అభిమాని' అనే టైటిల్ చాలా ఆరోగ్యకరంగా, చాలా బాగుంది. అభిమాని అంటే కేవలం ఫస్ట్‌డే ఫస్ట్ షోకి వెళ్లి సినిమా చూసి కాగితాలు ఎగరేయడం కాదు. తన అభిమాన హీరో చేసే మంచి కార్యక్రమాలు, వారిలో ఉన్న మంచి లక్షణాలు, వారు ఎంతకష్టడి పైకి తెచ్చారో తెలుసుకుని, తాను పాటిస్తూ పదిమందికి చెప్పాలి. అదే ఈ సినిమా యొక్క ముఖ్యఉద్దేశం అని చెప్పారు. నటుడిగా సురేష్ కొండేటి బిజీ అవ్వాలని కోరుకుంటూ ఆల్‌ది బెస్ట్ సురేష్ అన్నారు.

డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, నేను డైరెక్టర్ చేసిన 'అభిమాని' మూవీ గ్లింప్స్ దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతులుమీదుగా విడుదల కావడం నాకు చాలా హ్యాపీగా వుంది. నామీద నమ్మకంతో సినిమాను ప్రొడ్యూస్ చేసిన ఎస్‌కె. రెహమాన్‌గారికి, కందా సాంబశివరావుకి, చాలా చాలా థాంక్స్. అలాగే మా అభిమాని మూవీ గ్లింప్స్ విడుదల చేసిన దర్శకేంద్రని మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.అక్సా ఖాన్ మాట్లాడుతూ, నేను నటించిన అభిమాని మూవీ గింప్స్ దర్శకుడు రాఘవేంద్రరావు చేతుల మీదుగా విడుదల కావడం మా టీం అందరికీ హ్యాపీగా వుంది నన్ను ఈ పాత్రకు ఎంపిక చేసి టీంకి, ప్రేక్షకుల సపోర్టు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.సురేష్ కొండేటి మాట్లాడుతూ, దర్శకుడు రాఘవేంద్రరావు నా పరిచయం కొన్ని దశాబ్దాలనాటిది. పంపిణీదారుడుగా నా కెరీర్‌మొదలైంది. రాఘవేంద్ర పర్యవేక్షణలో వచ్చిన స్టూడెంట్ నం.1తో రాజమౌళి దర్శకుడిగా పరిచయమయ్యారు.ఈ సినిమా వెస్ట్ గోదావరి డిస్ట్రిక్‌లో నేను పంపిణీచేశాను. నిర్మాతగా మారాను,ఫిల్మ్ జర్నలిస్టుగా ఉన్న నన్ను సినిమా ఇండస్ట్రీలో నిలబడేలా చేసింది రాఘవేంద్ర గారే.అలాంటి రాఘవేంద్రరావు చేతుల మీదుగా అభిమాని సినిమా గ్లింప్స్ విడుదల కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇందులో నాది ప్రధాన పాత్ర రాఘవేంద్ర ఆశీస్సులతో ఈ సినిమా మంచి విజయం పొందుతున్నందని, నటుడిగా నేను మరోస్థాయికి చేరుకోవడానికి ఆ విజయం దోహదం చేస్తుందని భావిస్తున్నానని అన్నారు.

# 'త్రికాల' టైటిల్ పోస్టర్ రిలీజ్



శ్రద్ధాదాస్, అజయ్, మాస్టర్ మహేంద్రన్ ప్రధానపాత్రధారులుగా రిత్విక్ సిద్ధార్థ్ సమర్పణలో మినర్వా పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ చిత్రం 'త్రికాల'. 'స్కిప్ట్ ఆఫ్ గాడ్' ట్యాగ్‌లైన్ మణి తెల్లగూటి దర్శకత్వంలో రాధికా శ్రీనివాస్ నిర్మాతగా, శ్రీ సాయి దీప్ చాట్ల, వెంకట్ రమేష్ దాది, ఓంకార్ పవన్‌లు సాహా నిర్మాతలుగా ఈ చిత్రాన్ని నిర్మించారు. చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్‌కార్యక్రమాలను పూర్తి చేసుకుంటోంది. విజువల్ గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యమున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

భారీ బడ్జెట్‌తో ఫాంటసీ, హారర్ జోనర్ మూవీగా కుమారి ఖండం నేపథ్యాన్ని ఆధారం చేసుకుని, నేటి కాలానికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసి సినిమాను తెరకెక్కించారు. కుమారి ఖండాన్ని పరిచయం చేస్తూనే మూలకథకు పురాణ నేపథ్యంతో పాటు నూతన హంగులను అద్దుతూ టీమ్ సినిమాను ఆవిష్కరించింది. దేవి చిత్రంలో బాల నటుడిగా మెప్పించిన మహేంద్రన్ ఈ చిత్రంతో ప్రధానపాత్రదారుడుగా మీ ముందుకు వస్తున్నారు. సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ అందించేలా ఈ సినిమాను దర్శకుడు మణి తెల్లగూటి అండ్ టీమ్ రూపొందిస్తున్నారు. త్వరలోనే మరికొన్ని విశేషాలను తెలియజేస్తామని యూనిట్ తెలియజేసింది.

# 'మా నాన్న సూపర్ హీరో' ట్రైలర్ విడుదల




నవ దళపతి సుధీర్ బాబు నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా నాన్న సూపర్ హీరో' టీజర్‌ను ఆవిష్కరించినప్పటి నుండి భారీ స్థాయిలో అభిమానుల్లో సందడి చేసింది. టీజర్ నిజంగానే సినిమా పూర్వాపరాలను పరిచయం చేసింది. మొదటి రెండు పాటకు కూడా మంచి ఆదరణ లభించింది. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహించగా, సిఎఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో వి సెల్యూలాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను ఈ రోజు ఆవిష్కరించింది. సూపర్‌స్టార్ మహేష్‌బాబు ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ ఎలా వుందంటే.. పేదరికంతో కొట్టుమిట్టాడుక్ను సాయిచంద్ డబ్బు కోసం తన కొడుకును అమ్మేయాలనే హృదయాన్ని కదిలించే నిర్ణయం తీసుకున్నాడు. సుధీర్ తనను తండ్రిలా పెంచిన సాయాజీ షిండేకి అంకిత భావంతో ఉన్నాడు.అసలు తండ్రి సుధీర్ జీవితంలోకి మళ్లీ ప్రవేశించినప్పుడు కథ రక్తికడుతుంది. డ్రామాను తీవ్రతరం చేస్తుంది. తన తండ్రికి సహాయం చేయడానికి సుధీర్ సాహసోపేతమైన అడుగు వేస్తాడు. ఇది ఊహిం చని ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇందులో సుధీర్ తన పేరును మహేష్‌బాబు అని సరదాగా చెప్పుకునే చమత్కారమైన సందర్భం కూడా వుంది కూడా.దానికి సాయిచంద్ హాస్యభరితంగా సమాధానం చెప్పాడు. దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకర హృదయానికి హత్తుకునేలా కథను అందించాడు. తండ్రీ కొడుకుల మధ్య బంధాన్ని చక్కగా రాసుకున్న పాత్రలు అద్భుతంగా చిత్రీకరించాయి. సుధీర్ బాబు తన పాత్రలో పూర్తిగా లీనమై, తన పాత్రకు తాజా భావోద్వేగాలను జోడించే అసాధారణ నటనను అందించాడు. సాయిచంద్, షియాజీ షిండే తమ పాత్రల్లో మెరిశారు. సుధీర్‌బాబు ప్రేమికురాలిగా ఆర్నా నటిస్తుండగా, ట్రైలర్‌లో రాజు సుందరం కూడా కనిపించాడు.

# 'హరుడు' చిత్రం గ్లింప్స్ విడుదల



శివరామరాజు ఫేమ్ వెంకట్ తొలిసారి మాస్ హీరోగా నటిస్తున్న చిత్రం హరుడు. డాక్టర్ ప్రవీణ్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాజ్ తాళ్ళూరి దర్శకుడు. షూటింగ్ పూర్తిచసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు చురుగ్గా సాగుతున్న హరుడు చిత్రం గ్లింప్స్ ప్రసాద్ ల్యాబ్‌లో విడుదల చేశారు. అనంతరం నిర్మాత డాక్టర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, సినిమా ఈ స్థాయికి రావడానికి కారణం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేశారు. ఈ సినిమా దర్శకుడు రాజ్ తాళ్ళూరి రాత్రింబవళ్ళు పని చేశారు. హీరో వెంకట్,శ్రీహరి, సలోని, హెబ్బా పటేల్ నటించారు. ఇందులోని పాటలు ఆదరణ పొందేలావున్నాయి. జెన్నా పాటలకు సంగీతం బాగా సమ కూర్చారు. ఈ రోజు విడుదలైన గ్లింప్స్ చాలా బాగున్నాయి. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.దర్శకుడు రాజ్ తాళ్ళూరి మాట్లాడుతూ,ముందుగా నిర్మాత డాక్టర్ ప్రవీణ్ రెడ్డికి థాంక్స్.ఐదు నిముషాల్లోనే కథవిని ఓకేచేశారు. నాకు దర్శకుడు టీమ్‌సపోర్ట్‌గా వుండడంతో అవుట్‌పుట్ బాగావచ్చింది అన్నారు. హీరో వెంకట్ మాట్లాడుతూ,హరుడు చిత్రం కమర్షియల్ ఎలిమెంట్‌తో మాస్ ఎంటర్‌టైనర్‌గా వుంటుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా 60 శాతం పూర్తయింది. నిర్మాత డాక్టర్ అయినా.. సినిమాపై తపనతో వచ్చారు. ఆయనకు మంచి హిట్ పడాలని ఆశిస్తున్నాను. నాకు పవర్ ఫుల్ రోల్ దర్శకులు ఇచ్చారు. మాస్ పాత్ర నేను మొదటిసారి చేశాను. నా పాత్రకు ధీటుగా హెబ్బా పటేల్ పాత్ర వుంటుంది. అలాగే నటశాసింగ్ మరో పాత్ర చేసింది. స్పెషల్ సాంగ్‌లో సలోని చేశారు. ఇందులో ఐదు పాటలు న్నాయి. సంగీత దర్శకుడు మణి జెన్నా మంచి బాణీలు ఇచ్చారు. మాస్ సిని మాకు ఫైట్స్ కీలకం. శివ రాజ్ మాస్టర్ బాగా కంపోజ్ చేశార న్నారు.




# 'మిస్టర్ ఇడియట్' సినిమా ట్రైలర్, సాంగ్ సక్సెస్ సెలబ్రేషన్స్

మాస్ మహారాజ్ రవితేజ్ తమ్ముడు రఘుకొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్'. ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజె ఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పీ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జెజే ఆర్ రవిచంద్ 'మిస్టర్ ఇడియట్' సినిమాను నిర్మిస్తు న్నారు. గౌరీ రోణంకి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్‌కు రెడీ అవుతోంది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'మిస్టర్ ఇడియట్' ట్రైలర్, 'కాంతార కాంతార..' లిరికల్ సాంగ్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ధృవ ఫ్యాషన్ టెక్నాలజీ కాలేజ్‌లో విద్యార్థుల కేరింతల మధ్య 'మిస్టర్ ఇడియట్' ట్రైలర్, 'కాంతా కాంతా..' సాంగ్ సక్సెస్ సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో మూవీ టీ ఎ్ ం పాల్గొని తమ హ్యాపీనెస్ స్టూడెంట్స్‌తో షేర్ చేసుకున్నారు. ఈ సందర్భంగా 'రంగస్థలం' మహేష్ మాట్లాడుతూ ఎంతో మందిని స్టైలిష్‌గా మార్చే ఫ్యాషన్ డిజైనర్స్ మీరంతా మీలో ఒకరి గురించే మిస్టర్ ఇడియట్ సినిమా ఉంటుంది. నా ఫ్రెండ్స్ కూడా ఫ్యాషన్ డిజైనర్స్ ఉన్నారు. మిస్టర్ ఇడియట్ సినిమా సక్సెస్ కావలి. ఎందుకంటే ఈ సినిమా నిర్మాతకు సినిమా అంటే ఇష్టం అన్నారు. సింగర్ రాహుల్ మాట్లా డుతూ, మిస్టర్ ఇడియట్ సినిమాలో కాంతార కాంతార పాట పాడే అవకాశం రావడం రావడం హ్యాపీగా ఉంది. ఈ పాటు మీకు నచ్చిందనుకుంటున్నా. పాట ఎంత హిట్టయ్యిందో ఈ సినిమా కూడా అంతే పెద్ద సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, మీ కాలేజ్‌కు వచ్చి మీ అందరి సమక్షంలో కాంతార కాంతార సాంగ్ సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకోవడం ఆనందంగా వుంది. ఈ సినిమా సక్సెస్ ఫుల్ సినిమాగా మారాలని కోరుకుంటున్నానని అన్నారు.



నిర్మాత జెజే ఆర్ రవిచంద్ మాట్లాడుతూ, ఈ రోజు మా మూవీ వెంట్ బాగా జరగడానికి కారణం. నా ఫ్రెండ్ వెంకట్ రెడ్డి ఆయన మా మూవీ తరఫున థాంక్స్ చెబుతున్నాను. ఈ రోజు దర్శకురాలి గౌరీ పుట్టిన రోజు. ఆమెకు బర్త్‌డే విశేస్ చెతున్నాం. ఇండస్ట్రీలో చాలా మంది వారసులుగా వచ్చి స్టార్స్‌గా ఎదిగారు.టాలెంట్ హార్డ్‌వర్క్ మాత్రం స్టార్స్‌గా నిలబెడుతుంది. మాధవ్‌లో ఆ కష్టపడే తత్వం ఉంది. అతనికి మంచి భవిష్యత్ ఉందన్నారు.

డైరెక్టర్ గౌరీ రోణంకి మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ సినిమా షూటింగ్ టైమ్‌లో స్టూడెంట్స్ మాకు సపోర్టు చేశారు. మీ అందరి సపోర్టుతో మామూవీ పెద్ద సక్సెస్ అవుతుందని అన్నారు.

హీరోయిన్ సిమ్రాన్ మాట్లాడుతూ. మా మిస్టర్ ఇడియట్ సినిమాలో నేను ఫ్యాషన్ డిజైనర్‌కా కనిపిస్తా. మా సినిమా నవంబర్‌లో రిలీజైంతుంది అన్నారు. హీరో మాధవ్ మాట్లాడుతూ, ధృవ ఫ్యాషన్ టెక్నాలజీ స్టూడెంట్స్ హాయ్. మీరంతా పార్టిసిపేట్ చేసినందుకు థాంక్స్. మీరు చూపి స్తున్న ఎంకరేజ్ మాటీమ్‌కు ఎంతో ఎనర్జీ ఇస్తుంది. మా మూవీ ట్రైలర్, సాంగ్ నచ్చాయని నమ్ముతున్నాం. మా సినిమాను మీరు ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు.

# 'విశ్వం' హిలేరియస్ ఎంటర్ టైనర్

## -దర్శకుడు శ్రీను వైట్ల



మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. రీసెంట్‌గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలు మరింత పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనెపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. గోపీచంద్, కావ్యథాపర్‌పై విడుదల రొమాటిక్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. దసరా కానుకగా విశ్వం సినిమా అక్టోబర్ 11న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీనువైట్ల మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఆ విశేషాలు

**గోపీచంద్‌తో విశ్వం ఎలా మొదలైంది?**

గోపీచంద్, నేను ఎప్పటి నుంచో సినిమా చేయాలనుకున్నాం.అందుకే ఆయన్ను దృష్టిలో పెట్టుకుని కథ రెడీ చేసి వినిపించాను. తను సాటిస్‌ఫై అయి షూట్‌కు వెళదాం అన్నారు. నా శైలిలోకి రావాలంటే 8 నెలలు పడుతుందని టైం తీసుకున్నా. అంతా బాగా వచ్చాక అభిరుచిగల నిర్మాత దోనెపూడి చక్రపాణితో పాటు విశ్వప్రసాద్ జాయిన్ అయ్యాక సినిమాకు మరింత బలం చేకూరింది అందుకే యాక్షన్ హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ చేయాలని డెప్త్ లోకి వెళ్లి ఈ సినిమా చేశాను.

**గోపీచంద్ యాక్షన్ మార్క్ వుంటుందా, మీ తరహా ఎంటర్‌టైన్ వుంటుందా?**

యాక్షన్‌తోపాటు హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీగా వుంటుంది.

**పాప చుట్టూ కథ తిరుగుతుందా?**

ఇందులో పాప పాత్ర కీలకంగా వుంటుంది.

**విశ్వం టైటిల్ గురించి చెప్పండి?**

ఏదో టైటిల్ పెట్టాలని కాకుండా కథ ప్రకారమే పెట్టాం. విశ్వంలో చాలా సీక్రెట్ వుంటాయి. అలాగే ఈ విశ్వంలో కూడా చాలా విషయాలుంటాయి.

కోవిడ్ తర్వాత దర్శకుల ఆడియెన్స్ టేస్ట్‌రిత్యా చాలా మార్చుకోవాల్సి వచ్చింది. మీరెలా అప్‌డేట్ అయ్యారు?

గ్యాప్ వచ్చినా నేను ఎక్కడున్నా సినిమాలు చూస్తూ వస్తున్న మార్పులు గమనిస్తూనే వుంటాను. వీటితోపాటు నా శైలిలో ఎంటర్‌టైన్‌మెంట్ ఎలా చెప్పాలో ఎక్కువ స్టగుల్ అయ్యాను.

**గ్యాప్ తీసుకోవడం, సెట్ చేసుకోవడానికి కారణం?**

నేను గ్యాప్ తీసుకున్నా నా శైలిగురించి సోషల్‌మీడియాలో చర్చ జరుగుతుంది. ఫ్రేష్ థీమ్‌తో రావాలని కొంత టైం తీసుకున్నా.

**విశ్వంలో మెయిన్‌థీమ్స్ ఏమిటి? ప్రేక్షకుల సహజత్వం కోరుకుంటున్నాగదా?**

పదేళ్లనాడు హీరో తెలివితేటలు ఏదైనా సాధించగలగడం అనే కథలు వచ్చాయి. ఈ సినిమా అలా ఉండదు. బర్నింగ్ ఇష్యూ. మేకింగ్ వినూత్నంగా వుంటుది నాకు, గోపీకు చాలా ఫ్రెష్ సినిమా అవుతుంది.

**సంగీత దర్శకుడు భరద్వాజ్‌ను తీసుకోవడానికి కారణం?**

తను గతంలో ఓ పాట చేయమంటే బాగా చేశాడు. ఇప్పుడు ఇతను కరెక్టెనా అని అన్నారు. ఆయన ప్రతిభ నాకుతెలుసు.అందుకే రెండు సన్నివేశాలు చెప్పి ట్యూన్‌చేయమన్నా బాగా నచ్చాయి.

**విశ్వం గురించి ఒక్కలైన్‌లో చెప్పాలంటే ఎమి చెపుతారు?**

ఎమోషన్ యాక్షన్ సినిమా అని చెప్పవచ్చు. విశ్వ అనే పాత్ర జర్నీ. ఆయన జర్నీలో ఎలాంటి వ్యక్తుల్ని కలిశారు. చాలా విషయాలు ఉంటాయి.తెరపై చూస్తే అర్థమవుతుంది.

## వారానికోసారి ..



రోజూ అందం, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం ఉండకపోవచ్చు. కానీ వారానికి ఒక్కసారైనా ఈ విషయాలపై కొంత సమయం కేటాయించా లంటున్నారు నిపుణులు.

◆ వారానికి ఒక్కసారైనా హెర్బల్ నూనెలతో శరీరానికి మర్దన చేసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. చర్మం కాంతిమంతంగా మారుతుంది.

◆ తీరిక దొరికినప్పుడల్లా ముఖంలో పేరుకున్న మృతకణాలను తొలగించు కునేందుకు స్క్రబ్ చేసుకుకంటాం. అలానే వారానికోసారైనా శరీరం మొత్తానికి అంటే.. వీపు, మెడ, కాళ్లకు కూడా స్క్రబ్ అవసరం. డీప్ క్లెన్సింగ్ మిల్క్‌ని అందుకోసం ఉపయోగించచ్చు. పాలు, పంచదార వంటి.. సహజసిద్ధమైన పదార్థాలనూ వాడచ్చు.

◆. చర్మంపై మృతకణాలు పోయి నిగారింపు రావాలంటే కనీసం అప్పుడప్పుడు ముఖానికి ఫేసియల్ అవసరం. అలాగని పార్లర్‌కే వెళ్లాలని లేదు. ఇంట్లో పండ్ల గుజ్జులో కూడా ప్యాక్‌లు వేసుకోవచ్చు. తద్వారా ట్యాన్ పోయి ముఖం తాజాగా కనిపిస్తుంది. ☐

## సివంగిల్లై కాపాడారు..

ఎవరైనా ప్రాణాపాయంలో ఉండటం చూస్తే వెంటనే స్పందిస్తాం. చేతనైతే రక్షించడానికి ప్రయత్నిస్తాం లేదా ఎవరినైనా సహాయం చేయాలని కోరతాం. అయితే ఈ ఇద్దరు మహిళలు మాత్రం క్షణం కూడా తమ గురించి ఆలోచించ లేదు. సివంగుల్లా ముందుకు దూకి మరీ ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడారు.

### నదిలో దూకి..నలుగుర్ని కాపాడా..

యమునానది వేగంగా ప్రవహిస్తోంది. గణేశ నిమజ్జనం



మోహినీ

సందడితో అంతా కోలాహలంగా ఉంది. వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తోన్న సమయంలో నలుగురు యువకులు ఒక్కసారిగా నీళ్లలో మునిగిపోయారు. బయటకు రాలేక సహాయం కోసం కేకలేయడం మొదలుపెట్టారు. ఒడ్డున ఉన్న వాళ్లంతా వాళ్లను రక్షించమని అరుస్తున్నారు తప్ప, నదిలోకి దూకడానికి ఎవరూ ధైర్యం చేయలేదు. 18 ఏళ్ల మోహినీ గోస్వామికి ఆ కేకలు వినిపించాయి. అంతే రెప్పపాటులో ఆ ప్రవాహంలోకి దూకేసింది.నతీసి ఒడ్డుకు చేర్చింది. ఆమె ధైర్యానికి అక్కడున్న వారంతా ఆశ్చర్యపోతూనే ప్రశంసల వర్షం కురిపించారు. అసలింతకీ ఆమెకంత ధైర్యం ఎలా వచ్చిందీ అంటే.. మోహినిది ఆగ్రా. ఓ నిరుపేద కుటుంబంలో పుట్టింది. ఎనిమిదో ఏటనే తండ్రిని కల్పోయింది. స్థానిక బాలికల పాఠశాలలో ఇంటర్ చదువుతోంది. చిన్నప్పుడే నాన్న చనిపోవడంతో అమ్మకు అన్నింటి లోనూ సాయం చేస్తుంటా. ఆర్థిక ఇబ్బందులెన్ని ఉన్నా కూడా అమ్మ నన్ను బాగా చదివించాలను కుంటోంది. ఎప్పటికైనా పోలీసు కావాలనే నా కల కోసమే అమ్మ ఎంతో కష్టపడుతోంది. అందుకే స్కూల్ తర్వాత అమ్మతో కలిసి నేను కూకడా యమునానది ఘాట్‌లతో పూలు, పూజాసామగ్రి విక్రయిస్తుంటా. అప్పుడే నలుగురు యువకులు నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడం చూశా. నా కళ్లెదుటే



రష్మి

వాళ్ల ప్రాణాలు కోల్పోవడం భరించలేకపోయా. అందుకే మరో ఆలోచన లేకుండా నదిలో దూకి వాళ్లను రక్షించా. చదువుతోపాటు ఈత కూడా నేర్చుకున్ననాకు అది ఈ రోజు నలుగురిని బతికించడానికి ఉపయోగపడింది. ఇది నాకెంతో సంతోసాన్నీ ఇచ్చింది అంటోంది మోహిని. అక్కడే ఉండి ఆ సాహసం చేసినకూతుర్ని చూసి ఆమె తల్లి అనిత కూడా మెచ్చుకుంది.

### అద్దం పగులగొట్టి..రైలు ఆపి :

బెంగళూరులోని జ్ఞానభారతి మెట్రో స్టేషన్‌లో సెక్యూరిటీ ఆఫీసర్ విధులు నిర్వహిస్తున్నారు రష్మి. ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం సమయం. రద్దీ ఎక్కువగా లేదు. ప్లాట్‌పామ్‌పైకి రైలు వస్తున్నట్లు అనౌన్స్‌మెంట్ వినిపించింది. ప్రయాణికులంతా రైలు ఎక్కడానికి సిద్ధంగా ఉన్నారు. అంతలో ఓ వ్యక్తి ప్లాట్‌పామ్‌పై నుంచి పట్టాలపైకి దూకాడు. అక్కడే ఉన్న రష్మి క్షణాల్లో స్పందించింది. ఇలా జరుగుతుందని కలలో కూడా ఊహించ లేదు. నా పక్కనే నిలబడి ఉన్నాడు. అతన్ని చూసిన ప్పుడు ఎటువంటి అనుమానం రాలేదు. సరిగ్గా రైలు వచ్చే సమయంలో దూకడం చూశా. క్షణంలో ప్లాట్‌ఫామ్‌పై ఉండే ఎమర్జెన్సీ నట్రిప్ సిస్టమ్ (ఈటిఎస్) గుర్తొచ్చింది. ఈ విధుల్లోకి వచ్చేముందు ప్రమాదాల లసమయంలో ఎలా స్పందించా లో ముందుగా శిక్షణ ఇస్తారు. అందుకే వెంటనే ఆ బాక్సు వైపు పరుగు పెట్టా. దాని గ్లాస్‌డోర్ తెరిచే సమయం కూడా లేకపోయే సరికి చేతితో పగలగొట్టి బటన్‌ను యాక్టివేట్ చేశా. దాంతో ట్రాక్‌కు ఎలక్ట్రిక్ కరెంట్ సరఫరా నిలిచిపోయింది. ట్రైన్ డ్రైవరూకూ ఈ సమాచారం అందింది. రైలూ.. ఆగి పోయింది. బాక్సు పగలకొట్టడంతో నా చేతికి గాయాల య్యాయి. చికిత్సతో ఇవి తగ్గుతాయి. అయితే ప్రాణాలు పోతేతిరిగి రావు కదా. అలా పట్టాలపైకి దూకిన వ్యక్తి ప్రాణాలు పోకుండా కాపాడగలిగినందుకు సంతోషంగా ఉంది. ఓ ప్రైవేటు సంస్థలో సేల్స్ మేనేజర్‌గా ఉన్న ఆ వ్యక్తి అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురయ్యా డని, దాంతో ఆత్మహత్యకు ప్రయత్నించాడని తెలిసింది. సమస్యలు అందరికీ ఉంటాయి. అయితే అన్నింటికీ పరిష్కారాలూ ఉంటాయి. ప్రతి సమస్యకూ జీవితాన్ని ముగించుకోవడం మాత్రమే పరిష్కారం కాదు అని చెబుతున్న రష్మి ధైర్యాన్ని మెచ్చుకోనివారంటూ లేరు. ☐

## శ్రీ మహాచండీ దేవి అలంకారం



"రక్ష రక్ష జగన్మాతర్దేవి ! మంగళ చండికే
హారికే విపదాం రాశేః ! హర్ష మంగళకారికే
హర్ష మంగళ దక్షేచ శుభే మంగళ చండికే
మంగళ మంగళార్హేచ ! సర్వ మంగళ మంగళే
సదా మంగళ దే దేవి ! సర్వేషాం మంగళాలయే"
దేవానాం కార్యసిద్ధర్థ్యం మావిర్భవతిసా యదా !
ఉత్పన్నేతి తదా లోకే సా నిత్యా పృథిధీయతే !!

శరన్నవరాత్రి ఉత ్సవాలలో అయిదవ రోజు దుర్గమ్మ 'శ్రీ మహా చండీదేవి'గా భక్తులకు దర్శనమిస్తుంది. దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కొరకు మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతీ త్రిశక్తి స్వరూపిణిగా మహాచండిగా అమ్మవారు ఉద్భవించింది. అమ్మవారిలో సర్వదేవతలు కొలువై ఉన్నారు.

**చండీదేవి అవతార విశ్లేషణ :** చండీదేవి కాళీదేవిని పోలి ఉంటుంది. దయగల రూపంలోను ఒక్కొక్కసారి ఉగ్రరూపంలోను దర్శనమిస్తుంది. దయగల రూపంలో ఉన్నపుడు ఉమా, గౌరి, పార్వతి లేదా హైమవతి, శతాక్షి, శాకాంభరీ దేవి, అన్నపూర్ణ, జగన్మాత మరియు భవానీ అని పిలుస్తారు. అలాగే భయంకరమైన రూపంలో ఉన్నప్పుడు దుర్గ, కాళి మరియు శ్యామ, చండీ లేదా చండిక, భైరవి, చినమస్త మొదలైన పేర్లతో పిలువబడుతుంది. నవరాత్రుల మహోత్సవాల్లో దుర్గాదేవి తొమ్మిది రూపాల్లో ఒకటైన చండీదేవి అవతార ఎలా జరిగిందంటే రాక్షసులు ఇంద్రుడి సింహాసనాన్ని ఆక్రమించడానికి వచ్చినపుడు దేవతలందరూ ఒకేచోట సమావేశమై పరమశివుడి దగ్గరకు వెళ్లి రాక్షసుల ఆగడాలను వివరించగా పరమశివుడు మాతృదేవతను ఆరాధించమని తెలుపగా మాతృదేవత అనుగ్రహంతో తల్లి మహాకాళి ఛండి రూపాన్ని ధరించి మధుకైటబ, మహిషాసుర, శుంభనిశుంబ ఇత్యాధి రాక్షసులను సంహరించింది.

**అమ్మవారి పూజ ఫలితం :** అమ్మవారిని ప్రార్ధిస్తే సర్వదేవతలను ప్రార్ధించినట్లే. అమ్మవారి అనుగ్రహంతో విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారుతారు. ప్రార్ధిస్తే కోరిన కోరికలు సత్వరమే లభిస్తాయి. బ్రహ్మాది దేవతలు అమ్మవారి వైభవాన్ని కీర్తించే శక్తివంతమైన మంత్రాల కదంబమే చండీ లేదా దుర్గా సప్తశతి.

**నైవేద్యం :-** సర్వ దేవీ స్వరూపాలకు ఇష్టమైన బెల్లపు పాయసాన్నం

- భట్టిప్రోలు నటరాజ కుమార్

## నేడు అలిగిన బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో ఆరవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను ఆరు వరుసెత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు. ఆలిగిన బతుకమ్మగా ఆడరు. ☐

## శుభ్రతతో మనసుకు హాయి..

అలా ఆఫీసులోకి అడుగుపెట్టామో లేదో.. బోలెడు పని ఎదురు చూస్తుంటుంది. ఇక తుడవడం లాంటివన్నీ పెట్టుకోవాలా? అయినా మా పని కాదు. అనిపిస్తోందా! కానీ ఒత్తిడి పెంచే వాటిల్లో ఇదీ ఒకటి ఆట, కాబట్టి.. అదనపు శ్రమ అనుకోకుండా దీనిపైనా దృష్టిపెట్టండి. ే అందుబాటులో ఉండాలి. అని ఫైల్స్, పేపర్లు వగైరా అన్నీ పక్కన పెట్టుకుంటూ ఉంటాం. తీరా చూస్తేనేమో డెస్క్ అంతా నిండిపోయి కనిపిస్తుంది. గజిబిజి ప్రదేశం మనసునీ చిరాకు పెడుతుంది. కాబట్టి, వీటిని మార్చడం కష్టం అన్నవి మినహా మిగిలినవన్నీ తీసేయండి. సిస్టమ్ శుభ్రత క్లీనింగ్ డిపార్ట్‌మెంట్‌ది అనేసుకుంటాం. బాగానే ఉంది కానీ.. పని మధ్యలో ఎప్పుడో వేళ్లను చూసుకున్నప్పుడు మురికిగా కనిపించడం, డెస్క్ మీద చిన్నమరక లాంటివి




కనిపించినప్పుడు ఏమనిపిస్తుంది? పొరపాటున ముఖం మీద పెట్టుకున్నానా అనుకోవడం, దానిమీదకే దృష్టిమళ్లడం లాంటివి జరుగుతుంటాయి కదూ! టిష్యూ, లేదా చిన్న వస్త్రాన్ని పెట్టుకోండి. రాగానే ఒకసారి తుడిచేసుకుంటే దృష్టిమళ్లదు. చాలా గుర్తుగా పెట్టాం అనుకుంటామా? తీరా అవసరానికి సద్రాలోని వస్తువులన్నీ ఎన్నిసార్లు తిరగేసినా కావాల్సిన ఫైల్ దొరకదు. ఆందోళన కమ్మేస్తుంది. ఇలా జరగొద్దంటే ఫలానా రోజు ఫలానాది అవసరం అనుకుంటూ ఒక వరస క్రమంలో పెట్టుకోండి. స్టాప్లర్, పెన్, పెన్సిల్, పిన్నులు వంటివాటిని ఒకచోట, రిఫరెన్స్ మెటీరియల్లను మరోచోట ఇలా సర్దుకోండి. ఎంత తొందరలో ఉన్నా, వాటిని అక్కడే పెట్టేలా అలవాటు చేసుకుంటే సరి. చేయమన్నారు కదా అని గంటలకొద్దీ కేటాయించొద్దు. పని పెండింగ్‌లో పడుతుంది. రోజూ రాగానే ఓసారి చూసుకుని పనిలో పడిపోవాలి. వారాంతాల్లో పూర్తయిన ఫైళ్లను తొలగించడం, అనవసరమైన వాటిని కింది డ్రాలో పెట్టడం లేదా తీసేయడం వంటివి చేస్తే చాలు. పని ప్రదేశం శుభ్రం ఉంటుంది, మనసుకీ హాయి. ☐

## బతుకమ్మను పేర్చేద్దామిలా..














పసుపు ముద్దతో గౌరీదేవిని చేసి.. అందమైన పూల అలంకరణ మధ్య ఉంచి.. ఆటపాటలతో అమ్మని పూజించడం దగ్గర్నుంచి తిరిగి సాగనంపడం వరకు ప్రతి ఘట్టాన్నీ ఓ వేడుకలా జరుపుకొనే పండగే బతుకమ్మ.న అందమైన ప్రకృతికి అద్దం పట్టే ఈ పండుగలో గౌదీదేవిని చూడచక్కని బతుకమ్మలుగా అలంకరించడం తెలిసిందే. బతుకమ్మలేకాదు.. వాటిని తయారుచేసే పద్ధతి కూడా అందంగానే ఉంటుంది. అందమైన బతుకమ్మని తయారుచేసుకోవడానికి కావాల్సిన తంగేడు, గునుగు, గోరింట, పోకబంతి.. మొదలైన విభిన్న రకాల పూలు, గుమ్మడి లేదా సొరకాయ వంటి పెద్ద ఆకులు తెచ్చుకోవాలి. ఒక పళ్లెంలో ముందుగా గుమ్మడి ఆకుని పరిచి దాని మీద గునుగు పూలను ఒక క్రమపద్ధతిలో గుండ్రంగా అమర్చుకోవాలి. తర్వాత గునుగు పూల మీద తంగేడు పూలు అమర్చుకుని వాటి మీద గులాబీ రంగులో అద్ది ఆరబెట్టుకున్న ముత్యాల పువ్వుల్ని పేర్చాలి. రెండు విభిన్నమైన రంగుల్లో లభ్యమయ్యే బంతిపూలల్లో ఒక రంగు పూలను ముత్యాల పూల వరుస మీద అందంగా అమర్చుకోవాలి. బంతిపూల మీద నీలం రంగులో ముంచిన ముత్యాల పూలను మళ్లీ పేర్చాలి. ఇప్పుడు ఇంతకుముందు పేర్చుకున్న రంగు బంతులు కాకుండా వేరే రంగు బంతిపూలను పెట్టుకోవాలి. వాటి మీద అందమైన గులాబీలను పొందికగా సర్దుకోవాలి. ఇలా తయారుచేసుకున్న బతుకమ్మ మధ్యలో ఉన్న ప్రదేశంలో గౌరీదేవిని పెట్టి పైన పూలు లేదా బంగారు లేస్‌తో అందంగా అలంకరించుకోవచ్చు. తల్లి బతుకమ్మకు తోడు పిల్ల బతుకమ్మని కూడా చూడచక్కగా సిద్ధం చేసుకుని బతుకమ్మ సంబరాలనిన ఆనందంగా మొదలు పెట్టడమే తరువాయి. ఆటకు తీసుకెళ్లే ముందు బతుకమ్మ మీద పత్తివత్తి వేసి, అంగరబత్తీలు గుచ్చి తీసుకెళ్లాలని చాలా మందికి తెలిసిన విషయమే. పూలతో బతుకమ్మని అలంకరించుకునే క్రమంలో తంగేడు, గునుగు, ముత్యాల పువ్వులతో పాటు మనకు అందుబాటులో ఉన్న పూలను కూడా ఉపయాఎగించుకోవచ్చు. బతుకమ్మని పేర్చే క్రమంలో కింది భాగంలో వెడల్పుగా ఉంటూ పై భాగానికి వచ్చేసరికి గోపురంలా కనిపించేలా చేసుకోవాలి. వాటి మధ్యభాగంలో మిగతా పూలరెక్కలు, ఆకులు ఉపయోగిస్తూ నింపడం వల్ల చుట్టూ అమర్చిన పూలు అటూఇటూ కదలకుండా ఉంటాయి. ☐

## చెలి చిట్కా

★ కొత్తచీపురు ఎక్కువకాలం రావాలంటే కొంచెం నీటిలో ఉప్పువేసి వేడిచేయండి. వేడిచేసిన నీటిలో చీపురు మొదళ్లను నానబెట్టండి.

★ కోసిన ఉల్లిపాయముక్కలపై చిటికెడు సాల్ట్‌వేసి, వాటిని శనగపిండితో కలిపి పకోడీలు చేస్తే కరకర లాడుతాయి. ☐

## అపరాధ భావం లేకుండా..

పసిపాపను వదిలేసి విధులకు వెళ్లాలంటే ఏ తల్లికి మనసొప్పుతుంది? ఇంట్లో వాళ్లని చూసుకునేదుకు ఎవరూ లేకపోతే ఆ ఇబ్బంది వర్ణనాతీతం. అలాగని కేర్‌టేకర్‌ని నియమించుకన్నా ఎన్నో భయాలు. మరేం చేయాలి? మీకోసం ఈ చిట్కాలు. పాప అన్నం సరిగా తిందో లేదో నిద్రపోతుందో, ఆడుకుంటుందో.. అంటూ బోలెడు సందేమాలు, అనుమానాలు వస్తుంటాయి. దీనికి బెంగ ఎందుకు? ఇంట్లో రెండు హిడెన్ కెమెరాలు, రెండు సిసి కెమెరాలను బిగించుకోండి. ఒకవేళ డేకేర్ సెంటర్‌లో వదిలి వెళ్లినా.. అక్కడా ఆ సౌకర్యం ఉందో లేదో చూసి చేర్చండి. వాటిని మీ ఫోన్‌కి అనుసంధానించుకుంటే సరి. భరోసాగా ఉంటుంది. పిల్లలు లేవకముందే గడపదాటి, వాళ్ల నిద్రపోయాక ఇంటికి చేరుకుంటున్నారా? దాంతో పిల్లల్లో అభద్రత చేరుతుంది. వాళ్లతో గడిపే సమయం లేక మీకూ బెంగగా ఉంటుంది. సెలవురోజులే కాబట్టి.. వారిని ముందే నిద్రలేపండి. మీతోపాటు ఉదయపునడకకు తీసుకెళ్లండి. రోజంతా ఎలా గడిచిందో? తన అవసరాలు, అభిప్రయాలూ.. అడిగి తెలుసుకోండి. వేసవి సెలవుల్లోనూ పిల్లల్ని ఇంట్లోనే వదిలి ఆఫీసుకెళ్లాల్సి వస్తోందా? ఇలాంటప్పుడు స్నేహితులు, సరదాలు లేకపోతే వారు మరిత ఇబ్బందిగా ఫీలవుతారు. వీలైతే ఏ హాబీ, క్లాసుల్లోనో చేర్చండి. ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ శిక్షణ తీసుకునేలా చేయండి. అప్పుడు మీకు కాస్త బెంగ తగ్గుతుంది. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడూ, ఇతరత్రా అవసరాలు ఏర్పడి నప్పుడు.. ఆఫీసు నుంచి తక్కువ సమయంలోనే వారిని చేరుకునేంత దగ్గరలో ఇల్లు తీసుకోండి. ఇరుగు పొరుగుతో, స్నేహితులతో సాన్నిహిత్యం ఉన్నప్పుడు కాస్త భనరదంగానూ ఉండచ్చు. ☐

## తినే తీరులో తెలుస్తుంది..

**ఇంటర్వ్యూలో కూర్చునే విధానం, హావభావాలు గమనించుకోండి అని చెప్పడం విన్నారా? మాటలే కాదు. ముఖ కవళికలు మన గురించి బోలెడు విషయాలు చెప్పేస్తాయి. అయితే తినే తీరూ మన వ్యక్తిత్వాన్ని బయటపెడుతుందని తెలుసా?**

◆ ఒక్కో ముద్దనీ ఆస్వాదిస్తూ నెమ్మదిగా తింటారా? పనినీ మీరలాగే నెమ్మదిగా చేస్తారన్న భావన పక్కవారిలో ఉంటుం దట. ఇక వేగంగా తినేవారు. మల్టీటాస్కర్లే. చకచకా పని చేయడమే కాదు. .గడువుకన్నా ముందు పని ముగిస్తారట. కాకపోతే పనిలో పడి వ్యక్తిగత జీవితాన్ని కోల్పోతారు అంటారు నిపుణులు.

◆ అన్నం మధ్యలోనే ఉండాలి. కర్రీ రంగు మారకూడదు. ఇలా ప్రతిదీ పట్టించుకునేవారు అన్నీ ప్రణాళిక ప్రకారం సాగాలి అనుకుంటారట.



ఇలాంటివారు చుట్టుపక్కల ప్రదేశాన్నీ శుభ్రంగా ఉంచుకుంటారట. ఇక ఇది తినను, అది వద్దని వంకలు పెడుతోంటే మిమ్మల్ని రిస్క్ తీసుకోనివారిగానే పరిగణిస్తారు. వీళ్లెప్పుడూ ఓటమి భయంతో కొత్తవే ప్రయత్నించరట. కంఫర్ట్‌జోన్ నుంచి బయటికి రాకపోతే విజయాలెలా సాధిస్తారు మరి?

◆ కొందరు ఇంకా చిన్నపిల్లల్లానే ఎంత పెద్ద ప్లేట్ అయినా ఇవ్వనీ..చుట్టూ మెతుకులు పడాల్సిందే! కానీ వాళ్లు పక్కనుంటే సమయమే తెలియదట. పనినీ, చుట్టుపక్కల వాళ్లనీ ప్రేమిస్తారట. అయితే వీటన్నింటిలో పడి తుది గడువులు మర్చిపోవడమే వీరిలో లోపం. శబ్దం చేస్తూ తినేవాళ్లదీ వీరి తరహానే. కాకపోతే పక్కవాళ్లే కాస్త వీరిని ఇష్టపడరు. ఇక కొత్తవి ప్రయత్నించేవారు జీవితంలో సవాళ్లకు ఎదురెళతారు. రిస్క్ తీసుకుంటారు. మీదే తరహా? ☐

## పనిపై శ్రద్ధ అవసరం..

మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్. చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తున్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి



వీటన్నింటినీ జయించా లంటే మనసు స్థిరంగా ఉంచుకోవా ల్సిందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగా ఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్లు మాత్రం ఏ ఇబ్బందీ లేకుండా ఉండగలిగారట. ఈ టెక్ ప్రపంచంలో మనతో మనం సమయం గడపగలిగే, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా సాధించగలం. ☐

## టెన్నిస్ ఛాంపియన్స్ విజేతగా వైదేహి, రిథిన్



**ఢిల్లీ:** ఫెనెస్టా ఓపెన్ జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో వైదేహిచౌదరి, రెథిన్ ప్రణవ్ విజేతగా నిలిచారు. ఈ జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల విభాగంలో టాప్ సీడ్, గుజరాత్ క్రీడాకారిణి వైదేహిచౌదరి విజేతగా నిలిచింది. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన వైదేహి 6-3, 6-3తో తమిళనాడుకు చెందిన మాయా రేవతిఐ విజయం సాధించింది. గంటన్నర పాటు సాగిన తుది పోరులో తొలి గేమ్ కోల్పోయిన వైదేహి ఆ తర్వాత వరుసగా మూడు గేములు నెగ్గి ముందంజలోకి వచ్చింది. అదే జోరులో తొలి సెట్ కైవసం చేసుకున్న ఆమె రెండో సెట్ కూడా నెగ్గి రెండోసారి జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. కాగా పురుషుల సింగిల్స్ ఫైనల్లో అన్‌సీడ్, తమిళనాడుకు చెందిన ప్లేయర్ రెథిన్ ప్రణవ్ 6-4, 2-6, 6-2తో రైల్వేకు చెందిన నితిన్ కుమార్ సిన్హాపై గెలిచి ఛాంపియన్‌గా అవతరించాడు. క్వాలిఫయర్‌గా బరిలోకి దిగిన 17 ఏళ్ల రెథిన్ వరుస విజయాలతో సత్తా చాటి విజేతగా నిలిచాడు.



### మహిళల టి20 ప్రపంచ కప్:

# పాక్‌పై భారత్ విజయం

### 6 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన దాయాది జట్టు

### బౌలర్ల దెబ్బకు చేతులెత్తేసిన పాక్ బ్యాటర్లు

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్ టోర్నీలో భారత్ చేతిలో పాకిస్థాన్ చిత్తుగా ఓడిపోయింది. పాక్‌పై 6 వికెట్ల తేడాతో భారత్ మహిళల జట్టు ఘన విజయం సాధించింది. భారత్ బ్యాటర్లలో షెఫాలీ వర్మ 32 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 23 పరుగులు, హర్మన్ ప్రీత్ కౌర్ 29 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గట్టెక్కించారు. స్మృతి మంధాన 7 పరుగులు, దీప్తి శర్మ 7 పరుగుల స్కోర్ చేసి సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. దీంతో 18.5 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది.

ఇక పాక్ బౌలర్లలో ఫాతిమా 2 వికెట్లు తన ఖాతాలో వేసుకోగా, సాదియా, ఒమైనా చెరో వికెట్ పడగొట్టారు. దుబాయ్‌లో ఆదివారం భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిసి తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ నామమాత్రపు స్కోరుకే పరిమితమైంది. భారత్ బౌలర్లు నిప్పులు చెరుగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి పాక్ స్వల్పంగా 105 పరుగులు మాత్రమే చేసింది. పాక్ బ్యాటర్లలో నిధా దార్ 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత్ బౌలర్ల ధాటికి పాకిస్థాన్ 3వ వికెట్ కోల్పోయింది. 3 పరుగులు చేసిన సోహైల్ అరుంధతిరెడ్డి బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరింది. క్రీజులో నిధా దార్ వచ్చింది. అప్పటికి 8 ఓవర్లకు 3 వికెట్ల నష్టానికి 35 పరుగులు చేసింది. క్రీజులో మునీబా అలీ 16 పరుగులు, దార్ 2 పరుగులతో ఉన్నారు. శ్రేయాంకా పటిల్ చేతిలో మునీబా ఔట్ కావడంతో 44 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పాక్ కష్టాల్లో పడింది. 11 ఓవర్లకు స్కోరు 4 వికెట్లు నష్టానికి 47 పరుగులే చేసింది. ఈ సమయంలో క్రీజులో రియాజ్ 1 పరుగు, నిధా దార్ 11 పరుగులో ఉన్నారు. తదుపరి క్రీజులో నిధా దార్ 19 పరుగులు, సైదా అరోబ్ 3 పరుగులతో ఉండగా, పాకిస్థాన్ 5వ వికెట్ కోల్పోయింది. తదుపరి 4 పరుగులు చేసిన రియాజ్ అరుంధతిరెడ్డి బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగింది. దీంతో 12.1 ఓవర్లకు పాక్‌స్కోరు కేవలం 5 వికెట్లు నష్టానికి 52 పరుగులే చేసింది. 16 ఓవర్లు ముగిసే సరికి పాక్ 7 వికెట్లు నష్టానికి 76 పరుగులు చేసింది. ఇలా 20 ఓవర్లు పూర్తయ్యే సరికి 105 పరుగులకే పాకిస్థాన్ పరిమితమైంది. భారత్ బౌలర్లలో అరుంధతిరెడ్డి 3 వికెట్లు పడగొట్టగా, శ్రేయాంక పాటిల్ 2 వికెట్లు, రేణుకా, దీప్తి శర్మ, ఆశా తలా వికెట్ సాధించారు.

## ముగ్గురు ప్లేయర్లకు లక్కీ ఛాన్స్

### రూ.4 కోట్ల నుండి రూ.11 కోట్లకు పెరిగిన వాల్యూ

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు లీగ్‌కు ముందు నిర్వహించే ఆటగాళ్ల మెగా వేలానికి సంబంధించి మారిన నిబంధలను భారత్ ప్లేయర్లకు కలిసొచ్చాయి. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు తాజా నిబంధనలు పలువురు ఆటగాళ్ల తలరాతను మార్చేస్తున్నాయి. గతంలో రూ.4 కోట్లు పలికిన ఆటగాళ్లు త్వరలో జరగబోయే మోగా వేలంలో రూ.11 కోట్లకు వారి విలువ చేరింది. ఐపీఎల్ నిబంధనల మేరకు అన్‌క్యాప్ట్ జాబితా నుండి రిటైన్ చేసిన ఆటగాళ్లకు రూ.4 కోట్లు ఇస్తే సరిపోతుంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లు టీమిండియాలో కనిపించారు. ఈ ఆటగాళ్లు బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో పాల్గొంటే అన్‌క్యాప్డ్ జాబితా నుండి బయటపడతారు. అయితే బంగ్లాదేశ్‌తో ఆదివారం ప్రారంభమైన టీ20లో టీమిండియాలో ఇద్దరు కొత్త ఆటగాళ్లు కనిపించారు. వారిలో మయాంక్ యాదవ్, నితీష్ కుమార్‌రెడ్డి ఉండగా, హర్షిత్ రాణా ఎక్కడా కనిపించ లేదు. ఈ ముగ్గురిలో బాంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో టిమిండియా తరపున మయాంక్, నితీస్ అరంగేట్రం చేయడంతో వీరిద్దరు ఐపీఎల్ అన్‌క్యాప్‌డ్ లిస్ట్‌కు దూరంగా ఉంటారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌తో సిరీస్ ప్రారంభం కావడంతో ఏ ఆటగాడు అన్‌క్యాప్డ్ అయ్యాడనేది తెలిపోయింది. మయాంక్, నితీస్ బంగ్లాదేశ్‌తోజరిగే మ్యాచ్‌లో టీమిండియాలో ఉండడంతో వీరిద్దరూ అన్‌క్యాప్డ్ లిస్ట్‌కు దూరమయ్యారు. ఇక మిగిలింది హర్షిత్ రాణా ఒక్కడే అన్‌క్యాప్డ్‌గా మిగిలాడు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం భారత్ తరపున



ఆడని, అలాగే ఐదేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొన్న ఆటగాళ్లను మాత్రమే అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా పరిగణిస్తారు. అలాగే ఈ ఆటగాళ్లను మెగా వేలానికి ముందు 5+1 లేదా 4+2 ఫార్ములా కింద ఉంచుకోవచ్చు. అంటే మెగా వేలానికి ముందు ఒక ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లను ఉంచుకోవాలనుకుంటే, వారిలో ఒకరు తప్పనిసరిగా అన్‌క్యాప్డ్ ప్లేయర్ అయి ఉండాలి. ఈ వేలానికి ముందుకు గరిష్టగా 2 అన్‌క్యాప్డ్ ప్లేయర్లను రిటైన్ చేసుకోచ్చు. తద్వారా అన్‌క్యాప్డ్ జాబతాలో ఉంచిన ప్లేయర్లకు కేవలం 4 కోట్ల రూపాయలు మాత్రమే ఇస్తే సరిపోతుంది. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్‌లో అగ్రగామి స్పీడ్‌స్టర్‌గా ఉన్న మయాంక్ టీమ్ ఇండియాకు ఆడటంతో లక్నో ఫ్రాంచైజీ అతనిని నిలబెట్టుకోవడానికి కనీసం 11 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా అన్‌క్యాప్డ్ జాబితాలో సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ నితీష్ కుమార్‌రెడ్డి ఎంపికైతే 4 కోట్లు రూపాయలు ఇస్తే సరిపోయేది కాని ఇప్పుడు బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో టీమిండియా తరపున ఆడటంతో అతనికి కనీసం రిటైన్ మొత్తం 11 కోట్ల రూపాయలుగా ఉంటుది. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ హర్షిత్ రాణాకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. గత సీజన్‌లో కోల్‌కతా తరపున మంచి ప్రదర్శన చేసిన హర్షిత్ ఇప్పుడు బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో అడటం లేదు. దీంతో ఇతను అన్డ్‌క్యాప్డ్ జాబితాలో ఉండటం వల్ల 4 కోట్ల రూపాయలకే పరిమితం కావాల్సి వచ్చింది.

## మహిళల టి20లో ఇంగ్లండ్ జయభేరి

**ఢిల్లీ:** ఇంగ్లండ్ స్థాయికి సరితూగని బంగ్లాదేశ్ బౌలింగ్‌లో మెరిసింది. కలిసొచ్చిన పిచ్‌పై మాజీ ఛాంపియన్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. ఇంగ్లండ్ బౌలర్లు బౌలింగ్ అనుకూలించే వికెట్‌పై నిప్పులు చెలరేగడంతో మహిళ్చల టీ20 ప్రపంచ కప్‌ను ఇంగ్లండ్ జట్టు విజయంతో ఆరంభించింది. గ్రూప్ బిలో షార్జాలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 21 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై విజయం సాధించిది. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 97 పరుగులే చేయగలిగింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ డానీ వ్యాట్ 40 బంతుల్లో 41 పరుగులు, 5 ఫోర్లు, మయా బౌచర్ 18 బంతుల్లో 23 పరుగులు, 3 ఫోర్లు చేసి మంచి ఆరంభమే ఇచ్చారు. 48 పరుగుల వద్ద బౌచర్ ఔట్ కావడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ గతి తప్పింది. మరో ఓపెనర్ డానీ వ్యాట్ మినహా న్ సివర్ బ్రంట్ 2 పరుగులు, కెప్టెన్ మీథర్ నైట్ 6 పరుగులు, అలైజ్ క్యాప్సీ 9 పరుగులను స్వల్ప వ్యవధిలో బోల్తా కొట్టించిన బాంగ్లాదేశ్ బౌలర్లు ఇంగ్లండ్‌ను కష్టాల్లోకి నెట్టారు. ఓపెనర్లు తర్వాత ఏమీ జోన్స్ 12 పరుగులతో నాటౌట్‌గా ఒక్కరిదే రెండంకెల స్కోరు కావడం విశేషం. బాంగ్లా బ్యాటర్ల ఆటలేమి సాగ లేదు. వన్‌డౌన్ బ్యాటర్ శోభన మోస్తరి 48 బంతుల్లో 44 పరుగులు, 1 ఫోరు, 1 సిక్స్‌తో ఒంటరి పోరాటం చేసింది. కెప్టెన్ నిగార్ సుల్తానా 15 పరుగులు చేసినా కూడా ప్రభావం చూపకపోగా, ఇతర బ్యాటర్లంతా పూర్తిగా విఫలమయ్యారు. లిన్సే సిమ్మత్ 2/11, చార్లీ డీన్ 2/22తో ప్రత్యర్థిని దెబ్బ తీశారు.

## ఇండియన్ లీగ్‌లో.. జంషెడ్‌పూర్‌కు మూడో గెలుపు

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్‌లో జంషెడ్‌పూర్ ఫుట్‌బాల్ క్లబ్ మూడో విజయం నమోదు చేసుకుంది. జంషెడ్‌పూర్‌లో జరిగిన పోరులో జంషెడ్‌పూర్ జట్టు 2-0తో పశ్చిమ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్‌పై విజయం సాధించింది. జంషెడ్‌పూర్ జట్టు తరపున రెయి తెచికవా 21వ నిముషంలోను, లాల్ చుంగ్‌నుంగా 70వ నిముషలంలో చెరో గోల్ చేశారు. నిర్ణీత సమయంలో జంషెడ్‌పూర్ జట్టు కన్నా ఎక్కువ సేపు బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న పశ్చిమ బెంగాల్ జట్టు వరుస దాడులతో ఒత్తిడి పెంచినా, జంషెడ్‌పూర్ రక్షణ శ్రేణిని ఛేదించ లేకపోయింది. జంషెడ్‌పూర్‌కు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో ఇది మూడో విజయం కాగా, 9 పాయింట్లతో ఆ జట్టు పట్టికలో మూడో స్థానానికి చేరింది. ఇక నాలుగో పరాజయం మూటగట్టుకున్న పశ్చిమ బెంగాల్ జట్టు పట్టిక అట్టడుగున ఉంది. కాగా మరో మ్యాచ్‌లో మోహన్ బగాన్ సూపర్ జెయింగ్ 3-0తో మొహమ్మదాన్ స్పోర్టంగ్ క్లబ్‌పై గెలిచింది. మోహన్ బగాన్ తరపున జేమీ మెక్‌లారెన్ 8వ నిముషంలో, సుభాశీష్ బోస్ 31వ నిముషంలో, గ్రెగ్ స్టెవార్ట్ 36వ నిముషంలో తలా ఒక గోల్ కొట్టారు. తాజాగా సీజన్‌లో మోహన్ బగాన్ జట్టుకు ఇది రెండో విజయం కాగా, 7 పాయింట్లు ఖాతాలో వేసుకున్న ఆ జట్టు పట్టికలో నాలుగో స్థానానికి చేరింది. మొహమ్మదేన్ జట్టు రెండో ఓటమి మూటగట్టుకుంది. గత నెల 13న మొదలైన ఐఎస్ఎల్లఓ ఇప్పటి వరకూ 15 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఎనిమిది మ్యాచ్‌ల్లో ఫలితాలు రాగా, ఏడు



మ్యాచ్‌లు డ్రా ముగిశాయి. 11 రోజుల విరామం అనంతరం ఈ నెల 17న నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌తో చెన్నైయిన్ ఫుట్‌బాల్ క్లబ్ ఆడనుంది.

## వాణిజ్యం

## రూ.27,142 కోట్లు ఉపసంహరించుకొన్న విదేశీ ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ వాతావరణం, ముడి చమురు ధరల పెరుగుదల వంటి ఒత్తిళ్ల మధ్య



ఎఫ్‌పిఐలు పెద్ద ఎత్తున నిధులను దేశీయ మార్కెట్ నుంచి వెనక్కి తీసుకున్నాయి. అక్టోబర్ ప్రారంభం నుంచి ఈ కౌంటర్లలో విక్రయాలే భారీగా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్‌లలో ఏకంగా రూ.27,142 కోట్లు ఉపసంహరించుకున్నాయి. ఒక్క సెప్టెంబర్ నెలలో ఎఫ్‌పిఐలు నికరంగా రూ.57,724 కోట్లను ఇన్వెస్ట్ చేశాయి. దీంతో వీటి పెట్టుబడులు ఏకంగా తొమ్మిది నెలల గరిష్టానికి చేరాయి. అయితే అంతర్జాతీయ ఒత్తిళ్ల మధ్య ఇటీవల చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయి. మూడు రోజుల్లోనే నికరంగా రూ.27,142 కోట్లను వెనక్కి తీసుకున్నాయి. భారత ఈక్విటీ మార్కెట్లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహాన్ని నిర్ణయించడంలో భౌగోళిక రాజకీయ పరిణామాలు, వడ్డీరేట్లు వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ యేడాది జనవరిలో రూ.25,744 కోట్ల విలువైన పొజిషన్లను విక్రయించిన ఎఫ్‌పిఐలు, ఫిబ్రవరిలో రూ.1539 కోట్లు, మార్చిలో రూ.35,098 కోట్లు నికరంగా పెట్టుబడి పెట్టాయి. మళ్లీ ఏప్రిల్ నెలలో రూ.8,671 కోట్లు, మే నెలలో రూ.25,586 కోట్లు చొప్పున నిధులను వెనక్కి తీసుకున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం జూన్ నెలలో రూ.25,565 కోట్లు, జులైలో రూ.32,359 కోట్లు నిధులను వెచ్చించాయి. ఆగస్టులో రూ.7,322కోట్ల విలువైన షేర్లను విదేశీ ఇన్వెస్టర్లు కొనుగోలు చేయగా, సెప్టెంబర్‌లో భారీ మొత్తంలో నిధులను మార్కెట్లోకి తెచ్చాయి.

## మార్కెట్లోకి రెండు కొత్త ఐపిఒలు..

**ముంబై, అక్టోబర్ 6:** ఈ యేడాది ఐపిఒల ద్వారా కంపెనీలు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి తమ మూలధన అవసరాల కోసం ఏకంగా రూ.1.5 లక్షల కోట్లను సమీకరించనున్నాయి. వృద్ధి దశలో ఉన్న కంపెనీలు తమ అవసరాల కోసం మార్కెట్లో ఐపిఒలను ఫ్లోట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో విదేశీ ఇన్వెస్టర్లు కూడా ఇండియన్ మార్కెట్లపై దృష్టిని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈ వారం సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉండే ఐపిఒల జాబితా పరిశీ లిస్తే, గరుడ కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజినీరింగ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ కోసం అక్టోబర్ 8-10 వరకు అందుబాటులో ఉండనుంది. ఐపిఒ మార్కెట్ల నుంచి రూ.264.10 కోట్లను సమీ కరించాలని చూస్తోంది. ఇందులో దాదాపు రూ.90 కోట్లకు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంది. కంపెనీ ఇన్వెస్టర్ల కోసం ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.92-95గా నిర్ణయించింది. శివ్ టెక్స్‌కామ్ ఐపిఒ అక్టోబర్ 8నుంచి 10 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడుతోంది. కంపెనీ మార్కెట్ల నుంచి రూ.101.35 కోట్లను సమీకరించే లక్ష్యంతో దీనిని ప్రారంభించింది. ఈక్రమంలో పూర్తిగా 61.06 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయానికి ఉంచుతోంది. శివ్ టెక్స్‌కామ్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.158-166గా సెచ్ చేసింది. ప్రస్తుత ఐపిఒకు విప్రో ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.




## భయపెడుతున్న ఆర్‌బిఐ నివేదిక

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలతో ఆర్థిక భారాన్ని మోస్తున్న సామాన్యులకు ఆర్‌బిఐ నివేదిక మరింత భయపెట్టేదిగా ఉంది. కూరగాయల ధరలపై ఆర్‌బిఐ నిర్వహించిన అధ్యయనంలో టమాటా, ఉల్లి, ఆలూ ధరలు సెప్టెంబర్ నుంచి డిసెంబర్ మధ్యకాలంలో అత్యధికంగా పెరుగుతున్నాయని, ఆలూ ధరలు అక్టోబర్-నవంబర్ నెలల్లో గరిష్ట స్థాయికి చేరుకున్నాయని పేర్కొంది. టమాటా, ఉల్లి, ఆలూ ధరలు తక్కువగా ఉన్న సమయంలో కూరగాయల ద్రవ్యోల్బణం కూడా తక్కువగానే ఉందని పేర్కొంది. కొన్నిసంవత్సరాలుగు టాప్ అంటే టమాటా, ఉల్లి, ఆలూ ధరలు చుక్కలు దాటి ఎలా పరుగులు తీస్తున్నాయో ఈ నివేదికలో వివరంగా వెల్లడించింది. సాధారణంగా కూరగాయల ధరలు పెరిగితే ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుందని, కూరగాయల ధరల్లోనూ ఆ మూడింటి ధరల ప్రభావమే ఎక్కువగా ఉంటోందని పేర్కొన్నారు. గత యేడాది ఆగస్టు నుంచి ఈ యేడాది ఆగస్టు వరకు వీటి ధరల్లో



సగటున 30 శాతం పెరుగుదల నమోదైనట్లు ఈ నివేదికలో పేర్కొన్నారు. ఆర్‌బిఐ అధ్యయన నివేదిక మేరకు 10 రోజుల క్రితం వరకు కిలో రూ.20 నుంచి రూ.30గా ఉన్న టమాటా ధర తాజాగా రూ.100కి చేరువైంది. అటు ఉల్లిపాయల ధర కూడా ప్రస్తుతం రూ.80కి చేరుకుంది. వర్షాలు, వరదల కారణంగా ఇతర రాష్ట్రాల్లో కూరగాయల దిగుబడి తగ్గింది. దాంతో ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మునుముందు టమాటా, ఉల్లి, ఆలుగడ్డల ధరలు భారీగా పెరగడం ఖాయంగా కనిపిస్తుండడం సామాన్య ప్రజలను కలవరపెట్టేదిగానే ఉందంటున్నారు విశ్లేషకులు. రిజర్వ్ బ్యాంకుకు చెందిన ఎకానమిక్ అండ్ పాలసీ రీసెర్చ్ విభాగం ఈ అధ్యయన నివేదికను వెల్లడించింది. నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలలో టమాటా, ఉల్లి, ఆలూ ధరలే కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంది. ఆంగ్ల భాషలో ఈ మూడింటి మొదటి ఆక్షరాలను కలిసి టిఒపి-టాప్‌గా ఆర్‌బిఐ పేర్కొంది.

## కొత్త బిఎండబ్ల్యూ కారు ఇదే..

**ముంబై, అక్టోబర్ 6:** బిఎండబ్ల్యూ కంపెనీ భారత దేశంలో 'ఎం4 సిఎస్' పేరుతో ఓ కొత్త కారును లాంచ్ చేసింది. దీని ధర రూ.1.89 కోట్లు. ఇది ఇండియన్ మార్కెట్లో లాంచ్ అయిన మొట్టమొదటి బిఎండబ్ల్యూ సీఎస్ మోడల్. ఎం4 కాంపిటీషన్ మోడల్ కంటే కూడా దీని ధర రూ.36 లక్షలు ఎక్కువ. కొత్త బిఎండబ్ల్యూ ఎం4 సిఎస్ స్టాండర్డ్ మోడల్ మాదిరిగానే 3.0 లీటర్ ట్విన్ టర్బో స్ట్రెయిట్-సిక్స్ ఇంజిన్ పొందుతుంది. ఇది 550హార్స్ పవర్, 650 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. టర్బో బూస్ట్ ప్రెజర్ 1.7 బార్ నుంచి 2.1బార్‌కి పెంచడం వల్ల పవర్ కొంత ఎక్కువ ప్రొడ్యూస్ అవుతుంది. బిఎస్‌డబ్ల్యూ ఎం4సిఎస్, టైటానియం ఎగ్జాస్ట్‌సైలెన్సర్, సెంటర్ కన్సోల్, గేర్‌బాక్స్ ప్యాడిల్స్ వంటివి ఫైబర్‌నిర్మితం. ఈ కారు ముందు భాగంలో 19 ఇంచెస్ అల్లాయ్స్, వెనుక 20 ఇంచెస్ అల్లాయ్స్ పొందుతుంది. ఎం4సిఎస్ కారులో ఎల్లో కలర్ డే టైమ్ రన్నింగ్ లైట్స్ ఉంటాయి. కిడ్నీ గ్రిల్ బార్డర్ ఎరుపు రంగులో ఉండడం చూడవచ్చు.




## యధాతథంగానే వడ్డీరేట్లు: నిపుణుల అంచనా

**ముంబై, అక్టోబర్ 6:** రెపో రేటును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) 6.5శాతం వద్ద కొనసాగించే అవకాశం ఉందని ఆర్థిక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం, ముడి చమురు ధరల విషయాలను పరిగణనలోకి తీసుకొని ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో బెంచ్‌మార్క్ వడ్డీ రేటును తగ్గించే అవకాశం లేదని భావిస్తున్నారు. డిసెంబరులో రేట్ల కోత విధించొచ్చని అభిప్రాయపడుతున్నారు. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వడ్డీరేట్ల సవరణ విషయంలో ఆర్‌బిఐ అప్రమత్తంగా వ్యవహరించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరల పెంపు, భౌగోళిక రాజకీయ పరిణామాలను చూస్తుంటే, వడ్డీరేట్లలో కోత ఉండదని అభిప్రాయపడుతున్నారు. ఈ నెల ప్రారంభంలోనే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రేట్ సెట్టింగ్ ప్యానల్ మానిటరీ పాలసీ కమిటీని పునరుద్ధరించింది. కొత్తగా ముగ్గురు వ్యక్తులను నియమించింది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో ద్రవ్య పరపతి విధాన కమిటీ అక్టోబర్ 7-9 మధ్య సమావేశం నిర్వహించనున్నారు. సమావేశ నిర్ణయాలను అక్టోబర్ 9న దాస్ ప్రకటించనున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.